A - 600270

Vol. XIII
No. 1

16th November, 1976
(Tuesday)
25 Kartik, 1898 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

PAGES

Government Motion :

re: Suspension of certain rules of the Rules of Procedure, to transact Government Business only during the current session. .. 1

Condolence Motions: .. 7

re: Demise of:

(1) Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry.

(2) Sri S.R.Y. Sivarama Prasad, former M.L.A., and Former Minister.

(3) Sri G. V.Pithambar Rao, a former M.L.A.

(4) Sri Pandit Narendraji, a former Member of the Hyderabad Legislative Assembly.

Announcement by the Chair:

re: Panel of Chairmen. .. 24

Papers laid on the Table :

(1) A.P. General Sales Tax (Second Amendment) Ordinance, 1976. .. 25

(2) A.P. Entertainments Tax (Second Amendment) Ordinance, 1976. .. 25

(3) A.P. Muttah, Jattu, Hamal and other Manual workers (Regulation of Employment and Welfare) Ordinance, 1976. .. 25

(4) A.P. Shops and Establisments (Amendment) Ordinance, 1976. .. 25

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1978

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| *Speaker:* | Sri R.Dasaratharama Reddy |
| *Deputy Speaker:* | Sri Syed Rahmat Ali |
| *Panel of Chairmen:* | 1. Smt. G.Kamala Devi |
| | 2. Smt. N. Vijayalakshmi |
| | 3. Sri K. Appanna Dora |
| | 4. Sri K.Santhaiah |
| | 5. Sri S.Papi Reddi |
| | 6. Sri Vanka Sathyanarayana |
| *Secretary:* | Sri G.Ramachandra Naidu |
| *Deputy ecretaries:* | 1. Sri E.Sadasiva Reddy |
| | 2. Sri D. L. Narasimham |
| *Assistant Secretaries:* | 1. Sri M.Ramanadha Sastry |
| | 2. Sri S.Purnananda Sastry |
| | 3. Sri K.Sathyanaranana Rao |
| | 4. Sri K.Kutumba Rao |
| | 5. Sri Md. Ghouse Khan |
| | 6. Sri T.L.Balaram |
| *Chief Reporter:* | Sri Habeeb Abdur Rahman |

CONTENTS—Contd.


PAGES

Papers laid on the Table —Contd.

(5) Hyderabad Municipal Corporation (Amendment) Amending Ordinance, 1976. .. 2

(6) A.P. Municipalities (Second Amendment) Ordinance, 1976. .. 26

(7) A.P. Public Premises (Eviction of unauthorised occupants) Amendment Ordinance, 1976. .. 26

Paper laid on the table under Rule 348:

Copies of the letter from Secretary General, Rajya Sabha, The Constitution (FortyFourth Amendment)Bill, 1976 and proceedings of Lok Sabha and Rajya Sabha. .. 26

Motion for Extention of time for the presentation of the Report of the Joint Select Committee. .. 29

Government Bills:

(1) The A.P. General Sales Tax (Third Amendment) Bill, 1976. .. 31

(2) The A.P. Entertainments Tax (Second Amendment) Bill, 1976. .. 31

(3) The A.P. Muttah, Jattu, Hemal & other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976. .. 31

(4) The Shops and Establishments (Amendment) Bill, 1976 .. 32

(5) The Hyderabad Municipal Corporation (Amendment) Amending Bill, 1976. .. 32

(6) The A.P. Municipalities (Fifth Amendment) Bill,1976 .. 32

(7) The A.P. Public Premsies (Eviction of unauthorised occupants) Amendment Bill,1976. .. 33

Announcement:

re: Time fixed for the receipt of Amendments of Bills. .. 33


[Contd. on 4th cover

CONTENTS—Contd.

PAGES

Government Resolution:

re: Ratification of Amendments to the Constiution of India Proposed to be made by the Constitution (Forty-Fourth Amendment) Bill, 1976. .. 34

Paper placed on the Table of the House.

Report of the Business Advisory Committee. .. 46

Government Resolution:

re: Ratification of the Amendments to the Constitution of India proposed to be made by the Constitution (Forty-Fourth Amendment) Bill, 1976. .. 47

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

---

First Day of the Eighth Session of the

Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 16th November 1976.

The House met at Half-Past Eight of the Clock.

(Mr.Speaker in the Chair)

## GOVERNMENT MOTION

**re : Suspension of certain rules of the Rules of Procedure, to transact Government business only during the current session.**

**Sri P. Narasa Reddy** :—Sir, I beg to move :

"This House resolves that the current session of Legislative Assembly being in the nature of a Special Session to transact certain urgent and important Government Business, only Government Business be transacted during the session and no other busines what so ever including questions, calling attention and any other business to be initiated by a private member be brought before or transacted in the House during the session and all relevent rules on the subject in the rules of Procedure and Conduct of Business in Legislative Assembly do hereby stand suspended to that extent."

**Mr. Speaker** :—Motion moved.

Sri A Sriramulu (Eluru):—Point of order. I have gone through the Rules of Procedure. I have not been able to come across any rule which makes provision for such a blanket suspension of all rules of procedure. The only rule I have been able to find is Rule 243. According to this rule "any member may, with the consent of the Speaker, move that the rule may be suspended in its application to a particular motion before the House and if the motion is carried out the rule in question shall be suspended. The phrases used and the language of this particular rule indicated that any member may seek suspension of a particular rule in respect of a particular motion or a particular subject before the House. Now a rasolution has bcen moved seeking suspension of the rules, the question hour, the calling attention matters and so on and so forth. You know how important the question hour is. We have been reduced to non-entity as far as this Assembly is concerned.

We can express ourselves or we can bring to the notice of the Government certain important and emergent public issues and that is only through the question hour and that is now sought to be suspended. There is no provision in the Rules to seek such a blanket suspension of the rules.

Secondly, I can even understand if this is a Special Session for a specific issue. When we are considering the ratification of Constitutional Amendment alone, it is understandable. Along with the ratification we have lot of other business. So many Ordinances have come up in the form of Bills. This clearly indicates that this is not a special emergent Session but rather sought to be styled or characterised as a Special Session. This cannot be a Special Session. It is an Ordinary Session doing ordinary business like passing of bills and so forth. Such being the case, my opinion is that it is not necessary to suspend the question hour. This is absolutely unwarranted that a resolution of this type should come before this House.

Sri C.V.K Rao (Kakinada):—Sri, I have given notice of an amendment.

Mr. Speaker:—First of all let me dispose of this one. I will give you opportunity.

Sri C.V.K. Rao;—It is connected with the same matter. The Resolution talks about a Special Session. There is no such thing as a Special Session either in the Constitutional provision or in the Rules. There is a Session. That is all. Where they could get it, I am really surprised. Perhaps, from the speeches in the Parliament or the report in the Papers they have got a thing like that-a Special Session. I would request the Government not to be so irregular and all that that they got to resort to every media at their disposal in order to side track the rules and all that. It is just a Session and there is nothing what is called a Special Session and therefore, this is totally an irrelevent motion and it has to be ruled out.

శ్రీ వి.శ్రీకృష్ణ :—అధ్యక్షా,క్వశ్చన్ అవర్,కాలింగ్ అటెన్షన్ మోషన్స్ మొదలైన అత్యవసర విషయాలకు సంబంధించిన రూల్స్ ఆఫ్ ప్రొసీజరును సస్పెండు చేస్తూ మంత్రి నర్సారెడ్డిగారు మూవ్ చేసిన రిజల్యూషన్‌పైన శ్రీ శ్రీరాములుగారు పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేసిన విషయము వుంది. మన రాష్ట్రములో చాల సీరియస్ విషయాలు డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలు, సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలు వున్నపుడు వాటికి సంబంధించి ప్రభుత్వము తరపునుంచి కూడా ఈ హౌస్‌లో ఇప్పుడు చర్చకు అవకాశము లేకుండా రూల్స్‌ని సస్పెండు చేస్తూ బ్లాంకెట్‌గా

పవర్ తీసుకొనడము సరియైనది కాదు. రాష్ట్రములో వున్న అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నపుడు ముఖ్య విషయాలపైన చర్చకు అనుమతించడము అవసరము కనుక వారి అబ్జెక్షన్ వాలిడ్ అని మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—అధ్యక్షా, రూలు 343 ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ రిజల్యూషన్‌కి నేను సవరణ యివ్వడం జరిగింది. ఇదేమీ అర్జెంటు సెషన్ కాదు. ఆర్డినరీ సెషన్‌గానే గవర్నరుగారు పిలిచారు. ఈ మీటింగ్‌లో గవర్నమెంటు బిజనెస్ మినహాయించి ఇక ఏమీ జరపడానికి వీలులేదని భావముగానే నర్సారెడ్డిగారు మూవ్ చేసిన గవర్నమెంటు బిజినెస్ తప్ప ప్రజలు ఆతృత పడుతున్న ఏ యితర అత్యవసర సమస్యలను చర్చించడానికి వీలులేని పరిస్థితి వస్తుంది. దానికోసము ఇంకొక మోషన్ రావడము సరియైనది కాదు. నా అమెండ్‌మెంటు సరియైనదని చెబుతున్నాను. The words "including question hour, calling attention and other matters" అనేది తీసివేస్తే సరిపోతుందని మనవిచేస్తున్నాను. అన్ని రూల్సుని సస్పెండ్ చేయడముఅనేది ఎక్కడా లేదు. ఇప్పుడు సస్పెండ్ చేయడానికికూడా తమరు పర్మిషన్ యిచ్చారో లేదో తెలియదు. అందువల్ల వారు రెయిజ్ చేసిన అబ్జక్షన్ వాలిడ్. గవర్నమెంటు బిజినెస్ మీద చర్చ అయినతరువాత మిగతా ముఖ్య విషయాలపైన చర్చ పెట్టుకొనడానికి అవకాశము వుంటుంది. కనుక నా సవరణను ఆమోదించడానికి అవకాశము ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):—ఇది ఆర్డినరీ సెషన్. ఎక్స్‌ట్రాడినరీ సెషన్ కాదు. సర్టెన్ అర్జెంటు బిజినెస్‌ని ట్రాన్సాక్ట్ చేయడానికి పిలిచిన స్పెషల్ సెషన్ అని నర్సారెడ్డిగారు చెప్పారు. డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలు, మంచి నీటి కొరత ఏర్పడిన పరిస్థితులు మొదలైన ప్రజల అత్యవసర సమస్యలు వున్నాయి. అర్జెంటు విషయాలతోపాటు ప్రభుత్వానికి సంబంధించిన యితర బిల్స్‌ని కూడా అజెండాలో పెట్టారు. కనుక వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు క్వశ్చన్ అవర్, కాలింగ్ అటెన్షన్ మోషన్స్ మొదలైన ప్రజాప్రాముఖ్యంగల సమస్యలను చర్చించడానికి కూడా అవకాశము వుండాలని మనవిచేస్తున్నాను.

Sri M. Nagi Reddy (Gurujala):—Under what rule he has given this motion Sir and under what rule the Speaker has to give his ruling? Even if Rule 343 is taken there is no provision for suspension of the rules. Therefore, first of all' you have to decide under what rule he has moved that motion. 8-40 a. m.

Mr. Speaker:—The first point with regard to the motion itself is that it is the privilege of the Member of this House to give a motion· There is no special rule required for it. Any motion if it conforms to the requirements of the provisions of the rules can be given

notice of and can be discussed in this House. So, there is no special section or rule under which a motion is given. The next question is once a motion is given, whether all the rules can be suspended. The point is that it only refers to the rule and not to rules. Under the General Clauses Act, a male includes female and singular includes plural. If one rule is suspended a number of rules can be suspended. There is no inconsistency. Therefore, the only point is that the Minister Sri P. Narasa Reddy does not seek to suspend by itself but he moves a resolution in the House. Rules are framed by the House for the guidance of the Members and the same rule also provided that in certain circumstances by a motion any rule can be suspended in relation to the transaction of business of the House. Therefore, it is quite comptent for any member to ask for suspension. It is the privilege of the House ultimately to suspend or not. The fact that to-day the House is so constituted that a motion given by the Government Member is likely to be accepted is a different situation which I cannot help. Then the question is that he only said that it is in the nature of a Special Session, if you understand after regarding the resolution.

Smt. J. Eshwari Bai:—When is the meaninig of that?

Mr. Speaker.—While I am addressing the House, no member is permitted to speak. You must maintain certain decorum in the House. What has been mentioned in the nature of a Special Session? If it is a Budget Session, we of course transact every business. Similarly, here this Session is particularly intended to deal with the Constitutional Amendments. Incidentally, because certain Ordinances have been issued under Art. 233 of the Constitution, it is necessary that they should come before the House and are also to de ratified or disapproved within a course of six weeks and therefore that also has become necessary. Otherwise, probably the Government would not move this motion also here. Therefore, it is in the nature of a Special Session we are meeting here for 2 or three days. As the Hon'ble Members are already aware the main purpose is to deal with the Constitutional Amendment. Therefore, I do not see any impropriety or irregularity in the resolution itself. If the House is disinclined, the Hon'ble Members can certainly disallow the motion. If the motion is allowed, I am helpless as far as I am concerned. I am only to see that the rules are enforced and it is for the proper enforcement of the rules.

Sri C.V.K. Rao:—I have given notice of an amendment.

Mr. Speaker:—I have disposed it of.

Sri A. Sriramulu:—Another point of order. As we understand, under the General Clauses Act, man includes woman and rule includes also. But I request the Speaker to look at this rule 343. I am sure this House would not disregard the rule it has framed. 'Any member may, with the consent of the Speaker, move that any rule may be suspended in its application to a particular motion before the House'. I want to know what exactly is the motion before the House. A rule can be suspended in respect of a motion on a'subject before the House? How does the Hon,ble Minister seek to get the supercession of the particular rule—it may be one rule or 100 rules?

This clause needs a clarification and your final ruling.

Mr. Speaker:—There is no further ruling now. I am not allowing this. With regard to the amendments also, the amendment is negative in character.

Sri C. V. K. Rao:—My amendment is not negative in the first instance, pardon me. The amendment is "The words in the nature of a Special Session etc.' should be deleted, and in its place these words should be incluedd. after the words "This house resolves that the current session of the Legislative Assembly'— these words should be included ; intended to transact Government business namely, Government Resolution on the Constitution 44th amendment Bill 1976 as passed by the Two Houses of the Parliament and other business of urgent public importance, all questions calling attention and other urgent matters to be initiated by a private member in accordance with the rules of proceedure". Now, it is not negative in its character or in its implication because the resolution is there as it is. The entire purpose of the motion is to get the resolution concerning the amendment passed in the Parliament to be introduced here. Then, he is not specific about it. It is utterly vague, i.e., the Government Business and that is the business with which the Government is rather very very anxious with all its power, strength etc. If that is so, let it be specific. On the other hand, I am not importing into resolution a specific subject for which it is being convened. Suppose I ask the Government to clarifiy certain issues. The Governmrnt is there answerable to the Assembly and that comes in the form of a question which does not stand in the way of the Government resolution. We can sit both morning and evening. What would happen After all, the implications and other aspects of the amendment have been discussed enough and from the house-tops the Government agencies have been

propagating about that which has been discussed about 44th amendment. The only business of this House is to ratify it. You know and I know that there is enough majority in the House. That is the position. The only aspect of the Government aiming at it is to throttle the opposition which is a lone agency here as the representative of the people which would like to question and bring to the notice of the Government the matters of urgent public importance. If this is neglected what is the purpose of this Assembly? Therefore, I would ask, while carrying on their business I am not asking not to carry on their business. Let them honour the rules we have framed and other provisions that are there. Let them not be little this institution. Therefore, I demand that my amendment may be accepted.

Mr. Speaker :—Both those amendment you have already mentioned are negative in character and I have disallowed them.

8-50 a.m. Sri A. Sreeramulu —Atleast there should be some discussion on the motion. You observed that the house has got power to reject Resolution. If that is so. should it not be our privilege to canvass for support from other Members so that the Resolution is rejected.

Mr. Speaker · —I feel that the hon'ble Member would know very well as to when he should canvass and when he should not. In this case, it is not fruitful. You have already said and if there is any thing left to state, it is a different matter.

Sri C.V.K. Rao :—Point of order, Sir. Under the rules when any motion has been initiated in the house, enough discussion can not be throttled.

Mr. Speaker : —I am not trying to throttle the discussion. I have permitted you to speak. Second time, you want to speak, unnecessarily there should not be any waste of time. I cannot try to throttle the right of the Member. You have already spoken and over there is no point of order.

Sri A. Sriramulu : —I want to know the Hon'ble Minister as to what exactly is the difficulty in allowing the Question hour or allowing a special discussion on the recent cyclone havoc or 20 years of Andhra Pradesh celebrations. One or two hours discussion may be allowed on such matters of public importance.

శ్రీ జె. వెంగళరావు:—ఇది ఇట్లా ముఖ్యమయిన గవర్నమెంటు బిజినెస్‌ను జరపడానికిగాను ఇదివరకు ఒకసారి ఇతర ప్రయివేటు బిజినెస్‌ను సస్పెండు చేయడము జరిగింది. కాబట్టి యిది ఏమీ కొత్త విషయము కాదు. ఏమయినా ముఖ్య విషయాలు చర్చించుకుందుకు మనము వేరే సెషన్ పెట్టుకుందాము. కాబట్టి దీని మీద కొంతమంది సభ్యులు మాట్లాడారు. కాబట్టి ఇకదీనిమీద చర్చ అనవసరము.

Mr. Speaker :—The question is :

"This House resolves that the current session of Legislative Assembly being in the nature of special session to transact certain urgent and important Government Business only Government Business be transacted during the session and no other business whatsoever including questions, calling attention and any other business to be initiated by a private member be brought before or transacted in the House during the session and all relevant rules on the subject in the Rules of Proceedure and Conduct of Business in Legislative Assembly do hereby stand suspended to that extent".

The Motion was adopted.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మొన్న జరిగిన కాబినెట్ మీటింగులో సెంట్రల్ గవర్నమెంటు టీము ఒకటి మనరాష్ట్రములోని పరిస్థితులను పరిశీలించే విషయమై డిస్కషన్ జరిగింది. కాని దాని విషయంలో యిక్కడ ఈ రోజు ఎజెండాలో ఏమీ లేదు. కాబట్టి అటువంటి ముఖ్యవిషయాలను చర్చించడానికి ఈ సెషన్‌లోనే వీలు కల్పించాలి.

శ్రీ జె. వెంగళరావు :—అటువంటి ముఖ్యవిషయాలు వచ్చే సెషన్‌లో పెట్టుకుందాము. ఇపుడు మాత్రము యీ కన్‌స్టిట్యూషన్ ఎమెండుమెంట్సు రాటిఫయి చేసుకుందాము.

## CONDOLENCE MOTIONS

re: the demise of:

(1) Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry;

(2) Sri S. R.Y. Sivaram Prasad, a former member of the A.P. Legislative Assembly and former Minister;

(3) Sri G.V. Pithambar Rao, a former member of the A.P. Legislative Assembly; and

(4) **Sri** Pandit Narendarji, a former Member of **Hyderabad** Legislative Assembly.

re: the Demise of:

(1) Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry.
(2) Sri S.R.Y. Sivaema Prasad, former M.L.A., and former Minister.
(3) Sri G.V. Pithambar Rao, a former M.L.A.,
(4) Sri Pandit Narendraji, a former Member of the Hyderabad Legislative Assembly.

Sri J. Vengala Rao :—Sir, I beg to move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri S. Venkatarama Reddy, Minister for Animal Husbandry and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri S.R.Y. Sivaram Prasad, a former member of the Andhra Pradesh Legislative Assembly and former Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G.V. Pithambar Rao, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Pandit Narenderji, a former member of Hyderabad Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

**Mr**. Speaker —The condolence motions moved.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా అక్టోబరు 14 తారీకునాడు శ్రీ ఎస్ వెంకటరామ రెడ్డి, యానిమల్ హాజబెండరీ మినిష్టరుగారు దివంగతులయినారు. ఆయన కొంత కాలముగా కాన్సర్ వ్యాధితో బాధపడుతూకూడా అయన తమ పని సక్రమంగా నిర్వర్తించుకుంటూ వచ్చారు. వారికి కావలసినంత మెడికల్ ఎయిడ్ అందజేయటము జరిగింది. వారు చిన్న వయస్సులోనే పరమపదించడము చాలా విచారకరమైన విషయము. ఆయన హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటిలో పట్టబద్రులు అయినారు. పంచాయితి సమితి అధ్యక్షులుగా చాలా కాలము పనిచేశారు. లెజిస్లెటివ్ కవున్సిలు మెంబరుగా ఉండి మంత్రి మండలిలో చేరి మంత్రిపదవిని నిర్వహిస్తూ వచ్చారు. ఆయన యింత చిన్న వయసులోనే పరమపదించడము చాలా విచారకరమైన విషయము. వారి ఆత్మకు శాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియపరచుకుంటూ యీ సంతాప తీర్మానమును

ప్రతిపాదిస్తున్నాను. అట్లాగే శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ గారు చల్లపల్లి జమిందారుగారు, కృష్ణాజిల్లా రాజకీయాలలో మూడు శతాబ్దములు ప్రముఖ పాత్ర వహించారు. వారు చాలా కాలము ఎసంబ్లీ లో మెంబరుగా పనిచేశారు. ఆయన మన ఆరోగ్య శాఖా మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన అనేక ధర్మ కార్యములు చేసినవారు. ఆయన కృష్ణా జిల్లాకే గాక రాష్ట్రము అంతటా కూడా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న ప్రముఖులు. వారు కూడా అక్టోబరు నెలలో చనిపోవడము జరిగింది. వారు చనిపోవడము నిజముగా మనకు చాలా విచారకరమైన విషయము. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుకుంటూ యీ సంతాప తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను. తరువాత శ్రీ. జి.వి పీతాంబర రావు గారు కూడా యీ ఎసంబ్లీ లో 10 సంవత్సరములు మెంబరుగా వున్నారు. వారు జిల్లా కాంగ్రేసు అధ్యక్షులుగా పనిచేశారు. వారుకూడా హృద్రోగముతో బాధపడుతూ సెప్టంబరు మొదటి వారములో పరమపదించారు. అంతకు పూర్వమే వారి యిద్దరు కుమారులు హత్య కావింప బడిరి. పితాంబరరావు గారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియపరుస్తూ యీ సంతాప తీర్మానమును కూడా ప్రతిపాదిస్తున్నాను. తరువాత పండిట్ నరేంద్రజీ కూడా పూర్వపు హైదరాబాదు లెజిస్లేటివ్ ఎసంబ్లీలో మెంబరుగావున్నారు. వారు పూర్వపు హైదరాబాదు నిజాము సంస్థానములో పనిచేసారు. ఆయన బ్రహ్మచారిగా ఉండి తమ సర్వస్వము యీ దేశమునకు అర్పించారు. నిజాము రాష్ట్ర పోరాటములో ఆయన ప్రముఖ పాత్ర వహించారు. వారుచేసిన ఉపన్యాసములు ఆ కాలములో యువకులను ఉద్రేకపరచేవిగా ఉండేవి. ఆయన గొప్ప మేధావి, మహనీయుడు. ఆయన మెంబరు కావడానికి టిక్కట్టు యిస్తామన్నా ఆయన అందుకు అంగీకరించలేదు. ఆయన కూడా ఈ మధ్యనే పరమపదించారు. ఆయన ఆత్మకు కూడా శాంతి కలుగజేయమని భగవంతుని కోరుతూ యీ తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):—అధ్యక్షా శ్రీ వెంకట్రామ రెడ్డి గారు చిన్న వయస్సులోనే శాసనమండలికి సభ్యులై, తరువాత మంత్రి అయి, చివరకు కాన్సరు వ్యాధి వచ్చిన తరువాత గొంతు కూడ మాట్లాడటానికి అవకాశం లేని పరిస్థితులలో శాసన సభకు వచ్చి, యిక్కడ సభ్యులు వేసిన ప్రశ్నలకు ఉత్సాహంగా సమాధానం చెప్పాలని ప్రయత్నం చేసిన విషయం అందరికి తెలుసు. కుదుటపడింది అనుకున్న వ్యాధి రివైవ్ అయింది. ఎడ్యుకేషను జాయింటు సెలక్టు కమిటి కొట్టాయంలో వున్నప్పుడు అకస్మాత్తుగా వారు మృతి చెందారనే వార్త వచ్చింది. 9-00 a. m.

అప్పుడే ఒక సంతాప తీర్మానం చేసి పంపించాము. ఇంత చిన్న వయస్సులోనే చనిపోవడం చాలా విచారకరం. వారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

చల్లపల్లి రాజా శివరామ ప్రసాదుగారు, జమిందారీ వ్యతిరేక పోరాటములో వారికి, మా పార్టీకి మధ్యన కొన్ని ఘర్షణలు వచ్చినప్పటికి, వ్యక్తిగతంగా చాలా కాలం నుండి వారు నాకు తెలుసు. శాసనసభలోనే గాదు, యితరత్రా కూడా, వారు స్నేహ పాత్రులు, మంచి స్వభావము గలిగినవారు, నిగర్వీగా వుండేవారు, అల్లాంటి శివరామప్రసాదుగారు రెండు మూడు సంవత్సరాలుగా దీర్ఘ వ్యాధితో బాధపడుతున్నారు. కాస్త కోలుకున్నారు, ఇటీవల మరణించారు, వారి మరణానికి సంతాపాన్ని వారి కుటుంబానికి బంధు వర్గానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ పీతాంబర రావుగారు యిక్కడ సభ్యులుగా ఎన్నిక అయినప్పటినుండి పరిచయం. అకస్మాత్తుగా హృద్రోగం వచ్చి మరణించిన వార్త తెలిసింది. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు వారి కుటుంబములో కొంత మంది హత్య చేయబడినట్లు తెలిసింది. వారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ నరేందర్ జీ నిజాం వ్యతిరేక పోరాటములో. మొట్టమొదటి వ్యవస్థాపకులలో ఒకరుగా వుండి. నిజాం వ్యతిరేక పోరాటములో చాలా మందిని ఉత్సాహపరచి కార్యరంగములోకి తీసుకు వచ్చి ఆ పోరాటము జయప్రదం కావడానికి దారి తీసిన ప్రముఖ వ్యక్తి, విజయం సాధించేవరకు ప్రముఖ పాత్ర వహించే యీనాడు శాసనసభలో వున్న కాంగ్రెస్ కార్యకర్తలను కార్య రంగములోకి తీసుకు వచ్చినవారిలో వారు ఒకరు. వారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తు, వారి కుటుంబానికి వారిని అభిమానించే కార్యకర్తలకు సానుభూతిని తెలియజేస్తు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తు సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి హెచ్. పరుశురామనాయుడు (పార్వతీపురం) :— అధ్యక్షా, మిత్రులు వెంకట్రామరెడ్డి గారు మరణించడం నిజంగా చాలా ట్రాజడి. యువకులు, స్వల్ప కాలములోనే మంత్రి అయ్యారు, ఇంకా నిర్వాహణ జరుగుతూ వుండగానే వారు పోయారు, వారు ప్రేమపాత్రులు, చక్కని మనస్సు కల వారు, అనేకసార్లు వారితో కలవడానికి అవకాశం దొరికింది. ముఖ్యంగా వారు డాక్టరు చెన్నారెడ్డిగారి స్నేహితులు, చెన్నారెడ్డిగారి యింటికి వచ్చినప్పుడు కలసి మాట్లాడడం జరిగింది, వారి మరణం పబ్లిక్ రంగానికి లోటు, పోతే మిగతా మిత్రులు

నాకు స్వయంగా తెలియదు. వారి గురించి సభా నాయకులు వెంగళరావుగారు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను, నా గ్రూపు ఏకీభవిస్తూ మా సానుభూతిని వారి కుటుంబాలకు పంపించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రంగిదాసు (కొల్లాపూర్).— అధ్యక్షా, కీర్తిశేషులు వెంకట్రామారెడ్డి గారు విద్యార్థి దశ నుండి చాలా పోరాటాలలో పాల్గొన్న వ్యక్తి. వారి జీవితమంతా దాదాపు స్ట్రగల్స్‌తోనే గడిచిపోయింది, కొన్ని మాసాలుగా మాత్రం యీ ప్రభుత్వములో మంత్రిగా వున్నారు, దురదృష్టవశాత్తు వారు వ్యాధితో బాధపడుతూ వచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం చక్కని ట్రీట్‌మెంటుకు అవకాశం కలిగించింది, ఆ మధ్యలో శాసనసభకు వచ్చి, కొన్ని సందార్భాలలో ముఖ్యమంత్రి గారు వారు అనారోగ్యంగా వున్నారు. వారి బదులుగా నేను సమాధానాలు చెబుతాను అన్నప్పుడు, నేను బాగానే వున్నాను. నేను సమాధానాలు చెబుతాను, నేను చెప్పలేనప్పుడు ముఖ్యమంత్రి గారు చూచుకోవచ్చు అని, ఆ బాధలలో వుండి కూడా వారు తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చడానికి కృషి చేశారు. హాస్పిటల్ లో వున్నా కూడా, మంత్రి అన్న సంగతి మరిచిపోకుండా తన శాఖకు సంబంధించినటువంటి ఫైల్సును తెప్పించుకొని అధికారులను రప్పించుకొని సాధ్యమైనంతవరకు పరిష్కారము చేస్తూ. అలా సేవ చేస్తూ మరణించారు. ఆ వ్యక్తి అజాతశత్రువు, వారు చిన్న వయస్సులోనే మృత్యువాతపడడం విచారకరం. రాష్ట్రానికి తీరని లోటు, వారి ఆత్మకు శాంతి కలుగాలని, వారి కుటుంబానికి నా పక్షాన నా గ్రూపు పక్షాన ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ శివరామప్రసాదుగారు మంత్రిగా వున్నప్పుడు నేను శాసనసభ్యుడిగా వుంటిని, పావం వారికి క్వశ్చన్ అవర్ అంటేనే బాధగా వుండేది, ఎవరైన క్వశ్చన్ వేస్తే ఎందుకు ప్రాణం తీస్తావయ్యా. కావాలంటే ఆధికారులకు చెబుతాను అనే వారు. ఎవరు వెళ్లి ఏమి చెప్పకున్నా తనకు చేతనైన సహాయం చేసే వ్యక్తి, మన రాష్ట్రానికి మంత్రిగా శాసనసభ్యుడిగా చాలా సేవ చేసినటువంటి వ్యక్తి. వారు పోవడం తీరని లోటు. వారి అత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని కోరుతూ వారి కుటుంబానికి నా గ్రూపు పక్షాన నా పక్షాన సానుభూతిని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పీతాంబరరావుగారు చాలా దారుణమైనటువంటి చావు చచ్చారు. జబ్బు వచ్చిన వ్యక్తి గాదు. వారి గుమాస్తాను ఎవరో కత్తితో పొడిచింది చూచి హృదయం ఆగిపోయి చనిపోయారు. ఈ సభలో వారు సభ్యులుగా వుండిరి. వారు ఖిల్లాంటి అకాల మరణానికి పాల్పడిన కొన్ని రోజులలో వారి యిద్దరు కుమార్తు

లను యింకా దాదాపు 6,7 మందిని అక్కడ హత్య చేసిన పరిస్థితులు మనకు తెలు
సు. ఎందుకు యీ రకమైనటువంటి హత్యలు జరిగినప్పుడు పోలీసులు చర్యలు
తీసుకోలేదు ? పీతాంబరరావుగారు చనిపోయిన కారణం అక్కడ జరిగిన హత్య
అని మరి అదే చూచి హృదయం ఆగిపోయిన సంగతి తెలిసి కూడా. ఎమర్జన్సీ
వున్నా పోలీసులు ఏమీ చేయనందువల్ల ఆ కుటుంబం నాశనం అయిపోయింది.
వారి కుటుంబము విషయములో ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. చనిపోయినవారు
ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ నా పక్షాన నా గ్రూపు పక్షాన
9-10 a.m. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నాను. పండిట్
నరేంద్రజీ గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది. మా హైదరా
బాద్ రాష్ట్రంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని కూల ద్రోయడానికి ప్రయత్నం
చేసిన కొద్దిమందిలో వారొకరు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్ననూరు అడవు
లలో ఎవరూ పోవడానికి వీలులేనటువంటి దట్టమైన అడవి ప్రాంతంలో వారికి
శిక్ష విధించి మన్ననూరు జైలులో పెట్టారు. వారు శిక్ష అనుభవించిన పాత ఇల్లు
ఈనాటికి మన్ననూరులో ఉంది. అనాడు వారి స్నేహితులు కొంతమంది నిజాం
ప్రభుత్వానికి మాఫీనామా వ్రాసుకోమని అంటే వ్రాసుకోనని అన్నారే కాని తల
వగ్గ లేదు. ఆ ప్రభుత్వం పడిపోయేవరకు ప్రయత్నం చేసిన వ్యక్తి ఆయన ఆదర్శ
ప్రాయుడు అటువంటివ్యక్తి ఈనాడు మనలో లేకపోవడం చాలా బాధాకరమైన
విషయం. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని కోరుతున్నాను.
వారి కుటుంబానికి నా తరుపున, నా గ్రూపు తరుపున సానుభూతిని తెలియజేస్తూ
సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు):—అధ్యక్షా, కీర్తి శేషులు శ్రీ ఎస్. వెంకటాామ రెడ్డిగారు అపజయంఎరుగనటువంటి పోరాటాలలో ఉన్నటువంటి వ్యక్తి. కాని వారు వారి మరణంలో అపజయం పొందినటువంటి వ్యక్తి ఆయన మంత్రిగా పనిచేసి పరిపాలనా దక్షుడు అని పించుకున్నారు. అయనకు ఇచ్చినది చిన్న పోర్టుఫోలియో అయినా పెద్ద పోర్టుఫోలియో అనిపించుకున్నారు. పశు పోషణ కాని పౌల్ట్రీ డెవలప్‌మెంటు కాని పాల సరఫరా విషయంలో కాని వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆ సబ్జక్టును క్షుణ్ణంగా అవగాహన చేసుకొని మంత్రి అయిన అనతికాలంలో అనధికారులకు సాంకేతికమైన విషయాలు చెప్పినటువంటి వ్యక్తి

గ్రీన్ రివల్యూషనులాగ ఆయన వైట్ రివల్యూషను తీసుకొని వచ్చినటువంటి వ్యక్తి వారి మరణం నిజంగా తీరని లోటని చెప్పాలి. వారు మంత్రిగా పని చేసిన అనతి కాలంలో ఆంధ్ర ప్రాంతంలో కాని తెలంగాణా ప్రాంతంలో కాని పౌల్ట్రీ చాలా అభివృద్ధి చెందింది. డెయిరీ డెవలప్‌మెంటు, క్యాటిల్ డెవలప్‌మెంటు పూర్తిగా జరిగింది. అటువంటి వ్యక్తి ఈనాడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. వారి మరణానికి నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ్ ప్రసాద్‌గారు మంచి పేరు గలిగినటువంటి వ్యక్తి. వారు ఎంతో కాలం మంత్రిగా, శాసన సభ్యుడుగా, జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా, పని చేసినటువంటి వ్యక్తి, వారు ఇంకా అనేక రంగాలలో ప్రసిద్ధి చెందినటువంటి వ్యక్తి. అటువంటి వ్యక్తి ఈనాడు లేకపోవడం తీరని లోటని మనవిచేస్తున్నాను. శ్రీ జి. వి. పీతాంబర రావుగారు, శ్రీ పండిట్ నరేంద్రజీగారు మరణించడం జరిగింది. వారు దేశభక్తులు, దేశ స్వాతంత్ర్యోద్యమమునకు పాటుపడినటువంటి వ్యక్తులు. వారి మరణం తీరని లోటుగా భావించాలి. వారివారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తు సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Sriramulu:—Sir, while fully sharing the feelings and sentiments expressed by the Chief Minister, I sincerely support the resolution moved by him and convey our condolences to the bereaved famlies. In the last session I saw Mr. Venkatrama Reddy practically fighting against ill-health and trying to speak in the House with the help of an electric badget. He has been a sitting Member of the Legislative Council. I feel in the fitness of things adjourn this House as a mark of respect not only to our colleague who was here in the last session but the other leaders who are no more with us.

శ్రీ సి.వి.కె. రావు: — అధ్యక్షా, సభానాయకులు శ్రీ వెంగళరావుగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీ ఎస్. వెంకట్రామ రెడ్డిగారి మరణానికి, శ్రీ ఎస్.ఆర్.వై. శివరామ్ ప్రసాద్‌గారి మరణానికి, శ్రీ జి.వి.పితాంబరరావు గారి మరణానికి, శ్రీ పండిట్ నరేంద్రజీగారి మరణానికి, నా ప్రగాఢ సంతాపాన్ని, విచారాన్ని ప్రకటిస్తు వారి కుటుంబ సభ్యులందరికి నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

re: the Demise of
(1) Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry;
(2) Sri S.R.Y. Sivarama Prasad, a former M.L.A.and former Minister.
(3) Sri G.V. Pithamber Rao, a former M.L.A., and
(4) Sri Pandit Narendraji, a former member of the Hyderabad Legislative Assembly.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):– అధ్యక్షా, శ్రీ ఎస్. వెంకట్రామా రెడ్డి గారు చాలా చిన్న వయస్సులో చనిపోయారు. వారు కాలేజీ మూవ్ మెంటు నుంచి యాక్టివ్ గా పాల్గొన్నటువంటి వ్యక్తి ప్రతి యాజిటేషనులోను ముందు ఉండేవారు. తెలంగాణా మూవ్ మెంటు వచ్చినప్పుడు అందులో గట్టిగా పని చేసారు. మేము ప్రతి రోజు ఒకచోట ఉండి ఆ రోజులలో పని చేసాము. ఆయనకు క్యాన్సర్ వచ్చింది. క్యాన్సర్ వచ్చి బ్రతికినది ఎవరూ లేరు. క్యాన్సర్ వచినట్లు ముందు డాక్టర్లు కూడా గ్రహించలేరు. చివరి స్టేజిలో క్యాన్సర్ వచ్చినట్లు చెబుతారు. వెంకట్రామారెడ్డిగారు క్యాన్సర్ వచ్చి చనిపోయారు. వారి సంతాప సూచకంగా హౌసును ఎడ్జరన్ చేసే బాగుంటుంది. శ్రీ ఏస్. అర్ వై. శివరామ్ ప్రసాద్ గారు మాతోబాటు ఎమ్.ఎల్.ఏగా ఉండేవారు. శ్రీ పి. రంగారెడ్డిగారు స్పీకరుగా ఉన్నప్పుడు ఎవరో కొత్త వ్యక్తి వచ్చి అసెంబ్లీలో కూర్చొని ఉన్నారని అంటే వారు శ్రీ శివరామ్ ప్రసాద్ గారు అని అన్నారు. వారు చాలామందికి సహాయం చేసారు. ఈనాడు వారు మనలో లేకపోవడం చాలా విచారించదగిన విషయం. శ్రీ జి. వి. పీతాంబరరావుగారి గుమాస్తాను ఎవరో పొడిస్తే అయన చూసి చనిపోయారు. వారి కుటుంబ సభ్యులందరిని పొడిచి చంపివేసారు. అటువంటి అన్యాయాలు జరుగుతూ ఉంటే పోలీసువారు ఏమి? చేస్తూన్నారు. మహబూబునగర్ జిల్లాలోని అచ్చంపేటలో కూడా ఇలాగ జరిగింది. అందుచేత ఇటువంటిసంఘటనలు జరుగుకుండా పోలీసులు తగుచర్యలు తీసుకోవాలి. శ్రీ పండిట్ నరేంద్రజీగారు ఆర్య సమాజిస్టు. ఆనాడు వారు చాలా గట్టిగా పని చేసేవారు. వారు ఆర్య సమాజం గురించి ప్రతి తాలూకాలోను, ప్రతి జిల్లాలోను గట్టిగా పని చేసారు. ఇటువంటి వ్యక్తులందరూ ఈనాడు మన మధ్యలో లేకుండా పోయారు ఈసందర్భంలో సభానాయకులు శ్రీ వెంగళరావు గారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని నా తరపునుంచి, నా పార్టీ తరపుమంచి బలపరుస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తు సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపురం):—అధ్యక్షమహాశయా, సభానాయకులు శ్రీ వెంగళరావుగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మిత్రులు, గౌరవనీయులు శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డిగారి మరణానికి, శ్రీ ఎస్. ఆర్. వై శివరామ్ ప్రసాద్ గారి మరణానికి, శ్రీ జి.వి. పీతంబరరావుగారి మరణానికి, శ్రీ పండిట్ నరేంద్రజీగారి మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ వారికి ఆత్మశాంతిని కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వెంకట్రామరెడ్డిగారు చిన్నప్పటినుంచి విద్యార్థి నాయకుడిగా మాకు తెలుసు. 20, 30 సంవత్సరాల నయసు నుంచీ వారితో పనిచేయడం మా భాగ్యం అనుకుంటాను. వారు ఎప్పుడూ వంటరిగా ఉండే వారు కాదు. ఒక బృందముగా ఉండే వ్యక్తి. ఆయన బెడ్ రూంలో కూడా ముగ్గురు నలుగురు ఉండేవారు. వారు పెద్ద ధనవంతుల కుటుంబములోనివారు కాకపోయినా రాజకీయాలలో ఎన్నో ఉద్యమాలు నడిపించినటువంటి వ్యక్తి. ఎస్. ఆర్. సి. ఫజలాలీ కమీషను అధ్యక్షతలో వచ్చినప్పుడు ఆయన ప్రముఖ పాత్ర వహించారు.ఆయన ప్రతిఉద్యమంలోను పాల్గొని, ఎవరిమీద ఆధారపడకుండా తమ బాధ్యతను నిర్వర్తించేవారు. ఆయన వల్ల చాలామంది ఎమ్.ఎల్.ఏలు అయినవారు ఉన్నారు. ఆయనవల్ల కొందరు పెద్దనాయకులు అయ్యారు. ఆయన మాత్రం ఎప్పుడూ బయట పడలేదు. రంగదాసుగారు చెప్పినట్లు వారికి మంత్రిపదవి లభించకపోతే ఆరోగంవల్ల ఇంకా చాలా ఇబ్బందిపాలు అయ్యేవారు. నేను సంవత్సరం నుంచీ వారిని చూడలేదు. వారు కళ్లలో కనపడుతున్నట్లు ఉన్నది. మేము చిన్నప్పుడు చదువుకునేటప్పుడు ఆయన ఉపన్యాసాలు స్వాతంత్రోద్యమాన్ని, ఫ్రీడమ్ లిబర్టీని విద్యార్థులకు బోధించేవి. ఆయన చాలా పవర్ ఫుల్ స్పీకర్. నరేంద్రజీ ఉపన్యాసం వినడానికి లక్షలాది ప్రజలు వచ్చేవారు. అట్టి మహానాయకుడు పోయినందుకు విచారం వెలిబుచ్చుతూ వారి ఆత్మకు శాంతి ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాను. 9-20 a.m.

శ్రీ. జె. దామోదరరావు (బుగ్గారం):—ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను. వెంకటరామరెడ్డిగారు రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. వారికి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన పశుసంవర్థక శాఖ ఎంతయినా తగివున్నది. వారి సేవలను పూర్తిగా పొందలేకపోయినాము. పశుసంవర్థక శాఖను రైతుకే అప్పగించి ఆయన లేని లోటును పూర్తి చేస్తారని భావిస్తున్నాను. పీతాంబరరావుగారి మరణం ఒక అసాధారణ పరిస్థితులతో జరిగింది. భగవంతుడు వారికి సహాయం చేసి వారిని మొదట చంపి వారి కొడుకులను తర్వాత చంపినట్లు తెలుస్తున్నది. అట్లా కాకపోతే వారు ఎంతో నరకయాతన అనుభవించి ఉండేవారు. కేవలం ఈ సంతాప తీర్మానంతో వారికి చాలదు. వారి మరణానికి కారకులు ఎవరైనా వెలికి తీసి శిక్ష విధించినప్పుడే వారి ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తున్నాను.

శ్రీ కె. వి. కేశవులు:—శ్రీ శే. వెంకట్రామరెడ్డిగారు నాకు ఆప్తమిత్రులే కాకుండా ఎంతో ముఖ్యులు. ఆయన గొప్ప ఫ్రీడం ఫైటర్. విద్యార్థిదశనుంచి రాజకీయరంగంలో తమ అనుకొన్న పని సాధించడానికి ఏదీ లక్ష్యం చేయకుండా

(1) Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry.
(2) Sri S.R.Y. Sivarama Prasad, former M.L.A., and Former Minister.
(3) Sri G.V.Pithambar Rao, a former M.L.A. and
(4) Sri Pandit Narendraji, a former Member of the Hyderabad Legislative Assembly.

పోరాడేవారు. పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా అవసర మైనప్పుడు రూల్సును ఎదిరించి తర్వాత రేటిఫికేషన్ తెచ్చుకునేవారు. కాని కేన్సరు వ్యాధికి తలవంచవలసి వచ్చింది. ఆయన జీవితం ఒక విప్పిన పుస్తకం. ఆయన జీవితం తెలంగాణాలో తెలియని వారు లేరు. గత రెండు సంవత్సరాలలో మంత్రిగా వచ్చినప్పుడు ఆంధ్రదేశం అంతా కూడా ఆయన చూపుతూ వచ్చిన ప్రత్యేక ఉత్సాహంవల్ల క్రొత్తతనంవల్ల అందరూ కూడా అయన్ను ఒక తమ్ముడిగా చూచుకొన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆశీర్వాదం పొందిన తర్వాత కూడా మృత్యువు ఆయన్ను తీసుకువెళ్ళింది. ఆర్థికంగా చాలా చిన్న కుటుంబంలో పుట్టినాడు. పోయినప్పుడు ఎన్నో బాకీలు ఉన్నాయి. చిన్నతనం నుంచీ కూడా పోరాడుతూ, పోరాడుతూ రోగిగా ఉంటూ కూడా హౌవుస్‌లో ఎలక్ట్రానిక్ ఎయిడ్‌తో మాట్లాడుతూ ఉండేవారు. వారి జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం కావలసివున్నది. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని అందజేస్తున్నాను. అదే విధంగా నాకు మరో ఆప్తుడు పీతాంబరరావుగారు. వారితో 25 సంవత్సరాలనుంచీ నాకు పరిచయం. వారు ఎంతో ఉదారమైన స్వభావం కలవారు. ఒక ఫ్యూడల్ కుటుంబానికి చెందినవారైనా కూడా పేదవాడు కనపడినా కూడా భుజంమీద చెయ్యి వేసి మాటాడేవాడు. అటువంటివారు నాలుగు సంవత్సరాల నుంచీ హృద్రోగంతో బాధపడుతున్నారు. తమ ఇంటిమీద దాడి జరుగుతున్నదని తెలిసి చనిపోయారు. ఇద్దరు కొడుకులను కూడా హత్య చేయడం జరిగింది. దుండగులను పట్టుకోడానికి పోలీసు సిబ్బంది చాలా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వారి ఆత్మకు కూడా శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి హృదయపూర్వక మైన సానుభూతిని తెలియజేస్తున్నాను. పండిత్ నరేంద్రజీ పెద్ద నాయకులు. హైదరాబాదు రాష్ట్రంలో నిరంకుశ పాలన జరుగుతున్నప్పుడు ప్రజలలో ఒక ఉద్రేకాన్ని, దేశభక్తినీ ధైర్యాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిన నాయకుడు. ఆయన ఉపన్యాసం వింటుంటే పీనుగలకు కూడా ప్రాణం వస్తుందా అనిపించేది. అటువంటి వాడు కాంగ్రెసులో సేవచేసి చివరికి సన్యాసిగా మరణించాడు. ఆయన బ్రహ్మ చారి. తనకు ఆస్థి అనేది ఎన్నడూ ఆశించలేదు. మహాపురుషుడు ఆయన. ఆయన ఆత్మకు శాంతి కలగాలని చెప్పి నేను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శివరామప్రసాద్‌గార్ని చూస్తేనే ఎంతో గౌరవభావం కలుగుతూ వుండేది. ప్రజలకు పేదవాళ్ళకు పది కావాలంటే ఆ సహాయం చేసిన మహావ్యక్తి. వారు హెల్తు మినిష్టరుగా ఉన్నప్పుడు ఒకటి రెండుసార్లు కలిసాను. వీళ్లెనంత సహాయం చేసే

మనిషి. వారు కూడా కేన్సరు వ్యాధితో మరణించారు. కేన్సరు వ్యాధికి మన రాష్ట్రంలో ఏదైనా ఒకటి చేస్తే బాగుంటుంది. వెంకటరామ రెడ్డిగారు కేన్సరు వ్యాధితో బాధపడుతున్నప్పుడు ఢిల్లీలో కేన్సరుతో బాధపడుతున్న వారి అసోసియేషన్ మీటింగు ఒకటి జరిగింది. దానికి ఆయన అధ్యక్షుడు అయ్యారు. దానికి ఎలక్ట్రానిక్ ఎయిడ్ ఒకటి కావలసి ఉంటుంది. దాన్ని విదేశాలనుంచి తెప్పించికోవాల్సి ఉంటుంది. ఇటువంటి అసోసియేషన్ పెట్టుకొని అది భారత దేశంలో తయారు చేయడానికి గాని లేక దిగుమతి చేసుకోడానికి గాని పదిమంది వచ్చి వెంకట్రామరెడ్డిగార్ని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. వీరి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారికుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, వెంకటరామరెడ్డి గారు ఢిల్లీనుంచి వచ్చాక ఎలక్ట్రానిక్ ఎయిడ్‌తో మాట్లాడుతున్నారు. "నేను కాన్సరువచ్చికూడా ఉత్సాహంగా మాట్లాడుతున్నాను" అన్నారు. మా మిత్రులు ఒకరిద్దరు ఉన్నారు. 25 ఏళ్ళుగా గొంతు ఆపరేషను అయి జీవించే ఉన్నారు. వారిలో శ్రీకృష్ణశాస్త్రిగారు ఒకరు. ఇప్పటికి వారికి 80 ఏళ్ళకు పైగా ఉన్నాయి. కేన్సరు వచ్చిన వాళ్ళందరూ చనిపోతారని చెప్పలేము. తగ్గి పస్తారు అనుకొన్నాము. మిత్రులవల్ల విన్నది ఏమంటే వారు చాలా ఉద్యమాలలో పాల్గొన్నారు. అనేక రాజకీయ ఉద్యమాలలో పాల్గొన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. చల్లపల్లి రాజాగారు మేమందరము కలిసి 30 ఏళ్ళుగా కృష్ణాజిల్లాలో పనిచేసాము. శాసనసభ్యుడుగా జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా 1930 ప్రాంతంనుంచి కూడా ప్రజాసేవ చేసారు. ఆంధ్రాబ్యాంకు స్థాపించారు. విద్యారంగంలో పనిచేసారు. ఉత్తమమైన వ్యక్తి. వారిని అందరూ మెచ్చుకుంటారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. పీతాంబరరావుగారు మిత్రులు, బంధువులు కూడా. ఆయన చాలా ఉదారమైన స్వభావం కలవారు. తెలంగాణా జిల్లాలలో ఎక్కువ సేవచేసి ఉన్నారు. నాలుగైదు సంవత్సరాలనుంచి హార్టు ట్రబుల్ వచ్చి ఆయనను చూసి కొందరు దాడి చేస్తే షాక్ వచ్చి చనిపోయారు. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధ తీసుకొంటున్నారు. తీసుకొని ముఖ్యమంత్రిగారే వారు అదిలాబాదు జిల్లాలోగాని, శ్రీకాకుళం జిల్లాలోగాని, ఖమ్మం జిల్లాలో గాని దుండగులు ఎక్కడ ఉన్నాసరే పట్టుకుని శిక్షించాలి. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను. నరేంద్రజీ నాకు పరిచయం లేదు. అయన త్యాగశీలి. వినోబా కోవకు చెందినవారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. 9. 30 a. m.

re: Demise of:

(1) Sri S. Venkataramareddy, Minister for Animal Husbandry;

(2) Sri S.R.Y. Sivaramaprasad, former M.L.A. and former Minister.

(3) Sri G.V. Pithamber Rao a former M.L.A., and

(4) Sri Pandit Narendraji, a former Member of the Hyderabad Legislative Assembly.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అధ్యక్షా, సహచర మంత్రి వెంకటరామరెడ్డి గారు సభ్యులు చెప్పినట్లు మొదటినుంచి కూడా పోరాటం చేస్తున్న వ్యక్తి. పోరాడుతూనే ఆయన చనిపోవడం జరిగింది. కేన్సర్ మీద అంత పోరాటం చేసిన వ్యక్తిని ఎవరిని చూడము. అంత పోరాటంలో కూడా తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ చివరిదాకా కూడా తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చిన వ్యక్తి. వారి అకాల మరణానికి నా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తున్నాను. చల్లపల్లి రాజాగారు నా నియోజకవర్గంలో శాసన సభ్యులుగా చాలాకాలం ఉండి ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి రాష్ట్రానికి ప్రజాసేవ చేసినటువంటివారు. జిల్లా పరిషత్తు చైర్మన్‌గా దాదాపు 18 సం.లు పరిపాలన చేసినటువంటి వ్యక్తి. ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీవంటి సంస్థలను కూడా స్థాపించారు. షుగర్ ఫాక్టరీలను స్థాపించారు. పెద్దలు, చాలా సౌజన్యమూర్తులు. వారి మరణానికి నా హృదయపూర్వకమైన సంతాపాన్ని వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను. పీతాంబరరావుగారు, నరేంద్రజీగారు ఈ మధ్యనే చనిపోవడం చాలా విచారకరమైన విషయం, వారి కుటుంబాలకు కూడా నా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

*Sri P. Basi Reddy (Pulivendla):—I lend my whole-hearted support to the condolence resolutions moved in respect of the sad demise of late Sri Venkata Rami Reddy, Sri Srivarama Prasad, Sri Pitambar Rao and Pandit Narendrajee.

I knew Sri Venkata Rami Reddy for the last seven or eight years and I knew him intimately for the last four years. Sri Venkata Rami Reddy was a man of character. He was honest and sincere in his dealings with others. He was a good public worker. An outstanding feature of his character was his unflinching loyalty to his friends. It did not fluctuate with fluctuations in the fortunes of his friends. As Sri K. V. Kesavulu has said, he was a very bold man and a very good public worker. His premature death is an irreparable loss to the public life of the State. I offer my heart-felt condolences to the bereaved members of the family.

Sri Sivarama Prasad, as has been rightly said by several Members, was a gentleman and a very large hearted man. His demise also is a loss to the public life of the State. I offer my heartfelt condolence to the bereaved members of the family.

I was acquainted with the two other members. I associate myself with the sentiments expressed by several friends and offer my condolences to the bereaved members of their families.

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడిమోలు) :— అధ్యక్షా, శ్రీ వెంకట్రామరెడ్డి గారు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. వారు ఉత్తమ కార్యకర్త అనారోగ్యంగా ఉంటూ కూడా మావంటి వారు వెళ్ళినప్పుడు బాగా మాట్లాడి అధికారులను పిలిచి చెప్పేవారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతున్నాను. చల్లపల్లి రాజా గారు 9-40 am.
చాలాకాలం శాసన సభ్యులుగాను మంత్రిగాను జిల్లా బోర్డు అధ్యక్షులుగాను జిల్లా పరిషత్తు అధ్యక్షులుగాను ఆంధ్రాబ్యాంకు ఛేర్మనుగాను ఉయ్యూరు కె.సి.పి. అధ్యక్షులుగాను చల్లపల్లి షుగర్స్ అధ్యక్షులుగాను ఉండి రాజకీయ రంగంలోను పారిశ్రామిక రంగంలోను చాలాకాలం పనిచేసినవారు. వారు 50 సంవత్సరాల క్రితమే హైస్కూలు విద్యార్థులందరికీ వారి ఎస్టేటులో భోజనాలు పెట్టి చదివించిన పెద్దలు. ఉదార స్వభావులు. ఈ మధ్యనే చనిపోయారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. పీతాంబరరావుగారు నరేంద్రజీ గార్ల మరణానికి నా సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం):—అధ్యక్షా, మిత్రులు వెంకట్రామరెడ్డిగారు వారు నిర్వహించిన పోర్టుఫోలియోకే హుందా తెచ్చినవారు. గ్రామీణ రైతాంగాన్ని ఆర్థికంగా పైకి తేవడానికి ప్రత్యేకంగా కృషిచేసినవారు. తోటి సహచరులైన శాసన సభ్యులందరికీ తాను నిర్వహించే కార్యక్రమాలు అర్థమయ్యేటట్లు అందరిని తీసుక వెళ్లి నిర్వహించే కార్యక్రమాలు చూపించేవారు. తన పొజిషన్‌ను ఎసర్ట్ చేసుకునే వ్యక్తి. కేవలం ఉద్యోగులు చెప్పేదానికి అవును అనడం ఆయన పద్ధతి కాదు. తన వ్యక్తిగత అభిప్రాయాలను బట్టి సంగ్రహంగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకునేవారు. అటువంటి మిత్రుడు లేనందుకు విచారంగా ఉంది. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. గౌరవనీయులైన చల్లపల్లి రాజా గారితో 1967 నుంచి 1972 వరకు శాసన సభలో సహచరునిగా ఉండే అవకాశం నాకు కలిగింది. చాలా ఉదార స్వభావులు, పెద్ద మనిషి. చిరునవ్వుతో హాస్యంగా ఎప్పుడూ ఉండేవారు మనమధ్య ఆయన లేనందుకు విచారిస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను. నరేంద్రజీ పీతాంబరరావు గార్ల మరణానికి విచారం తెలుపుతూ వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానం బలపరుస్తున్నాను.

(1) Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry.
(2) Sri S.R.Y. Sivarama Prasad, former M.L.A., and Former Minister.
(3) Sri G.V. Pithambar Rao, a former MLA., and
(4) Sri Pandit Narendraji, a former Member of the Hyderabad Legislative Assembly.

శ్రీమతి టి. శాంతాబాయి (గగన్‌మహల్):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వెంకట్రామారెడ్డి గారిమరణానికి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బల పరుస్తున్నాను. ఆయన చిన్నప్పటినుంచీ రాజకీయ కార్యక్రమాలలో పని చేసేవారు. హైదరాబాదు సంస్థానంలో జరిగిన రాజకీయ పోరాటంలో యువక నాయకునిగా పాల్గొన్నారు. నీవు పిల్లవాడివి కాలేజీకి వెళ్లి చదువుకోవలసిందని మేము కోప్పడుతుండేవారం. మీటింగులో మధ్య కూర్చుని ఏమేమో అరిచేవాడు. అటువంటి వ్యక్తిని భగవంతుడు తొందరగా తీసుకుపోయాడంటే భగవంతునికి కూడా మంచివారే కావాలి అనుకోవలసి ఉంది. ఆయన వ్యాధి బాధతో ఎంతో అవస్థ పడుతూ ఆఫీసుకు వెళ్లేవారు. స్త్రీలకు ప్రత్యేకంగా ఎంతో సహాయం చేసేవారు. ముఖ్యమంత్రిగారు ఆయనకు మంత్రిపదవి ఇచ్చిన తరువాత ఎంతో కాలం ఉండలేకపోయారు. ముఖ్యమంత్రి గారు పెద్ద డాక్టర్లతో వైద్యం చేయించి ఎంతో ప్రయత్నం చేశారు. నేను హరిద్వార్ వెడుతుంటే కౌన్సిలు ఎన్నికలు ఉన్నాయి. నా ఎన్నిక అయిన తరువాత పోవలసిందని అన్నారు. అంత బాధతో కూడా ఆయన ఆ విధంగా ఉండేవారు. ప్రాణి చివరి క్షణం వరకు బ్రతుకుతామనే ఆశ ఉంటుంది. నా కుమారుడు డా. అశోక్ కుమార్ మూమ బ్రతికే ఆశ లేదు ఎందుకు అవస్థ అన్న కొద్ది రోజులకే మన నుండి వెళ్ళిపోయాడు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులు వారు విడిచి పెట్టి వెళ్ళిన సేవను చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్‌చల్):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. చిరంజీవి వెంకట్రామారెడ్డి గార్ని చిన్నప్పటినుంచి నేను ఎరుగుదును. ఇతర సభ్యులు చెప్పిన విషయాలు నేను మరల చెప్పదలచలేదు. చిన్నప్పటినుంచి చలిగాలి వారికి పడకపోయేది. చలిగాలి వస్తే జలుబుతో బరువుగా ఉండేవారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత తిరుపతి వచ్చారు. అక్కడ చలి వర్షం ఎక్కువగా ఉండడంతో మరల హైదరాబాదు వచ్చిన తరువాత జబ్బుపడ్డారు. మరల ఆపరేషను జరుగవలసినందున దవాఖానాలో చేరవలసి వచ్చింది. ఆయన వీరుడు విద్యార్థి దశనుంచి వాలంటీరుగా ఉంటూ విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేసి దేశానికి సేవ చేసిన వారు.
9-50 a.m. పాలబూతులు వచ్చిన తరువాత, పాల సరఫరా వారి చేతికి వచ్చిన తరువాత వారు ఉదయం 4 గంటలకే లేచి పాల బూతులు అన్ని తిరిగి చూసేవారు. ఎందుకు నాయనా అట్లా తిరుగుతావు చలిలో తిరగ వద్దు అంటే లేదమ్మా అట్లా తిరిగి చూడాలి అనే వాడు. చలి వల్లనే వారికి వ్యాధి సంభవించినది .వారు

పల్లెలకు పోయినప్పుడు చాలా మంది ప్రజలు చేరేవారు. వారు తిండి తినేప్పుడు, బెడ్ రూమ్‌లో ఉన్నపుడు ఎక్కడ చూచినా మనుషులే ఉండేవారు. వారు ఎంతో ప్రేమగా అభిమానంతో మాట్లాడేవారు. ముఖ్యమంత్రిగారు వారికి ఈ పదవి ఇవ్వడం తో వారు చాల సంతోషించారు. అంతా సంతోషపడ్డారు. వారు చాల ప్రయత్నం చేసి ఆ సంస్థలో ఎన్నో మార్పులు తెచ్చారు. ఆయన మంచి త్యాగ పురుషుడు. దేశానికి తనను తాను అంకితమై పోయిన వ్యక్తి. వారి మరణం దేశానికి తీరని లోటు. మేము చాల దగ్గరగా ఉండేవాళ్లము కాబట్టి మాకు అన్ని తెలుసు. ఇప్పుడు వారి కుటుంబములో వారి మరణానికి ఎంత బాధ పడు తున్నారో భగవంతుడికి తెలియాలి. వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించుగాక.

శ్రీ వై. చన్నయ్య (రేపల్లి):—అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారితో ఏకీభవిస్తూవారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. వెంకట్రామరెడ్డిగారిని గురించి పెద్దలు చెప్పినారు. వారిని స్మశానమునకు తీసుకు వెళ్లుచున్నప్పుడే వారి సేవలు అన్ని తెలిసినవి. చల్లపల్లి రాజాగారు నేను చాల కాలం ఐక్య కాంగ్రెస్‌లో మెంబర్స్‌గా ఉన్నాము. పెద్దకళ్లేపల్లి వెళితే అక్కడ వారు ఏనుగు అంబారిమీద వచ్చి అందరిని చూచేవారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడిగే వారు. వారి హృదయం చాలా మంచిది. వారు చాల దయార్ద్ర హృదయులు. నేను శ్రీ వెంకట్రామారెడ్డిగారి మరణానికి, శ్రీ శివరామ ప్రసాదు గారి మరణానికి శ్రీ పీతాంబరరావుగారి మరణానికి, నరేంద్రజీగారి మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ వారి వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తు ఈ అవకాశం ఇచ్చి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ వి.బి. తిరుమలయ్య (వికారాబాదు):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను నేను బలపరుస్తున్నాను. శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డిగారు మా జిల్లాకు చెందినవాడు. ఆయన నాకు 20 సంవత్సరాలనుంచి పరిచయము. అయన డి.సి.ఎమ్.ఎస్. అధ్యక్షుడుగా పనిచేసినప్పుడు మా ప్రాంతం లో కరువు కాటకాలు వచ్చినపుడు గోధుమ, బియ్యము, చక్కెర మాకు బాగా లభించే అవకాశాలు కల్పించారు. తెలంగాణా మూవ్ మెంటులో కూడా వారు బాగా పని చేశారు. కాని మేము కొద్దిమంది జైలుకు పోయివచ్చినా వారు మాత్రము దొరకకుండా తప్పించుకోగలిగారు. ఆయన కేసరిగుట్ట సమితి ప్రెసిడెంటుగా ఉన్నాడు. ఆయన చాల చిన్నతనమునుంచి చాల ఉత్సాహముతో పని

చేసిన వ్యక్తి. అన్ని ఊళ్ళకి వారి ఊరినుంచి రోడ్లు వేయించినాడు. ఇంకో చోట ఎక్కడా కూడా ఇట్లా చేసి ఉండరు. ఆయన ధైర్యసాహసములతో అన్ని చేసిన వ్యక్తి. వెంగళరావు ప్రభుత్వము, పాలపరిశ్రమ తీసుకోవడం తరువాత వారికి ఈ వ్యాధి రావడం జరిగింది. డి.సి.ఎమ్.ఎస్ కి కొద్దిమంది పేర్లు వ్రాసిన తరువాతనే ఆయన కళ్ళు మూశారు. ఆయన చాల మంచి వ్యక్తి. వారి అకాలమరణం తెలంగాణాకే కాక మొత్తం ఆంధ్రదేశ్ కే తీరని లోటుఅని మనవి చేస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలుగుగాక అని వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుతున్నాను.

Mr. Speaker:—We have already spent more than one hour and there are a number of hon. members who want to speak. With the permission of the House, I think, I will close it at 10 'o' clock or 10-5 a.m. otherwise it will take a very long time.

(Pause)

I think the House is in favour of my closing it at about 10 '0' clock.

Sri P. Narasa Reddy:—Yes, Sir.

Mr. Speaker:—Now Mr. M. Baga Reddy will be the last Speaker.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాదు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. శ్రీ వెంకట్రామరెడ్డి గారితో నాకు గత 25 సంవత్సరముల నుంచి పరిచయము స్నేహితము. మాకు కలిసి పనిచేసే అవకాశాలు కూడా కలిగినాయి. మినిస్టరు అయిన తరువాత కొద్ది రోజులే ఆయన ఆరోగ్యంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు నాకు ప్రజలతో ఎక్కువ సంబంధం ఉన్నటువంటి పోర్టుఫోలియో ఇచ్చారు అని ఆయన అంటు ఉండే వారు. నాకు రూరల్ ఏరియాలో పనిచేసే అవకాశం కలిగింది అని వారు అనే వారు. వారి ఆరోగ్యము చెడిపోయిన తరువాత ముఖ్యమంత్రిగారు బెస్టు ఎవైల బుల్ ట్రీట్ మెంటు ఇన్ ది కంట్రీవారు ఏర్పాటు చేపినారు. ఎనిమల్ హస్ బెండ్రీ డిపార్టుమెంటు ఇదివరకు అనేక భాగాలుగా ఉండేది. వారి ఆరోగ్యము బాగా లేకున్నాకూడా వారు వాటినన్నిటిని రీఆర్గనైజ్ చేశారు. వారు సమితి ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు మంత్రిగా ఉన్నప్పుడూ కూడా వారు చాల శ్రద్ధగా పని చేశారు. వారు ఇతరులకు మార్గదర్శకంగా ఉండేవారు.

re : the Demise of;
(1) Sri. S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry.
(2) Sri S.R.Y. Sivarama Prasad, former M.L.A., and Former Minister.
(3) Sri G.V. Pithambar Rao, a former M.L A. and
(4) Sri Pandit Narendraji, a former Member of the Hyderabad Legislative Assembly.

వారు ఈ నాడు మన మధ్య లేకపోవడం చాలా విచారకరమైన విషయం నిజాము ప్రభుత్వకాలములో రాజకీయ చైతన్యమును తీసుకువచ్చి, నిస్వార్థ సేవకునిగా వుండి, ఎన్నో కష్టాలు పడుతూ పని చేసిన వ్యక్తులలో పండిత నరేంద్రజీ మొదటి వారు. ముఖ్యమంత్రిగారు మూవ్ చేసిన సంతాప తీర్మానముతో ఏకీభవిస్తూ, వారి అందరి ఆత్మలకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని కోరుతూ నాకు ఈ అవకాశము యిచ్చినందుకు తమకు నమస్కారములు చెబుతూ విరమిస్తున్నాను.

Mr. Speaker:—I have not had the privilege of knowing Pandit Narendraji. I entirely associate myself with all that has been said by the hon. Chief Minister and the other hon. members. As a mark of respect for the departed, the hon. members will please rise in their seats and maintain silence for two minutes. 10.00 a.m.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Pandit Narendraji, a former member of Hyderabad Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The Motion was adopted nem con all members standing.

Mr. Speaker:—I had not known Sri G. V. Pithambar Rao. I entirely associate myself with all that has been said by the hon. Minister and the other hon. members that have participated in the debate. As a mark of respect for the departed, I request the hon. members to rise in their seats and keep silence for two minutes.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G. V. Pithambar Rao, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The Motion was adopted, nem con, all members standing.

Mr. Sperker:—I have known Sri Siva Rama Prasad as a Member in this House and also as a Minister. I entirely associate myself with what has been said by the hon. Chief Minister and the other hon. members who participated in the debate. Sri Siva Rama Prasad was a very popular and respected member in this House and he was

universally respected for his character and wellknownforhis philanthrophy. As a mark of respect for the departed soul, I request the hon-members to rise in their seats and observe silence for two minutes.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri S. R. Y. Sivaram Prasad, a former member of the Andhra Pradesh Legislative Assembly and former Minister, and conveys its deep sense of sympathy to the members of the bereaved family'.

The Motion was adopted, nem con, all members standing.

Mr. Speaker:—We all have known Sri S. Venkat Ram Reddy. He was the Minister till he lost his life and he was fully conscious of his illness and also of his duties as a Minister. He thought, he would rather sacrifice his life and discharge his duties effectively till his last day. As has been mentioned by hon. Sri Kesavulu, he was able to dispose of files while in the hospital and also hold meetings there and effectively discharge his duties. Even in the House till the last day, he was upto date in his subject and answered every question and the supplementaries very effectively. As a mark of respect for the departed soul, I request the hon. members to rise in their seats for two minutes in silence.

The question is:

"The House places on record its deep sense of sorrow at the demise of Sri S. Venkata Rama Reddy, Minister for Animal Husbandry and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The Motion was adoptad, nem con, all members standing.

10.05 a.m Mr. Speaker:—Now, I adjourn the House, as a mark of respect for the departed Sri S. Venkat Ram Reddy for half an hour. The House will meet, again, at 10-30 a.m. today.

(The House than adjourned till half past ten of the Clock, the sameday)

10.30 a.m. (The House re-assembled at 10-30 A.M. with Hon'ble the Speaker in the chair.)

## Announcement

## re: Panel of Chairmen

Mr Speaker:—I am to announce to the House that I have nominated the following Members to the Panel of Chairmen for the Eighth Session:

1. Smt. G Kamala Devi.
2. Smt. N. Vijaya Lakshmi.

3. Sri. Appanna Dora.
4. Sri. K. Santhaiah.
5. Sri. Papi Reddy.
6 Sri Vanka Satyanarayana.

## PAPERS LAID ON THE TABLE

A.P. General Sales Tax (Second Amendment) Ordinance, 1976

Sri P. Ranga Reddy, Minister For Finance:—Sir, I beg to lay on the Table:

"A copy of the Andhra Pradesh Central Sales Tax (Second Amendment) Ordinance, 1976(A.P. Ordinance No.18 of 1976) as required under Articles 213 (2) (a) of the Constitution of India."

A.P. Entertainments Tax (Second Amendment) Ordinance, 1976

Sri P. Ranga Reddy, Minister For Finance:—Sir, I beg to lay on the Table:

"A copy of the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Ordinance, 1976 (A.P. Ordinance, No. 21 of 1976 as required under Art 213 (2) (a) of the Constitution of India."

A.P. Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Ordinance, 1976.

Sri T. Anjaiah, Minister For Labour:—Sir, I beg to lay on the Table:

"A copy of the Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual workers (Regulation of Employment and welfare) Ordinance, 1976 (A.P Ordinance No 15 of 1976) as required under Art. 213 (2) (a) of the Constitution of India."

A.P. Shops and Establishments (Amendment) Ordinance, 1976

Sri T Anjaiah, Minister For Labour:—Sir, I beg to lay on the Table:

"A copy of the Andhra Pradesh Shops and establishments (Amendment) Ordinance, 1976 (A.P. Ordinance, No. 17 of 1976 as required under Art. 213 (2) (a) of the Constitution of India."

Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1976

Sri Ch. Venkata Rao, Minister for Public Works:—Sir, On behalf of the Minister for Municipal Administration, I beg to lay on the Table:

"A copy of the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1976 (A.P. Ordinance No. 16 of of 1976) as required under Art. 213 (2) of the Constitution of India.

A.P. Municipalities (Second Amendment) Ordinance, 1976

Sri Ch. Venkata Rao, Minister For Public Works:—Sir, On behalf of the Minister for Municipal Administration. I beg to lay on the Table:

"A copy of the Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance, 1976 (A.P. Ordinance No. 19 of 1976) as required, under Art. 213 (2) (a) of the Constitution of India.

A.P. Public Premises (Eviction of Unauthorised Occupants Amendment Ordinance, 1976

Sri Ch. Venkata Rao, Minister For Public Works:—Sir, I beg to lay on the Table:

"A copy of the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Ordinance, 1976 (A.P. Ordinance No. 20 of 1976) as required under Art. 213 (2) (a) of the Constitution of India."

Mr. Speaker:—Papers laid on the Table.

Paper laid on the Table under Rule 348
Letter No. Rs.1/108/76-B, d/12-11-1976 of the
Secretary-General, Rajya Sabha.

Sri G. Ramachandra Naidu, Secretary, Legislature:—Sir, I beg to lay under Rule 348 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

"A copy of letter No. Rs.1/108/76-B, dated 12th November 1976 from the Secretary-General, Rajya Sabha together with a copy in each of the following:

1. The Constitution (Forty-Forth Amendment) Bill, 1976 as introduced in Lok Sabha.

2- Proceedings of Lok Sabha.

3. The Constitution (Fourty-Forth Amendment) Bill, 1976 as passed by the Houses of Parliament.

4. Proceedings of Rajya Sabha.

Mr. Speaker:—Paper laid on the Table, under Rule 348.

Sri C. V. K. Rao:—I raise a point of order. Under Rule 348, the authority that is to lay a paper on the Floor of the House should be not an officer of the Legislature but a Minister. That is the practice. Here, unless and until it is specified that an officer of the Legislatute has got to lay a paper, then alone an officer of the Legislature has to lay that on the Floor of this House and that is more, an officer of the Legislature cannot say that he will lay the paper on his own Table and keeping the papers in his own desk. It is very anomalous position and I cannot uuderstand why it is so. Rule 348 reads like this: "when communications relating to amendments of the Constitution of India which have to be ratified by the Assemblies under the proviso to Article 368 of the Constitution, are received from either House of Parliment such communications shall be laid on the Table", "As soon as the communications in laid on the Table, the Leader of the House shall move a resolution for ratifications of the amendments by the Assembly; as soon as the resolution is passed by the Assembly an authenticated copy of the resolution shall be forwarded to the House of parliament from which the amendments were received for ratification."

Here now, it has to be laid by a concerned Minister because the Minister for Revenue actualy moved the Resolution that has to be discussed in this particular Session. Therefore, it is fit and proper for him to move. He has got to put it. What is more, where are the papers? Are they all laid? We are discussing the resolution concerning the amendments to the Constitution. We are also supposed to have these discussions handy for helping us to participate in this discussion.. Where are these papers and where is that letter? All this may be made available much in advance. Yesterday I took special caution to go to the Library and searched for it. I could not find it and I also asked for it. Then, are we doing justice to a very important amendment. Actually we are not in possession of these documents. Without being in possession, excepting the Amendment, the Debates and all those whice are supposed to be made available to the Members for the benefit of their participation, how can we discuss The whole thing has become irregular and I request you to give necessary facility for us to contribute to an important aspect subject of the Agenda.

Mr. Speaker.—Regarding the first objection that is raised, it is the Secretary-General of the Rajya Sabha. The House which deals with this Bill later is the Lok Sabha. It may be also the other way. In this case, it has been first taken by the Lok Sabha and then by the Rajya Sabha. The Secretary-General of the Rajya Sabha sends the communication to the Secretary and the Secretary that receive those papers will place them on the table. There is no question of Table of the Secretary. There is also a mistake in our rules. But I

have gone through i t carefully. I think it is a mistake. It is only the Table of the House. Therefore, he placed it on the Table of the House. So, that has been done and that has been properly done.e Thereafter the Leader of the House moves the Resolution. Therefore laying on the Table has been properly done by the Secretary.

Sri C.V.K. Rao:—He laid on the Table of the Secretary.

Mr. Speaker:— There is no Table of the Secretary. There is a mistake in our rules also. I have noticed it.

Sri A. Sriramulu:— It might have been laid on the Table of the House. I would now request to consider giving the proceedings of the Lok Sabha and Rajya Sabha. These are also supposed to have been laid on the Table. Perhaps, one set of these proceedings must have been laid on the Table, of the House. Immediately the Leader of the House is going to move the Resolution. Immediately there after we are supposed to study on the drastic changes that have been brought about in the Constitution Do you, Sir, sincerely belive that is it possible for the members of this House either to look into the Proceedings of the Lok Sabha or Rajya Sabha and look into the Bill? If it is simply a formality, none of us need participate and it may be taken for granted that the whole thing has been ratified. If that is the intention of the Government, you must protect us from these attacks from these Ruling Party. If it is really the intention of the Legislature to understand what has gone on debate in the Lok Sabha, we should look into the Proceedings of the House. We do not know whether these copies have been kept.

Mr. Speaker:— This is a which matter has been engaging the attention not only of the Lok Sabha and Rajya Sabha in recent months, but in the entire country there has been a national debate on this matter.

Sri P. Janardhana Reddy:— There was no national debate There is no truth in it.

Mr. Speaker:– I have not permitted you to speak and you should not disturb me when I am speaking.

Sri P. Janardhana Reddy — With your permission I can con tradict.

Mr. Speaker:—Yes. With my permission. The matter has been thorogubly discussed and I am sure that Hon'ble Members here who have raised objection are very well acquainted with the discussion that

has taken place and they are ready to contribute to this discussion. They want also more time. This matter has been discussed in the Business Advisory Committee where most of them have participated and everyone is aware of what has happened. I am sure that members are ready to express their opinion effectively when the discussion starts.

Sri A. Sriramulu:— We may be acquainted with this subject. I do not dispute that particular statement of yours. The point is the debate that took place in the Lok Sabha did not completely appear in the Press. Only a few sentances here and there have appeared. Perhaps they may be out of context as the reports appear in the Press. That is why it would greatly help if we are able to read the debates, for and against, that took place for nearly seven days and without having the proceedings of whatever learned members of either House have said, I think, it will be a waste on a difficult subject.

శ్రీ జె. వెంగ రావు:— ఈ విషయము బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో చర్చించాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— స్పీకర్ సర్ ఏదో ఒకటి రెండు గంటలు మాట్లాడారు కాబట్టి సరిపోయింది అంటున్నారు. మీరు కమ్యూనిస్టు పార్టీవారు కలసి యీ దేశమును ఏలేవారుగా ఉన్నారు, మేము బ్లయిండ్‌గా యిక్కడ కూర్చొని ఉన్నాము.

శ్రీ సి.వి.కె. రావు:—మిస్టర్ స్పీకర్ సర్, తాము ఈ బిల్‌మీద యీ ఎమెండుమెంట్సు ఇన్‌ఫర్మేషన్ పెట్టాము కాబట్టి దానిని అందరము చూసుకొని ఏమి స్టడీ చేయకుండా డిస్కషన్ మొదలు పెట్టమంటారా?

మిస్టర్ స్పీకర్: మీకు బాగా యీ బిల్లులోని విషయము తెలుసునని మా అభిప్రాయము. మీరు యీ డిస్కషన్‌కు యిదివరకే సిద్ధముగా ఉన్నారని మా అభిప్రాయము.

Sri A. Sriramulu :—This time we can reconcile with the situation. Many more amendments are bound to came. Atleast in future let this House have the previlege of going through the Proceedings of the Lok Sabha. I request a ruling.

Mr. Speaker:—No ruling is necessary.

శ్రీ జె. వెంగళరావు:—శ్రీరాములుగారు చెప్పిన విషయాలు తరువాత మనము పరిశీలన చేసి చూసుకోవాలి.

## MOTION FOR EXTENSION OF TIME FOR PRESENTATION OF THE REPORT OF THE JOINT SELECT COMMITTEE

Sri M.V. Krishna Rao.—Sir, I beg to move.

"Under Rule 242(1) of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, I move that the time fixed

for the presentation of the report of the Joint select Committee on the A.P .Education Bill, 1976, be further extended till the first day of the next meeting":

Mr. Speaker;— Motion moved

శ్రీ సి.వి.కె. రావు:—On a point of order ఇదివరకు సెషన్‌లో యీ జాయింటు సెలెక్టు కమిటీ రిపోర్టును ప్రజంటు చేస్తామని చెప్పి మరల వాయిదాను కోరడము జరిగింది. అప్పుడు యిట్లా వాయిదాలు కోరడము సబబు కాదని చెప్పాము. వచ్చే సెషన్‌లో తప్పక ప్రజంటు చేస్తామని చెప్పారు. కాని మరల యిపుడు వాయిదా కోరడము సబబుగా లేదని మనవి చేస్తున్నాను. ఒక సెలెక్టు కమిటీ ఏర్పాటు చేసినప్పుడు ఆ సెలెక్టు కమిటీ తమ డ్యూటీలు సక్రమముగా నిర్వర్తించకపోతే ఎట్లాగు? కనీసము ఆ ఎడ్యుకేషన్ బిల్లు మీద జాయింటు కమిటీ వారు ఎంతవరకు చేసినారో యీ హౌస్‌లో చెప్పడం సబబుగా ఉంటుంది. ఇట్లా వాయిదాలు కోరుతూ ఉండడము అంటే యీ హౌస్‌ను చులకన చేసినట్లు అవుతుంది.

శ్రీ ఎం. వి. కృష్ణారావు:— ఇది స్పెషల్ సెషన్. ముఖ్యముగా కానిస్టిట్యూషన్ ఎమెండుమెంట్సు విషయంలో డిస్కషన్ చేయాలి కాబట్టి యీ రిపోర్టు యివ్వడానికి కుదరలేదు. మేము దీనిని త్వరలో పూర్తి చేద్దామనే ఉద్దేశ్యముతోనే నాగార్జున సాగర్‌లో మీటింగు వేసుకున్నాము. అయినా యీ స్పెషల్ సెషన్ జరుగుతుందని ముందుగా మాకు తెలియదు.

శ్రీ సి.వి.కె. రావు:— సెషన్ జరుగుతుంది—రడీగా ఉండండి అని మంత్రి గారికి ఎవరు చెప్పాలి. ప్రతిసారి మినిష్టరుగారికి మేము చెబుతూ ఉండాలా ?

10-40 am. Sri A. Sriramulu:—This is the third extention we are granting. At least we should know what exactly is the stage and how much time the Committee takes. These two points will have to be informed.

Mr. Speaker:—Because this is a special session, it was not anticipated.

Sri A. Sriramulu:—Are the deliberations complete? Is the report ready?

Mr. Speaker —Not ready.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—మేము తప్పక వచ్చే సెషన్‌లో యీ రిపోర్టును ప్రిజంటు చేస్తాము.

శ్రీ ఎ. శ్రీరాములు:—ఈ బిల్లు కాన్‌స్టిట్యూషనల్ ఎమెండుమెంటు బిల్లు కంటే కూడా ముఖ్యమైనదిగా అయిపోయింది. దానికంటే కూడా ఎక్కువ టైమును యీ రిపోర్టు అందజేయడానికి తీసుకుంటున్నారు. మినిష్టరుగారు యీ రిపోర్టును ఖచ్చితముగా ఎపుడు ప్రిజెంటు చేస్తారో చెప్పాలి.

Mr. Speaker—The question is:

"Under Rule 242 (1) of the Rules of procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, the time fixed for the presentation of the report of the Joint Select committee on the A.P. Education Bill, 1976, be further extended till the first day of the next meeting."

The Motion was adopted and time was further extended.

GOVERNMENT BILLS

"The A.P. General Sales Tax (Third Amendment) Bill, 1976"

Sri P. Ranga Reddy:—Sir, I beg to move :

"that leave be granted to introduce the A P. General Sales Tax (Third Amendment) Bill, 1976."

Mr. Speaker :—Motion moved.

శ్రీ సి. వి. కె. రావు :—ఇది కానిస్టిట్యూషనల్ ఎమెండుమెంటుకు సంబంధించిన ముఖ్యమైన విషయము. దానిమీద ఒక రెజల్యూషన్ యిచ్చినాను.

మిస్టర్ స్పీకర్ :—మొత్తము రిజల్యూషన్స్ అమెండుమెంట్సు అన్నీ కూడా రేపు యీ హౌస్ ముందు వస్తాయి.

Mr. Speaker :—The question is :

"that leave be granted to introduce the A.P. General Sales Tax (Third Amendment) Bill, 1976.",

The Motion was adopted and the Bill was introduced.

THE A.P. ENTERTAINMENTS TAX (SECOND AMENDMENT BILL,) 1976.

Sri P. Ranga Reddy :—Sir, I beg to move :

"That leave be granted to introduce the A.P. Entertainments Tax (Second Amendment) Bill, 1976.

Mr. Speaker :—Motion moved-

(Pause)

The question is:

"That leave be granted to introduce the A.P. Entertainments Tax (Second Amendment) Bill, 1976."

The Motion was adopted and the Bill was introduced.

THE A.P. MUTTAH, JATTU, HAMAL AND OTHER MANUAL WORKERS (REGULATION OF EMPLOYMENT AND WELFARE) BILL, 1976

Sri. T. Anjaiah :—Sir, I beg to move :

"That leave be granted to introdce the A.P. Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976".

Mr. Spearker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the A. P. Muttah Jattu,

Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976."

The Motion was adopted and the Bill was introduced:

The A.P. SHOPS AND ESTABLISHMENTS (AMENDMENT) BILL, 1976

Sri T. Anjaiah :—Sir, I beg to move:

"That leave be granted to introduce the A.P. Shops and Establishments (Amendment) Bill, 1976."

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is ·

"That leave be granted to introduce the A.P. Shops and Esjbalishhments (Amendment) Bill, 1976.

The Motion was adopted and the Bill was introduced,

THE HYDERABAD MUNICIPAL CORPORATIONS (AMENDMENT) AMENDING BILL, 1976.

Sri Ch. Venkata Rao:—Sir, On behalf of the Minister for Municipal Administration I beg to move:

That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1976.

Mr. Speaker:—Motion moved.

(Pause)

The question is :

That leave be granted to introdnce the Hyderabad Muncip Coiporations (Amendment) Amending Bill, 1976.

The Motion was adopted and the Bill was introduced.

THE A.P. MUNICIPALITIES (FIFTH AMENDMENT) BILL, 1976.

Sri Ch. Venkata Rao :—Sir, On behalf of the Minister for Municipal Administration, I beg to move:

"That leave be granted to introduce the A. P. Municipalities (Fifth Amendment) Bill, 1976.

Mr. Speaker:—Motion moved.

(Pause)

The question is :

That leave be granted to introduce A.P Municipalities (Fifth Amendment) Bill, 1976.

The Motion was adopted and the Bill was introduced,

## THE A.P. PUBLIC PREMISES (EVICTION OF UNAUTHORISED OCCUPANTS) AMENDMENT BILL, 1976

Sri Ch. Venkata Rao:—Sir, I beg to move:

That leave be granted to introduce the A.P. Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976.

Mr. Speaker:—Motion moved.

(Pause)

The question is:

That leave be granted to introduce the A.P. Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976.

The Motion was adopted and the Bill was introduced.

## ANNOUNCEMENT

re: Time fixed for the receipt of Amendment to the Bills.

I am to announce to the House that the amendments to the following 7 Bills will be received upto 7 p.m. today, the 16th November, 1976.

1. The A.P. General Sales Tax (Third Amendment) Bill,1976.
2. The A.P. Entertainments Tax (Second Amendment) Bill, 1976.
3. The A.P. Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976.
4. The A.P. Shops and Establishments (Amendment) Bill 1976
5. The Hyderabad Municipal Corporations (Amendment) Bills 1976.
6. The A.P. Municipalities (Fifth Amendment) Bill, 1976.
7. The A.P. Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976.

Sri C.V.K. Rao:—We will be sitting here upto 7 p.m. After 1.30 p.m. we will have to go for Lunch. we have to prepared for discussion on the Resolution on the Constitutional Amendment Bill. Where is the time for us to draft even the amendment? Therefore, I would request you to give us time till 8.30 a.m. tomorrow. Because atleast in the night, we can draft the amendment.

Mr. Speaker:—I will give time upto 8.00 a.m. tomorrow.

Sri C.V.K. Rao:—Thank you, Sir.

## GOVERNMENT RESOLUTION

Re: Ratification of the amendments to Constitution of India proposed to be made by the Constitution (Forty Fourth Amendment) Bill, 1976.

10-50 a.m. Sri J. Vengala Rao:— Sir, I beg to move:

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of the proviso to the Clause (2) of Art. 368 thereof, proposed to be made by the Constitution (Forty Fourth Amendment Bill, 1976, as passed by the two houses of Parliament, and the short title of which has been charged into "The Constitution (Forty Second Amendment) Act, 1976."

Mr. Speaker:— Resolution moved.

Shri J. Vengala Rao:— The Constitution (44th Amendment Bill, 1976 which is mainly based on the Swaran singh Committee recommendations and which was introduced in Lok Sabha on 1s) September 1976 has been passed by both the Houses of Parliament, The short tittle of the said Bill has been changed as Constitution (42 Amendment Act, 1976. It is now necessary for this House to adopt the resloution placed before the House the ratifying the amendments made by it to the Constitution of India.

I shall now discuss the most important amendments made by the Bill. The preamble of the Constitution has been amended to spell out expressly the high ideals of socialism, secularism and integrity of the nation. Similarly the directive principles have been expanded to place primary stress on the orderly socio-economic transformation. The new code of Fundamental duties has been included for ensuring that the basic freedoms of the Constitution are not abused by any action for impending the progress of the nation. The fundamental rights have been modified to empower Parliament to enact laws to prevent or prohibit anti-national activities or impose a anti-national organisations. What constitutes an anti-national activity has been defined clearly. Any individual or association that indulges in such activity would be liable to deterrent punishment.

The powers of the Supreme Court and the High Courts have been redefined and regulated. The Costitutional validity of various enactments made by Parliament can be now questioned only in the Supreme Court, while the constitutional validity of various enactments made by a State Legislature can be questioned only in the High Court. Where, however, a case involved the constitutional validity of both a Central and State Law. The Supreme Court alone will have jurisdiction to deal with it.

A new clause has been added to Articles 368 which empowers Parliament to amend the constitution to Clarify the principle beyond doubt that the Supreme Court cannot go into the rights of Parliament to amend any article or part of the Constitution. This amendment is intended to make it clear that Parliament is Supreme as far as it exercises its constituent power to amend the Constitution and the courts are there only to interpret the Cons itutional Law or the statutes made by Parliament and not to substitute themselves in the place of Parliament. While the High Courts will continue to have powers to e.force Fundamental Rights, their jurisdiction will be limited to cases involving substantial injury to citizens due to the constravention of the laws or failure of justice.

An enabiling provision is made authorising the President to proclaim an Emergency in a part of the country, with out necessarily making it applicable to the whole country as at present. Oppoıtunity has also been avail ed to make provision for parliamentary approval for the imposition or extension of President's rule in a State from the present six-month period to one year at a time. The relevant articles of the constitution have been amended to change the duration of the Lok Sabha and the state Legislative Assemblies from five to six years. In the case of the Upper Houses, however, no change has been made in their present six-year terms. In the context of the intensification of the Family Planing programme, the total number of seats in the Lok Sabha and the state Assemblies including those reserved for scheduled castes and Tribes have been from until the year 2001 to the number of seats as determined by the 1971 census.

The Centre has also assumed the powers to send armed forces or any other force of the Union for dealing with any grave situation of law and order in any State. Such force shall act in accordance with the directions of the Centre and not be subject to the control of the State Government. The Parliament is authorised to define the powers, functons and liabilities of such a force sent by the Centre to a State.

Provision has been made for the creation of All India Judicial Service by Parliament Law.

The entries or subjects relating to (1) Administration of Justice and Constitution and Organization of all Courts except the Supreme Court and High Courts (2) Education, (3) Weights and Measures (4) Forests and wild Animals and Birds have been transposed from

List II (State List) to List III (concurrent List) in the Seventh Schedule to the Constitution. The Subject Taxes on advertisments broadcast by Radio or Television has been excluded from entry 55 of List II (State List). A new entry relating to population Control and family planning has been inserted in List III (concurrent List).

The President is empowered, as a measure of abundant precation, to issue such orders as may be necessary, including any adoptation or modification of any proviso in the Constitution, which he coni, siders essential or expedient for removing the difficulties that might arise in giving effect to the amendments now made.

I now request that the Rosolution be passed.

శ్రీ వి. శ్రీకృష్ణ—: అధ్యక్షా, మన శాసనసభకు కానిస్టిట్యూషను అమెండుమెంటు పార్లమెంటులో పాసు అయిన తరువాత రాటిఫికేషనుకు గాని రిజక్షనుకు గాని స్కోప్ వుంది. యిక్కడ అమెండుమెంటు పెట్టడానికి చర్చించడానికి అవకాశం లేకపోబట్టి యిబ్బంది వుంది. యీ రాటిఫికేషనుచేసే సందర్భములో కమ్యూనిస్టు పార్టీగా మేము లోగడ నుండి అడుగుతూ వచ్చిన, యీ రోజు హృదయపూర్వకంగా బలపరచేవి ముఖ్యమైన సవరణలు వున్నవి. కొన్ని భాగాలు స్ట్రెంథన్ చేయవలసిన భాగాలు వున్నవి. ఔటరైట్‌గా రిజక్టు చేసేవి కొన్ని వున్నవి. కొన్ని మొత్తం మీద మన దేశములో రాజకీయంగా జరుగుతున్న ఘర్షణ సందర్భములో. మన దేశము ఏ వైపు నడిచి పోవాలనేదాని విషయములో చాలా తీవ్రమైనటువంటి సంఘర్షణ వివిధ రాజకీయ శక్తుల మధ్యన జరుగుతున్నప్పుడు, యిప్పుడు వచ్చినటువంటి అమెండుమెంటులో చాలా ముఖ్యమైన సవరణలు సరైన డైరక్షనులో వున్నవి. యీ దేశానికి అత్యవసరమని గమనించడం వల్ల ఆ సవరణలను పూర్తిగా బలపరుస్తున్నాం.

ఈ సవరణలు ప్రవేశపెట్టేప్పుడు శ్రీమతి ఇంధిరాగాంధి ఒక విషయం చెప్పింది. This is a vital subject for curing our political system and the evils to which it is subjected.'' దేశం కొన్ని అనర్థాలకు గురి అవుతున్నది, అందుచేత కొన్ని భాగాలను తొలగించాము. అందువల్ల మన పొలిటికల్ సిస్టంను స్ట్రెంగ్తెన్ చేసుకొనడానికి అవకాశం ఉండేట్లు చేసుకున్నాము. అవి ఉండాలి. వాటిని సంతృప్తికరంగా బలపరుస్తునాము. ఈ పోరాటం ఎంత కాలం నుంచి జరుగుతున్నది ఈ విషయం మనకందరికి తెలుసు, ఈ వేళ కొత్తది కాదు, 1969 లో మన దేశంలో ఒక విధమైన ఘర్షణ జరిగి తరువాత అనుసరించి ఉన్న మార్గాల మీద చర్చ జరుగుతున్నది. ఘర్షణలు పడుతున్నాము, ఎలక్షన్సులో నిలబడుతున్నాము. బయట ఉద్యమాలు జరుగుతున్నాయి. సుప్రింకోర్టులో ఘర్షణలు జరుగుతున్నాయి. ఈఘర్షణలు ఏ ఏ సమస్యల మీద

ఎప్పుడెప్పుడు జరుగుతున్నాయో, ఎవరెవరు ఏ ఏ వైఖరి తీసుకుంటున్నారో అందరికీ స్పష్టమైనదే. ఇది కొత్తది ఏమీ కాదు. ఆ పోరాటాలు అనేక సందర్భాలలో, అనేక రూపాలలో వ్యక్తం అవుతున్నాయి. అనేక నిర్ణయాలు జరుగుతున్నాయి. రాజ్యాగం ఒక ముఖ్యమైనటువంటి సవరణతో ఒక దశకు వచ్చిందని మరచిపోకూడదు. ఇది ఎవరికి దాపరికం కాదు, ఎవరికి తెలియని విషయం కాదు. అమాయకులం కాదు. అందరం భాగస్థులమే. ఎవరు ఏమి చేస్తున్నారో ఎవరెవరు ఎక్కడున్నారో అందరికి తెలిసిందే. 1950లో భారత దేశ రాజ్యాంగం పాస్ అయినప్పుడు ఆ పాస్ అయినటువంటి రాజ్యాంగం సోషలిస్టు రాజ్యాంగం అని కమ్యూనిస్టు పార్టీ అంగీకరించలేదు. ఇప్పుడూ అంగీకరించదు. ఈ సవరణలు వచ్చినతరువాత కూడ సోషలిస్టు అని అంగీకరించము. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు వ్యతిరేకంగా వున్నటువంటి భాగాలను తొలగించమని కమ్యూనిస్టు పార్టీ చెప్పింది. ఈ రోజున బేసిక్ ఛేంజెస్ వచ్చాయి. స్వాతంత్ర్యం రావడం తోనే డైరక్టివ్ ప్రిన్సిపుల్సుకు వాగ్దానాలు చేసి చిరకాలంగా స్వాతంత్రిం ఉండేట్లు చూస్తామని చెప్పాము. రాజ్యాంగ పరిషత్తులో బాగా చదువుకున్నవారికి, ఆస్తి వుండి పన్ను కట్టేవారికి వాయిస్ కలుగజేసారు. నూటికి 87 మందికి ఆ రాజ్యాంగ పరిషత్తులో వాయిస్ లేకుండా చేసారు. అందులో ప్రిన్సెస్ ఉన్నారు. పెట్టుబడిదారీ వర్గం ఉంది. గుత్త సంస్థలు ఉన్నాయి. బ్రిటిష్ వారి హయాములో వారికి పనిచేసిన రాజకీయ శక్తులు ఉన్నాయి. ఈ ఘర్షణల సారాంశంగా ఒక కాంప్రమైజ్ ఫారమ్యులాగ వచ్చినటువంటి రాజ్యాంగాన్ని మనం డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌ను ఆధారంచేసుకొని అది ఆచరణలోకి తేవడానికి ఎక్కడెక్కడ ఏ సవరణలు అవసరమో ఆలోచించి ఇప్పటికి 43 సవరణలు తీసుకొని రావడం జరిగింది. ఈ వేళ 44 వ సవరణకు వచ్చాము. ఇది మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఉన్న రాజ్యాంగాన్ని వెనుకకు పెట్టించాలని, స్వార్థపర వర్గాలకు ఇంకా దానిలో హక్కులు పొందుపరచాలని ప్రియత్నం చేస్తున్నాయి. మన ప్రజాతంత్ర వ్యవస్థ పార్లమెంటరీ వ్యవస్థ ఈ మేరకు కాకుండా, దానిని పటిష్టం చేయడం కాకుండా మరొక రూపంలో వెనుకకు లాక్కొనివెళ్ళాలనే వర్గాలుచాలా బలిష్టంగా ప్రియత్నం చేస్తూ వున్నాయి. పార్లమెంటు చర్చలలో కూడా ప్రియత్నం చేసాయి. ఏమైనా చర్యలు తీసుకుంటే సుప్రీంకోర్టులో దావాలు వేసి పార్లమెంటు చట్టాలు వెనుకకు కొట్టడం మొదలు పెట్టాయి. దేశంలో కొన్ని ఉద్యమాలు తీసుకొనివచ్చి ఆ మార్గంలో వెనుకకు మళ్ళించాలనేప్రియత్నాలు ఒక ప్రక్కన జరుగుతున్నాయి. రెండవ ప్రక్కన ప్రజాతంత్ర శక్తులే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, మన ఆర్థికవ్యవస్థను వెనుకకు కొట్టాలనే వర్గాల మధ్య ఘర్షణలు జరుగుతూ వస్తున్నాయనేది మనం మరచిపోకూడదు. ఈ రాజ్యాంగ వ్యవస్థను వామపక్షం వైపు లాక్కొని వెళ్ళాలనే ప్రియత్నం చేసేటటువంటి వర్గాలు కూడా ఉన్నాయి. ఈ రోజున ఈ ఘర్షణకు ఒక తుది

రూపం వచ్చింది. ఇటీవల చాలా ప్రమాదకరమైన కొన్ని పోకళ్ళు మనకు కనిపించాయి. మౌళికమైనటువంటి ప్రజా సమస్యలన్నింటిని వదిలిపెట్టి ఇప్పుడు ఏమి వాగన చేస్తున్నారంటే ప్రజా వెర్డిక్ట ఎందుకు తీసుకోకూడదని అంటున్నారు. జన సమూహంలో చర్చలు ఎందుకు పెట్టకూడదనే వాదన ఒకటి తీసుకొని వస్తున్నారు. వాస్తవంగా అధికార పార్టికి ఒక బాధ్యత ఉంది. 1971 వ సంత్సరంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంలో ప్రజల ముందు ముఖ్యంగా 2, 3 విషయాలు పెట్టారు. ఆనాడు బ్యాంకులను జాతీయకరణ చేయడానికి వెర్డిక్టు ఇమ్మని రాజభరణాలు రద్దు చేసాము వెర్డిక్టు ఇమ్మని, భూసంస్కరణల చట్టాలు పెట్టబోతే వెర్డిక్టు ఇమ్మని, రాజ్యాంగానికి సవరణలు తీసుకొని రాభోతున్నాము—ఆసవరణలకు వెర్డిక్టు ఇమ్మని అంటే పీపుల్ అనాడు ఒక మాండేటరీ ఈవేళ అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీక ఇచ్చారు, అసలు అది 5 సంవత్సరాలు అలస్యం చేయడమే ఒక తప్పు, ఇది వరకే వచ్చి ఉండవలసింది, ఆ మాండేటరీ ఇదివరకే తీసుకొని ఉన్నారు. ఈ రోజుకు అది ఒక స్థితికి వచ్చిందని మనం గుర్తు ఉంచుకోవాలి, ఒకసారి ఎన్నికల ప్రణాళికలను తిరగవేయండి, అందులో ఉన్నటువంటి విషయాలను చూడండి, కాంగ్రెస్‌కు ప్రత్యర్థిగా పోటి చేసినటువంటి పార్టీలను తీసుకోండి. రాజ్యాంగంలో వున్నటువంటి ఫండమెంటల్ రైట్సును మార్చ కూడదు, ఆస్థి హక్కును మార్చకూడదనే వైఖరిని ఆ పార్టీలు తీసుకున్నాయి, 1971 లో బేసిక్‌గా ఫండమెంటల్ ఛేంజెస్ తీసుకొని రావడానికి వెర్డిక్టు ఇమ్మని పీపుల్ దగ్గరకు వెళ్ళి తీసుకోవడం జరిగింది, అందుచేత మళ్లీ వెర్డిక్టుతీసుకోవడమనేది సంకుచితమైనటువంటివాదన,అటువంటిదిపెట్టకూడదని మనవి చేస్తున్నాను, దానిని విరమించుకోవడం మంచిదని మనవిచేస్తున్నాను, అసలు మా ఉద్దేశంలో ఎన్నికలు పోస్ట్‌పోన్ అయి ఉండవలసింది కాదు, పార్లమెంటు ఈ సవరణలను అమోదించి వీటి లక్ష్యాలు ఏమిటో ప్రజలముందుకు వెళ్ళి చెప్పి ఉంటే ఇంకా ప్రజలను సమీకరించడానికి ఉపయోగపడేది, అలాగ చేస్తారని అనుకున్నాము, చేస్తే బాగుండేది, ఈ సమస్యమీద వెర్డిక్టు తీసుకునే దానికి ప్రయత్నం చేసేవారం, ఎందుకు వాయిదా వేసారో తెలియదు, ఈవేళ కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీ అనేపేరు తీసుకొనివచ్చి వెడుతున్నారు, దానివల్ల వాస్తవంగా ఇంతకన్న ఎక్కువ జరిగేది ఏమీ లేదు, ఈవేళ రావలసినటువంటి మార్పులు ఎట్లాగ వాయిదా వేయాలో, ఎన్ని రూపాలు చేయాలో అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తూ వచ్చారు, ఒక సంవత్సరం క్రితం పార్లమెంటు సమావేశం జరుగుతూ ఉండగా బాధ్యత కలిగినటు వంటి వర్గాలనుంచి ఒక రహస్య సర్క్యులర్ వచ్చింది, ఆనాడు పార్లమెంటులో 90 మంది ఎవరైతే సంతకాలు చేసి ప్రయత్నం చేస్తూ వచ్చారో ఆ 90 మందిలో కొంతమంది ఒక సర్క్యులర్ డ్రాఫ్ట్ తయారు చేసి మన భారత దేశంయొక్క రాజ్యాంగం గురించి చర్చించమని పార్లమెంటు మెంబర్ళ ఇళ్లలోకి వేసారు. ఫ్రెంచి దేశంలాగ ఒక ప్రెసిడెన్షియల్

పార్లమెంటు వచ్చేటటువంటి ఒక రాజ్యాంగం కావాలి మరియు పార్లమెంటరీ 11.10 a.m.
వ్యవస్థ వద్దు అని డ్రాఫ్ట్ తయారు చేసి పంచి పెట్టారు, కమ్యూనిస్టు పార్టీ కార్య
వర్గం వెంటనే సమావేశమై తీర్మానం చేసి ఖండించిన తరువాత దానిని గప్ చిప్ గా
విత్ డ్రా చేసుకున్నారు, మళ్లీ ఈ రోజున లాయర్సుతో చర్చలు జరిగాయి,
మళ్లీ ఈ రోజుల కొంతమంది ప్రెసిడెన్షియల్ ఫారం ఆఫ్ గవర్నమెంటును
తీసుకొని రావడానికి ఫండమెంటల్ చేంజెస్ కావాలని, పార్లమెంటరీ సిస్టం
ఆఫ్ గవర్నమెంటు వద్దనే పద్ధతితో కాన్‌స్టిట్యుయంట్ అసెంబ్లీ కావాలని
అంటున్నారని కాంగ్రెస్ వారికి హెచ్చరిక చేస్తున్నాను, రాజ్యాంగ సవరణ
కావాలని ఏ.ఐ.సి.సి. సమావేశంలో తీర్మానం చేసింది, ఎ.ఐ.సి.సి. వర్కింగ్
కమిటీని వేసింది అనేక వాదనలను తీసుకొని, వాదోపవాదాలు విని కమిటీ చర్చించి
రిపోర్టు సబ్‌మిట్ చేసింది, ఆ రిపోర్టుమీద లా డిపార్టుమెంటు ఒక బిల్ తయారు
చేసింది, ఆ బిల్లు తిరిగి పార్లమెంటులో చర్చకు వచ్చింది, కాంగ్రెస్ పార్లమెంటరీ
సమావేశం జరిగింది, వర్కింగ్ కమిటీసమావేశం జరిగింది. క్యాబినెట్ మీటింగ్
అయింది, సర్క్యులేట్ అయిన తరువాత ఎవరికి తెలియకుండా మొత్తం 4 రాష్ట్రా
లలో తీర్మానాలు చేయించి దీనిని తిరగదోడడానికి ప్రయత్నం చేసారు, మొత్తం
ఎ.ఐ.సి.సి కాదని, సెంట్రల్ క్యాబినెట్‌ను కాదని, చివరకు వర్కింగు కమిటీని
కాదని 4 రాష్ట్రాలలో కుట్ర ఎలాగ జరిగిందో గమనించాలని మనవి చేస్తున్నాను
ఇవాళతో పోదు, ఈ కుట్రలు జరుగుతాయి, దీని వెనక చాల శక్తులు
వున్నాయి, దీనిలో పార్లమెంటు సభ్యులు ఉన్నారు, కొంతమంది కేంద్ర మంత్రులు
ఉన్నారు, బైట ఉన్న వర్గాలు దీనికి ప్రేరణ చేస్తున్నవి, జాగ్రత్తగా
దానిని గుర్తు పెట్టుకోడానికి ఉదహరణగా మనవి చేస్తున్నాను, ఇవ్వాళ ఎటాక్
అంతా పార్లమెంటరీ సిస్టిమ్ ఆఫ్ గవర్నమెంట్ మీద, ప్రెసిడెంట్ సిస్టమ్
రావాలి అని, పార్లమెంటులో ప్రయోజన ఓటింగ్‌లోకి రహస్య బాలెట్ లేదు,
ఫ్రెంచి కాన్‌స్టిట్యూషన్ లాగా ప్రెసిడెంట్‌ను పెట్టి, ప్రెసిడెంట్ సర్వాధికా
రాలు చేసేటటువంటి చర్యకు వస్తూ ఉంటే దానిని బలపరచే వారు యివ్వాళ
డెమొక్రసీ అని కేకలు వేయడం పొరపాటు, మేము అంటే అర్థం వున్నది గాని
దానిని బలపరచడానికి దానికి ఊతం యిచ్చేవారు, దీని వెనక సిద్ధాంత రీత్యా
ఆ వాదన చేసే వారు, నైతికంగా బలం యిచ్చే వారు, ఆ పార్టీలో ఆ వ్యక్తులు
వచ్చి యివ్వాళ డెమొక్రసీ లేదని కేకలు వేసే వాళ్లు తీసుకుపోయే డెమొక్రసీ
ఎక్కడికి అంటే ప్రెసిడెన్షియల్ గవర్నమెంట్‌కు, దేశానికి ఒక మిలిటరీ రాజ్యా
గాన్ని, నియంతృత్వాన్ని తీసుకురావడం తప్పితే మరొకటి కాదు, పార్లమెంట్‌ను
రద్దు చేసి, మీరు మేము అంగరము ఇంటికి వెళ్లి ప్రెసిడెంట్ గారికి అప్పజెప్పి కాళ్లు
చేతులు చల్ల బడే పరిస్థితి తీసుకువస్తున్నారని మాత్రం గుర్తు పెట్టుకోమని మనవి
చేస్తున్నాను, ఒక కుట్ర నాలుగు రాష్ట్రాలలో జరిగింది చివరకు పార్లమెంట్‌లో
ఉన్న అభ్యుదయ కాముకులు అనేకమంది పార్లమెంటరీ సిస్టమ్ కాపాడాలనే వారు

కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ కావాలనే వారు ఎసర్ట్ చేసుకొని నిలబడి క్యాబినెట్ మీట్ అయి పార్లమెంటులో పాస్ కావాలని నిర్ణయం చేసే వరకు కూడ చాల ప్రమాదకరమైన పరిస్థితులు దేశంలో ఉన్నాయని గుర్తు పెట్టుకోండి. ఇవన్నీ చేసినది ఎవరు? మీరు ఎవరికి తెలియని వ్యక్తి కాదు, తెలియని మనుష్యులు కాదు, ఒకప్పుడు నెహ్రూ ఫోరమ్ సోషలిస్ట్ ఫోరమ్ పెట్టి రెండు రద్దు చేశారు, మళ్లీ నెహ్రూ ఫోరమ్ అని 90 మంది మళ్లీ కూర్చుని బైట వాళ్లతో డీల్స్ పెట్టుకొని దేశానికి ఉపయోగమైనటువంటి చర్యలు చేస్తూ ఉంటే కళ్లు తెరచి మళ్లీ సోషలిస్టు ఫోరం అని బైట పెడుతున్నారు, అలాంటి ఐడియలాజికల్ స్ట్రగల్ జరుగుతూ ఉన్నప్పుడు వాటిని జరగనివ్వకుండా అపినప్పుడు, ఆ వోటర్‌లలో ఉన్నటువంటి ఆ కుదురు కుదురగా యున్నదని, గూడు గూడుగా యున్నదని ఎప్పుడైనా సరే బెట వాడితో ఏకమై యిట్లాంటి చర్యలకు తయ్యారు అవుతుంది, కాంగ్రెస్‌లో ఉన్న అభ్యుదయకాముకులైన వారు మార్పులు కోరే వారు ప్రజాతంత్రయుతంగా ముందుకుపోవాలనేవారు దేశంలో సామాన్య ప్రజానీకాన్ని అభివృద్ధి పరచాలనే వారు గుత్త సంస్థలకు, భూస్వామ్య వర్గానికి వ్యతిరేకంగా నిలబడేవారంతా ముఖ్యంగా దీనిని మనస్సులో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్ర శాసనసభకు ఒకందుకు అభినందనలు తెలుపుతున్నాను. శాసనసభ పార్టీ, కాంగ్రెస్ కమిటి సమావేశమై జాయింట్ సమావేశంలో సుప్రిమెసి ఆఫ్ ది పార్లమెంట్ ఓవర్ జుడిషియరి అనే దానిని ఎసర్ట్ చేసుకుంటూ మన శాసనసభ తీర్మానం చేసి చాలా మంచి పని చేసినది. ఎలక్షన్స్ వాయిదా పెట్టారు. నేను దానిని ఖండించాను. అది ఎందుకు పెట్టారో పానకంలో పుడకలాగా నాకు తెలియదు, ఈ రోజున ఈ సవరణలు వచ్చినవి. నేను ముఖ్యంగా బలపరచే సవరణ ప్రియాంబిల్, ప్రియాంబిల్‌లో రెండు మాటలు క్రొత్తగా చేర్చారు. దానికి సిగ్నిఫికెన్స్ యున్నది. ఇదివరకు సావరిన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్. ఇవ్వాళ సోషలిస్ట్ అండ్ సెక్యులర్ అనే రెండు మాటలు చేర్చారు. ఇదివరకు డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో సోషలిస్ట్ అని వాడాము. ఎందుకు పెట్టవలసి వచ్చినది అంటే గోఖలే పార్లమెంట్‌లో ఒక ఎక్స్‌ప్లనేషన్ యిచ్చారు. When we interpret the Constitution, its letter, its provision (the preamble becomes) the most fundamental part of the Constitutional structure which gives direction to the whole Constitution, a direction to all that we do by law or otherwise. Therefore, the objective which we had always in view, namely, socialism, which we have tried to implement, will be more and more implemented and will be more accurately and correctly reflected in a basic part of our Constitution, namely, the Preamble.

(Mr. Deputy Speaker in the Chair.)

ప్రయి మినిస్టర్ గారు మధ్యలో యింటర్‌వీన్ అయి యింకో విషయంచెప్పినది,

The founding fathers of the Constitution had intended Indian society to be secular and socialist. These are not new definitions. They have guided our laws all these years.. All we are doing now is to incorporate them in the Constitution itself for they rightly deserve to be mentioned there. The specific mention of this fact in the preamble will provide the frame of reference to all, to our people, to the Government to the judiciary and to the world." ప్రియాంబిల్‌లో సోషలిజం పెట్టాము. చాల పవిత్రమైన లక్ష్యాన్ని పెటాము, సోషలిస్ట్ సిద్ధాంతాన్ని సోషలిస్ట్ విధానాన్ని అనుసరిస్తాము అని ప్రియాంబిల్‌లో పెట్టి కాన్‌స్టిట్యూషన్‌లో పెట్టి పార్లమెంట్‌లో పాస్ చేసుకొన్న తరువాత నాకు ఐడియాలిజీస్ లేవు, నాకు సిద్ధాంతం లేదు' సోషలిజం అనే మాట ఎరగను అని చెప్పే మనిషి ముఖ్యమంత్రిలతో సహా బైటికి వచ్చి ఉంటే ఒక వర్గానికే కాదు, దేశానికే నష్టం అని, ప్రియాంబిల్‌లో పెట్టిన సోషలిజానికి మీరు చేసే చర్యలు యిట్లాంటివి అని అర్థం చేసుకోమని చెపుతున్నాను. సోషలిజం అనే మాట ఉచ్చరించడానికి ఒప్పని వారు కొంతమంది ఉన్నారు. మంత్రిలలో ఉన్నారు, పార్లమెంట్‌లో ఉన్నారు. రాష్ట్రిలలో ఉన్నారు. అనేకమంది ఉన్నారు, నిర్వచనం తెలియని వారు ఉన్నారు, ఈ సోషలిజం అనే మాట వచ్చిన తరువాత ఒళ్ళు గగుర్పొడిచిన వారు ఉన్నారు, పైకి చెయ్యి ఎత్తుతూ లోపల తూట్లు పొడవడానికి ప్రయత్నించే వారు ఉన్నారు. ఆనెస్‌గా సోషలిజం అనే మాటను నమ్మి. దానిని విశ్వసించి ప్రైమ్ మినిస్టర్ ఎక్స్‌ప్లయిన్ చేసిన ఉద్దేశం ప్రకారం దీని కమిట్‌మెంతో ఉన్న వారిని చూజ్ చేసుకోకపోతే అలాంటి దానికి అనుగుణ్యంగా కలెక్టివ్‌గా ఫంక్షన్ చేసేటటువంటిది లేకపోతే తూట్లు పొడిస్తే చాల చాల చిక్కు. పేదవాడు సేద్యం చేసే భూములు వేలం వేసి ధనికులకు కట్టబెట్టేవాడు, వేలం వేసి కొనుక్కొనే వాడికి కట్టబెట్టేవాడు సోషలిజం అంటె ఏట్లా? లోన్స్ యివ్వాలంటే క్రింద కోఆపరేటివ్ సొసైటీస్‌లో చిన్న చిన్న వర్గాలను వదలి పెట్టి పైవాడికి కట్టబెట్టి క్రింది వారి నోట్లో మట్టి కొట్టే వాడు ఉంటే సోషలిజం అంటే ఎట్లా? ఇవ్వాళ భారతదేశంలో సోషలిజం అని గాని, ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ అని గాని సామ్రాజ్య వ్యవస్థ అని గాని గుత్త సంస్థలు అని గాని ఒక మాట ఎత్తుకోకుండా చివరికి పెళ్ళి కాని వారికి ఫామిలి ప్లానింగ్ ఆపరేషన్ చేయించే వారు ఉన్నారు. అనంతపురం జిల్లాలో నీళ్ళు లేక ఎండి ఎడారిగా పడి వుంటే బండ్ల మీద చెట్లు వేసుకు పోయి 10 దండలు వేసుకొని మొక్కలు నాటి వచ్చే వారు. బేసిక్ యిస్యూస్, భూసమస్యలు మొదలైన కావలసిన అనేక సమస్యలు వదలి పెట్టి ఈ రకంగా సిద్ధాంతాలు పెట్టి ప్రక్కదారులు పట్టించే వ్యవస్థ తప్పు. ప్రైమ్ మినిస్టర్ చెప్పినట్లుగా ప్రజలు, అందరు కట్టుబడి ఉండాలి. భాధ్యులం కావాలి. దానిని అమలు పరచేవిధానానికి పోవాలి. అది చేస్తారని విశ్వసిస్తున్నాను.

రాజ్యాంగంలో పెట్టిన ఉద్దేశం గమనించండి. ఆ రకంగా చేయమని చెప్పదలచు

కోన్నాను. కాని అలాంటిది జరగడం లేదు. మీరు పెట్టినప్పుడు మమ్మల్ని ఆమోదించమని అడిగినప్పుడు మేము ఆమోదించనప్పుడు, మీరు ఆమోదించినప్పుడు దీనిని సీరియస్‌గా తీసుకోండి. వ్యతిరేక పోకడలు తల ఎత్తుతున్నాయి. దీనికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. నాకు సోషలిజం అంటే పడదు. నాకు సిద్ధాంతాలు లేవు. ఇజం లేదు. ఏ యిజం లేకపోతే సోషలిజం కొరకు ఎందుకు పెట్టారు? ఈ రాజ్యాంగం ఎందుకు పాస్ అయింది? నాకు తెలియనది. ఈ రాజ్యాంగంలో వచ్చిన మార్పులు బలపరచమని ఆల్ యిండియా యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో రిజల్యూషన్ పెడితే దానిని జబర్‌దస్తీగా త్రోసి పుచ్చారు. అలాంటివారిని పైకి రానిచ్చి దేశంలో సోషలిజాన్ని అమలు పరుస్తాము అనుకుంటే చాల పొరపాటు, అని మాత్రం గుర్తు పెట్టుకోమని మనవి చేస్తున్నాను. దీనికి కాస్త విజిలెంట్‌గా ఎలార్ట్ ఉండాలని చెపుతున్నాను. సెక్యులరిజం అనే దానిని ఎసర్ట్ చేసుకొని చెపుతున్నాను. రాజ్యాంగంలో మనం అనేక పనులు చేస్తున్నాము. తెలుగు మహాసభలు జరిగితే వేద పఠనం చేస్తాము. ప్రాజెక్టు ఓపన్ చేస్తే తిరుపతి వెంకటేశ్వరుని పూజ చేస్తాను. సెక్యులరిజం అంటే మతాలకు స్వేచ్ఛ యున్నది. చేసుకోవచ్చు. ప్రభుత్వ పక్షంగా, ప్రభుత్వం మాత్రం యిట్లాంటిది ప్రోత్సహించకూడదు, మతానికీ పక్ష పాతం చూపించే పనులు చేయకూడదు, మన దేశం యొక్క నేషనల్ యింటిగ్రిటి కాపాడా లంటే దేశ ప్రజలందరిని సమైక్యపరచాలంటే ఇలాంటివన్ని ఎక్కడా జరుగ కుండా చాల కాన్‌షస్‌గా గవర్నమెంట్ ఎక్కడా పక్షపాతం చూపించ కుండా వ్యవహరించాలి. దానికి జాగ్రత్తగా ఉండాలి అని చెబుతున్నాను. సెక్యులరిజం పెడుతున్నాము అంటే దానికి సిగ్నిఫికెన్స్ యున్నది. మన అందరికి బాధ్యత యున్నదనిగుర్తు పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. రాజ్యాంగంలోవచ్చిన సవరణలలో ఏసర్ట్ చేసి చెప్పనిది సుప్రీం కోర్టు కంటే సూప్రిమసి పార్లమెంట్‌ది. ఫండమెంటల్ రైట్స్ కంటే ఓవర్ రైడింగ్ తాహాతు దేనికి ఉన్నది. అంటే డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు వున్నది అని చెప్పారు. డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు ఆటంకం వచ్చేది ఏది యున్నప్పటికీ దానిని లక్ష్యం చేయనక్కరలేదు. తోసి వేయవచ్చునని ఏసర్ట్ చేసుకున్నారు. సూప్రిమసి ఆఫ్ ది పార్లమెంట్ ఓవర్ జుడిషియరి అని తీసుకోగలి గారు. కాన్‌స్టిట్యూషన్‌ను అమెండ్ చేస్తూ పార్లమెంట్ సూప్రీంకోర్ట్ క్వశ్చన్ చేయకూడదని అన్నారు. ఈ సూప్రిమెసిని ఏస్టాబ్లిష్ చేసుకోవడం మాత్రం చాల కరెక్ట్. పుట్టిన బిడ్డ ఒక్కొక్క అడుగు వేసి నడక నేర్చుకొన్నట్లుగా ఎందుకు చేస్తు న్నారో నాకు తెలియదు గాని ఒక ఇరుకులో పడి బాధపడి మార్చలేక మార్చలేక మారుస్తూ, బాధతో మార్చుకుంటూ వస్తున్నాము. ప్రెసిడెన్సియల్ పవర్ సుప్రీమా, లేక ప్రైమ్ మినిష్టరా, లేక ప్రైమ్ మినిష్టర్ అడ్వయిజ్‌తో ప్రెసిడెంట్ వ్యవహరించాలా. ప్రెసిడెంట్‌ను త్రోసి వేసి చేయవచ్చు గదా అని మనకు ఒక సారి టెస్ట్ వచ్చినది. అది ఒక సారి ఎసర్ట్ చేసుకోవలసి వచ్చినది. సివిల్ అడ్మినిస్ట్రేషన్

సుప్రీమా, మిలిటరి అడ్మినిస్ట్రేషన్ సుప్రీమా ఇన్ ది టైమ్ ఆఫ్ క్రైసిస్ మిలిటరికి వదలి వేయాలని చర్చకు వచ్చినది. దానిని కాదన్నాము. సివిల్ అడ్మినిస్ట్రేషన్ పార్లమెంట్ మేరకు దానికి అనుబంధించి ఉండాలని చెబుతూ వచ్చాము. ఇవన్ని మనము ఒకసారి ఎసర్ట్ చేసుకొని ఒక ఎలక్టెడ్ బాడీ, పార్లమెంట్ సూప్రిమెసీ ఎస్టాబ్లిష్ చేసుకోవడం చాల సరైనది. దానిని బలపరచి ముందుకు పోవాలని కమ్యూనిస్టు పార్టీ వాటిని బలపరచిన విషయాలు ఉన్నాయి. అయితే ఈ డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ను యింకా స్ట్రిన్‌దెన్ చేసి ఉండాల్సింది. ఇప్పుడున్నవి చాలవు. రైట్ టు వర్క్ అనేది ఫండమెంటల్ రైట్‌గా ఎక్కడా లేదు. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో పెట్టి అదే సుప్రీం అన్నాము గాని యింతవరకు దానిని ఎసర్ట్ చేయలేదు. ప్రపంచంలో ఏ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం అయ్యే ప్రతి కాన్‌స్టిట్యూషన్‌లో రైట్ టు వర్క్ అనేది ఫండమెంటల్ రైట్‌గా ఉండి పని యివ్వడం గవర్నమెంట్ యొక్క రెస్పాన్సిబిలిటీ, స్టేట్ రెస్పాన్సిబిలిటిగా పెట్టినటువంటువి వున్నాయి. అది ఇంతవరకు యిందులో చేర్చలేదు. సోషలిజం అంటే అందరం అన్ని రకాలుగా చెబుతున్నాము. దానికి వ్యాఖ్యానాలు చేస్తున్నాము. చివరికి దానిని డైల్యూట్ చేస్తున్నారు. రైట్ టు ప్రాపర్టీ రికగ్నైజ్ చేసి ఫండమెంటల్ రైట్స్‌లో పెట్టిన తర్వాత సోషలిస్టు వ్యవస్థ నిర్మిస్తాము అంటే చాలా పొరపాటు. దానిని తీసివేయాలి, ప్రియాంబుల్‌ను, ఫండమెంటల్ రైట్స్‌లోనూ స్ట్రెంథన్ చేయాలి, కంట్రీ ఎకానమీని చేతిలో పెట్టుకొని తారుమారుచేసేటటువంటి మోనోపలీ కన్‌సరెన్స్‌ను, ప్రజలకు ఎసెంషియల్ కమాడిటీస్‌ను ప్రొడ్యూస్‌చేసేఇండస్ట్రీస్‌ను నేషనల్ చేయడం స్టేట్ బాధ్యతని దానిలో పెట్టాలి. మనం ఇక్కడ ఏకగ్రీవంగా తీర్మాణం పాస్ చేసాం. ఇంది క్రెడిట్ ఆఫ్ అవర్ ఆంధ్ర లెజిస్లేచర్ ముందుగానే ఒక తీర్మానాన్ని పాస్ చేసాం. షుగర్ మిల్స్, సిమెంటు ఫ్యాక్టరీస్ టెక్స్‌టైల్స్ మిల్స్, జ్యూట్‌మిల్స్ హోల్‌సెల్ ట్రేడ్ ఇన్ ఫుడ్ గ్రెయిన్స్ వీటిని నేషనలైజ్ చేయాలని మన శాసన సభలో ఏకగ్రీవంగా తీర్మానం అయింది. సెంట్రల్ గవర్నమెంటు 1971 కూడా ఎలక్షన్స్‌లో తన పాలిసిగా అనౌన్స్ చేసింది. అవేమీ చేయకుండా ఇప్పుడు పార్లమెంటు ఎలెక్షన్స్‌కు పోవాలంటే వాళ్ల కాళ్లూ చేతులు వణుకుతూవుంటే ఎట్లా? 1971తో చెప్పిన వాగ్దానాన్ని ఈ రోజుకూ చేయకుండా మీరు కొన్ని శక్తులకు లొంగి మళ్లీ ఎలెక్షన్స్ వస్తాయి. డబ్బులు కావాలి అనే ఆ భ్రాంతి కొద్దీ అప్పటినుంచి యిప్పటివరకూ పాసైన తీర్మానాలు అమలుపర్చకుండ సోషలిస్టు వ్యవస్థ నిర్మిస్తాము అంటే పొరపాటు. కానిస్టిట్యూషన్‌లో పొందుపరచినంత మాత్రాన ఇది సోషలిస్టు కానిస్టిట్యూషన్ అవుతుందని అనుకోరాదు, ఇది లిబరల్ డెమోక్రాటిక్ కాంస్టిట్యూషన్ వచ్చు కాని బేసిక్ స్ట్రక్చర్ మార్చేటటు వంటి కాన్‌స్టిట్యూషన్ కాదు. ఇంకా పెట్టుబడిదారి వ్యవస్థ ఫ్రేము వర్కులోనే నడుస్తున్నదని చెబుతున్నాను. మొట్టమొదట ఈ మార్పు ప్రియాంబుల్‌లో తీసుకురావాలి. లేకపోతే ఫండమెంటల్ రైట్స్ లో మార్చాలి. రైట్ టు ప్రాపర్టీ తీసివేయడం, రైట్ టు వర్క్ యివ్వడం — ఈ రకంగా

ఇండస్ట్రీస్ అన్నీ నేషనలైజ్ చేయడం, గుత్త సంస్థలను నేషనలైజ్ చేయడం, అలాగే ఫారిన్ కన్‌సర్న్సులో కూడా చేయడం జరగాలి. మన దేశంలో వుండే సహజ వనర్ల మీద మనకే పెత్తనం వుండాలి. ఏ విదేశీ సంస్థ అయినా సరే. మన యిష్టం వచ్చినప్పుడు తీసుకోవడానికి అవకాశం వుండి తీసుకోవాలనేది రాజ్యాంగంలో పొందుపరచి పెట్టినప్పుడే ఇది సాధ్యం అవుతుందనేది గమనించాలి. ఎర్నింగ్ ఇన్‌కమ్ వేజ్ డిస్పారిటీ, 1:500 రేషియోలో వున్నవి. మనదేశంలో ఈ డిస్పారిటీస్ యింకా పెరుగుతున్నాయని అందరూ అంగీకరిస్తారు. అధికార పార్టీలోనివారు కూడా వొప్పుకుంటారు. డిస్పారిటీస్ పెరగడంకూడా సోషలిజమేనా? వర్కర్స్‌కు బోనస్ తీసివేసి, మోనోపలిస్టుసుకు కన్‌సెషన్స్ యివ్వడంకూడా సోషలిజమేనా? ల్యాండ్ రిఫారమ్స్ సెటిల్‌మెంట్స్‌లో జడ్జెస్ తీర్పులు యిస్తూ వుంటే అలాంటి జుడిషియరీని అట్టేపెట్టుకోవడంకూడా సోషలిజమేనా? మన దేశంలో యిలాంటివన్నీ పైకి చెప్పినప్పటికీ ఎందుకు జరగడంలేదంటే జరపవలసిన వారు దీనికి కమిటైనవారు అక్కడ లేకపోవడమనేది దృష్టిలో పెట్టుకొని ఆ రకమైన మార్పులు చేయాలి. టిల్లర్స్ మస్టు బికం ది ఓనర్స్ ఆఫ్ ది లాండ్. పని చేసిన వారికే భృతివుంటుంది. ఎంతపని చేస్తే అంత భృతి వుంటుందని పెట్టకపోతే వర్క్ చేయడానికి, ఆ వర్కుకు తగిన ప్రతిఫలం రావడానికి వీలుండదు. వర్కర్స్ కంట్రోల్ వోనర్ ది ఇండస్ట్రీస్—ఇవన్నీ తీసుకురాకపోతే సోషలిజానికి బారెడు ఎడంగా వుంటాము. ఇవన్నీ చేయాలి. లెజిస్లేచర్ పార్టీలో, కాంగ్రెసు పార్టీలో మొత్తం వీటన్నిటిని చర్చించి రాజ్యాంగంలో పెట్టే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. దీనిలో చాలా ప్రమాదకరమైనవికూడా వున్నాయి. ఎ స్క్వేర్ వెగ్ యిన్ ఎరౌండ్ హోల్. సోషలిజానికి తగనటువంటి నిర్వచనం. ఆ స్క్వేర్ వెగ్స్‌ని లాగివేయండి. అందులో ఒకరు రైజింగ్‌సన్ అన్నారు. దీనిలో తగినవారు కూడా వున్నారు. ఆ డిబేట్స్ గనుక క్లోజ్‌గా ఫాలో అయితే చాలా ఎవర్తు చేసుకొని నేను చెప్పిన మాటలన్నీ చెప్పినవారున్నారు. అది కాంగ్రెస్ ఎం. పి. లలో కూడా వున్నారు. కావాలంటే కొటేషన్సు యిస్తాను. అటువంటి వారు వుండబట్టే దేశం బ్రతికింది. మా వొక్కరివల్లనే కాదు. క్రొత్తగా యింకొకటి తీసుకువచ్చారు. యాంటీ—నేషనల్ యాక్టివిటీస్ అని, దానికి నిర్వచనం ఏమీ యివ్వడం లేదు. ఆమె స్పీచ్‌లో చెప్పింది. I don't think the answer to that is very complicated. The preaching of the dismemberment of India is antinational ; inciting communal or provincial hatred and violence is anti-national ; indulging in the destruction of national installations is antinational. ఇందులో కొంతమంది మంత్రులు ఈ బాపతులో వస్తారు. డిస్‌మెంబర్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో ఎంతమంది పాల్గొన్నారో లెక్కలు తీయండి. మరునాడే వారు దీనిలో వచ్చి కూర్చుంటారు. హోనెస్టుగా ఈ మాటలే పట్టుకొని కమ్యూనిస్టు పార్టీ వుపయోగిస్తే అభ్యంతరం లేదు. దీనిని వర్కర్స్‌కు రైట్‌గా తీసుకువెళ్లవచ్చు.

సివిల్ లిబర్టీస్‌లోకి తీసుకువెళ్ళవచ్చు. డెమోక్రాటిక్ క్రైసిస్ అని పీపుల్ మీద దాడి చేయవచ్చు. ఆ దాడి చేయడానికి ప్రతిఘటించమన్నాను. దానిని నిర్వ చించమన్నాము. దానికి హామీలు యిచ్చారుగాని దీనిని రైజ్ చేసి ఏమన్నారంటే It is only provided for the enactment of a parliamentary law; many of the suggestions made by the members, like the insertion of safeguards, could very well be considered at the time a subsidiary law under this provision was sought to be enacted. లా చేయాలి అని పార్లమెంట్ రైట్ తీసుకొన్నారు. చేసేటప్పుడైనా దీనిని యిన్‌కార్పొరేట్ చేయకపోతే, దీనిని డిఫైన్ చేయకపోతె ప్రమాదం వున్నది. బ్లాంకెట్ పవర్ తీసుకొన్నారు. ఇది ఎందుకు వచ్చిందో నాకు అర్థంకావడంలేదు. పవిత్రమైన ఈ ఎమెండ్‌మెంట్స్‌లో పానకంలో పుడకలాగా దీనిని తీసుకువచ్చి దేశంలో అనవసరంగా అలజడి తీసుకువచ్చారనేది గుర్తుపెట్టుకోవాలి. ఇంకొకటి గమనించాలి. పార్లమెంట్ టర్మ్ ఎక్స్‌టెండు చేశారు ఏమంత కొంప మునిగిపోయింది? ప్రెసిడెంటు పరిపాలన వద్దన్నాము. అక్కడక్కడా ప్రజల దగ్గరకు పోయి వారి వర్‌డిక్ట్ తెచ్చుకోవాలి అంటున్నాము. డెమోక్రసి ఫ్లరిష్ కావాలని, స్ట్రెంతెన్ చేయాలనుకొన్నాము. ఇవన్నీ చెబుతూ యిట్లాంటి సవరణ తీసుకువస్తూ 5 ఏళ్ల టరంకి 6 ఏళ్లు చేయవలసిన ఖర్మ ఎందుకుపట్టింది. ఎందుకు భయపడ్డారు? ఎందుకు భయపడ్డారో మాకు తెలుసు. ఇటీవల కాలంలో మీ చేయి తప్పి మీ అదుపులో లేకుండా జరుగుతున్నటువంటి కొన్ని చర్యలకు కొన్ని రాష్ట్రాలలో తీవ్రమైన అసంతృప్తి, నిరసన వచ్చింది. కాంగ్రెసు అడుగు జారుతున్నది. జబర్దస్తీగా పోయి ముజఫర్‌పూర్‌లో రిక్షావాళ్ళందరిని లాక్కొని వచ్చి ఫామిలీ ప్లానింగ్ అని ఆపరేషన్స్ చేస్తూ వుంటారు. 70 ఏళ్ల ముసలివాళ్లకు రెండుసార్లు ఆపరేషన్ చేశారు. భార్యలు ఆపరేషన్ చేయించుకుంటే భర్తలను తీసుకువచ్చి, వాళ్లు నెత్తీ నోరు కొట్టుకుంటేగూడా మళ్ళీ ఆపరేషన్ చేస్తున్నారు. బ్రహ్మచారులను తీసుకుపోయి ఆపరేషన్ చేయిస్తూవుంటారు. నాకు తెలుసు. కురూపి, కుంటికాలు—లేవలేడు కూర్చోలేడు—అతనిని తీసుకువచ్చి ఆపరేషన్ చేయించి పంపిస్తే సెప్టిక్ అయింది. ఇట్లాంటివన్ని చేస్తూ ఇది ఒక చాదస్తం క్రింద తయారైంది. ఫామిలి ప్లానింగ్ మంచిదే—బలపరుస్తున్నాము. కాని యింత చాదస్తం వుండకూడదు. దీనివలన నార్తు ఇండియాలో ఎలాంటి రిపర్కషన్స్ పిపుల్స్‌లో డిస్కంటెంట్ మెంటు వచ్చాయో గుర్తుపెట్టుకుంటే భయపడి ఈ స్థితికి ఎందుకు రావలసివచ్చిందో చెప్పండి. దేశానికి కావలసిన మంచి సవరణ తీసుకువస్తూ, మంచి చట్టాలు తీసుకువస్తూ, 20 పాయింట్ ప్రోగ్రామ్ పెట్టి ఇంప్లిమెంట్ చేస్తూ, సామాన్యప్రజలందరిని వుత్తేజ పరుస్తున్నాము. వారికి సహాయం చేస్తున్నాము అని చెబుతున్నప్పుడు జనంలోకి వెళ్లడానికి ఎందుకు భయం వుండాలి.
ఏచర్యలైతే తీసుకున్నారో వాటివల్ల కొంతనష్టం కలిగే పనులు జరిగి ఉండాలి. 11.30
అటువంటిది ఎందుకు జరిగాయో పరిశీలించాలి. పార్లమెంటు లైఫ్ ఐదు సంవత్సరా

లుండే దానిని ఆరు సంవత్సరాలకు పొడిగించడం అన్‌డెమాక్రటిక్, రిట్రోగ్రేడ్ చేసి ఉండవలసిందికాదు దానిని చేర్చి ఈచట్టానికి కళంకం తెచ్చారు. దీనిని కమ్యూనిస్టు పార్టీ వారమైన మేము వ్యతిరేకిస్తున్నాం. ఏడు సంవత్సరాలు కావాలని కొందరు పెద్దమనుష్యులు అడిగారు. పార్లమెంటు లైఫ్ ఐదు సంవత్సరాలేఉండాలని దానిని ఎక్కువ చేయకూడదని అది తప్పని మనవిచేస్తున్నాను. దేశంలో ఒక ఘర్షణ జరుగుతున్నప్పుడు తప్పనిసరిగా ఘర్షణలో వ్యతిరేకిస్తారు. కాంగ్రెసు పార్టీ కమ్యూనిస్టు పార్టీ కలిసి దేశాన్ని పరిపాలిస్తున్నాయని చెబుతున్నారు. కాంగ్రెసు పార్టీలో ఒక వర్గముకమ్యూనిస్టు పార్టీ కలిసి దేశానికి వచ్చిన ఈ సవాలును ఎదుర్కొంటున్నాయి. మరొక వర్గం ఈసవాలును బలపరుస్తున్నది, ఎవరు ఎటువైపు ఉన్నారో పార్లమెంటు డిబేట్లు చూస్తే తెలుస్తుంది కొన్ని సందర్భాలలో బేధించినప్పటికి కలిసిపనిచేస్తున్నాం. కాంగ్రెసులోని ఒకవర్గంబైట మాట్లాడే గాంగ్ తో కలిసి వ్యవహరిస్తున్నది. సమావేశాలు వేసుకుంటున్నారు. కుట్రలు చేసారు. అవి విఫలమైనాయి, నిస్పృహలో ఉన్నారు, కొన్ని రాష్ట్రాలలో అలజడులు కలిగించాలనే ప్రయత్నాలుచేస్తునారు, కాంగ్రెసులోపల బైట ఉండే ఈశక్తులు దేశాన్ని అభివృద్ధి నిరోధక మార్గంలో తీసుకువెళ్లాలని ప్రయత్నంచేస్తున్నాయి, వీరు విదేశీ గుత్త సంస్థలను కాని దేశంలోనిగుత్త సంస్థలను కానిపల్లెత్తు మాట అనరు. భూసంస్కరణల అమలు విషయంలో వీరికి పట్టుదల లేదు. ప్రశిడెన్షియల్ పరిపాలన రావాలని అంటారు, అమెరికన్ కుట్రతో ముజీబుర్ రహమానను హత్య చేయబడితే పల్లెత్తు మాటఅనరు. వియట్నాం విజయానికి అమెరికన్ సామ్రాజ్య ఓటమికిప్రధాన మంత్రి కూడా జేజేలు చెబితే ఆ మాట కూడా అనలేని నాయకులు వీరు. వారు బైట ఉండేఅభివృద్ధి నిరోదక శక్తులు కలిసి దేశాన్ని అభివృద్ధినిరోదక మార్గంలో తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తునారు. ఆ ప్రయత్నలు మేము సాగనివ్వము. ప్రపంచములోని అభివృద్ధి నిరోదక శక్తులకు తుది రోజులు వచ్చాయి. అంగోలలో కాని వియత్నాంలో కాని ఏమి జరిగింది? ఉద్భ తబ్బిబ్బ య్యే సామ్రాజ్యా వాదులన్న వారుకూడ దీనిని మార్పించలేరు. నూతనంగా స్వాతంత్ర్యం చ్చుకున్న దేశాలు, కొలంబోలో సమావేశమైన దేశాలు అభ్యుదయ పథంలోముందుకు పోతున్నాయి. దేశం ని గుత్త సంస్థలకు బైట ఉండే సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా జరిగే ఎటువంటి పోరాటంలో నైన కమ్యూనిస్టు పార్టీ ముందుకు వస్తుంది. ఎవరెవరు కలుస్తారో వారందరిని కలుపుకొని ముందుకు పోతుంది. మాపాత్రకు మేము బిడియ పడడం లేదు,గర్వపడుతున్నాం. మన పవిత్ర కర్తవ్యం కోసం కలిసి ముందుకు పోదామని చెబుతు సెలవు తీసుకుంటున్నాను.

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

re : Report of the Business Advisory Committee

Sri P. Narsa Reddy :—Mr. Deputy Speaker, Sir with your permission, I beg to place on Table of the House, the Report on decisions of the Business Advisory Committee taken at its metting held on 16-11-1976.

Mr. Depnty Speaker :—Paper placed on the Table of the House.

## REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 16TH NOVEMBER, 1976.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 16th November, 1976 in regard to Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 17-11-1976. (Wednesday). | 1. The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1976.<br>2. The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1976.<br>3. The Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976.<br>4. The Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1976.<br>5. The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1976.<br>6. The Andhra Pradesh Municipalities (Fifth Amendment) Bill, 1976.<br>7. The Andhra Pradesh Public Primary (Eviction of Unauthorised Occupants (Amendment) Bill, 1976. |

J. Vengala Rao,
Leader of the House.

## GOVERNMENT RESOLUTION

Re :Ratification of the Amendment to the Constitution of India proposed to be made by the Constitution (Forty fourth Amendment) Bill 1976. (contd.)

Sri. A. Madan Mohan (Siddipet): Mr. Speaker Sir, the contraversy under Chapter III and Chapter IV of our Constitution has been going on, if I may say so, from the date the Constitution has come into force. Unfortunately, the delicacies and the imagination which the framers of the Constitution had put in respect of interpretation or the definition about these Chapters III and IV has been grossly misunderstood in our country. Just to simplify this contention, I may submit that fundamental rights which are dealt in Chapter III and the Directive Principles of State Policy which are dealt in Chapter IV. Although the framers of the Constitution have said that the fundamen-

tal rights are justiceable and the Directive Principles of State Policy are not justiceable, to my mind, when they said that the Directive Principles are not justiceable, it means that it is outside the purview of the Court as to circumvent the spirit, the objectives and reasons of the Directive Prineiples of state policy. A contratry view was taken in our country because of the accessability and the approachbility to the Court and the Judges of the Court also unfortunately took an approach, made an opinion that the fundamental rights are justiceable and as such they can interpret any thing enumerated in the Constitution. and they can pass any order or hold any opinion. This was a wrong and negative view that was taken. The intention of the framer of the Constitution was that Directive Principles of State policy should not be interpreted by the judiciary in order to circumsent the spirit and the objectives, because the object of the Directive Principles was to bring about social-economic change in the millions of our people, which object was enshrined in our constitution itself. But
11-40 a.m. some individuals - interested influential people - created some contraversy between the judiciary, parliament and the Executive. I may hnmbly submit that it is not the supremacy of the Parliament nor of the Judiciary nor of the Executive. These are the three balancing wings to administer justice and to bring about socio-economic change in our country. Though not all, but some of us, did try to express their views some times on the controversy about the judiciary and the parliament. They tried to denegrate the judiciary. However our great Prime Minister had made a statement recently in the Parliament saying that there are a large number of Judges who gave good judgements benefiting millions of our people. However this controversy had set at rest with the recent 44th Amendment Bill of the Constitution which was passed in the Lok Sabha and Rajya Sabha. Any body even the framers of the Constitution could not visualise that this is going to be a living document. Nothing could be static much less the Constitution which represents the will of the people. This has been amply said not only by framers of our constitution but wherever constitutions have been framed. I would like to submit, that in 1935, it was not the situtation that has arisen now in our country for the first time, it has arisen in various countries wherever democracy existed; wherever there is a rapid change, where people tried to run faster than the society. In 1935, President Roosevelt, when such a situation arose between the Judiciary and the Congress, said "When the Congress sought to stabilise national agriculture, to

improve the conditions of labour, to safeguard the business against unfair competition, to protect our national resources and in many other ways to serve our national needs, the majority of the decisions of the Court are real hurdles to the Congress whether to approve or disapprove the public policy written in these laws. That is not only my acquisition, it is the acquisition of most of the distinguished Judges of the Supreme Court........We have, therefore, to take action to save the constitution from the Court and the Court from itself."

A strange phenomenon that has acquired so far as our judiciary is concerned was that laws passed by the Assemblies or by the Parliament were struck down by the judiciary, because they are not in confirmity with the spirit of the constitution. But it should not be in a country like ours. Previously when the Parliament brought an amendment to our constitution with a required majority, even that amendment was struck down by the Supreme Court. I would not like to take the House to the Bela Benarjee case, Shankari pershad case, Keshavananda Bharathi case or even the Golaknath case. The whole nation has been debating about these cases. What I want to submit is when an amendment was brought about by the will of the people, even that was also struck down. Unfortunately, there were certain political overtone. Now these amesdments will bring new era to the down trodden teaming millions of people. The urges and aspirations of our people should be fulfilled. To do that, you require an instruments, a vehicle. Without such an instrument or a vehicle, you would not be able to implement effectively the policies that lead to expected goals· But we can do it, by bringing about necessary amendments in the constitution and this has been hailed by one and all. I would like to submit here that Congress always has moved with the people. Some people, with an ulterior motive create conflicts. What happened to the West Bengal Coalition Government in 1957 and to the Bangla Desh Government and to the Kerala Government. There are right-reactionary forces. It is not worth to say that Congress established itself its supramacy over the people. The people have disgusted with other parties and they had to look back again to the Congress. That is why, in 1971 we have seen, with a massive majority the Congress won the mandate to bring socio-economic changes in the millions of our people. That is the reason, why this Parliament has brought certain amendments to the Constitution without which we cannot fulfill the hopes and aspirations of the teaming millions of

people of our Country. With these necessary changes to the Consitution, I am sure, we will be able to really transform the wishes and urges of the people in a peaceful, methodical and democratic way.

Thank you.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం):—అధ్యక్షా, దేశం యొక్క పరిస్థితిని బట్టి పార్లమెంటు లో తీసుకువచ్చినటువంటి ఈ ఎమెండు మెంట్స్ ఎవరో కొంతమంది తప్పితే రాష్ట్రంలో ఉండేటటువంటి సామాన్య ప్రజానీకాన్ని ఎక్కువ ఆకర్షిస్తున్నవి. మనం ప్రజలకు చేసేటటువంటి వాగ్దానాలను పరిపూర్ణమైన రూపము ఇచ్చేదానికి మనకు వచ్చే అడ్డంకులను తొలగించుకొనే దానికి అవకాశం కల్గించేనిమిత్తం మార్పులు తీసుకువచ్చే పెద్దలఅభిప్రాయాన్ని సామాన్యమానవులు హర్షిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం స్వతంత్రం సంపాదించినప్పటికి దేశాభివృద్ధికి మన రాజ్యాంగంలో పొందుపరచబడిన అభిప్రాయాలకు ఆశయాలకు రూపు రేఖలను ఇవ్వలేకపోవడం వల్ల కలిగిన అసంతృప్తి మనం భరించ లేని పరిస్థితి వచ్చింది. 1971 లో కాంగ్రెసు పార్టీ ప్రజలముందు పెట్టినటువంటి ఎన్నికల ప్రణాళికను అమలు చేయడానికి వీలుగా ఇపుడు ఈ మార్పులు తీసుకు రావలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కాన్‌స్టిట్యూషన్ ఎప్పుడు కూడా రిజిడ్ కాదు. అది ఫ్లెక్సిబుల్ అని కాన్‌స్టిట్యూయంట్ అసెంబ్లీలో కూడా చెప్పడం జరిగింది. ఫ్లెక్సిబుల్‌గా ఉంటునే అది సరి అయిన కాన్‌స్టిట్యూషన్ అవుతుందని నెహ్రూ గారు చెప్పారు. రాధాకృష్ణన్‌గారు కూడా ప్రజల మనస్తత్వం ఎప్పుడు ఒకే విధంగా ఉండదు అన్నారు. దేశ పరిస్థితులను బట్టి దేశ కాన్‌స్టిట్యూషన్ మారాలి అని చెప్పడం జరిగింది. అదే విధంగా ఇంకొక పెద్దవారు చెప్పిన విషయం "......the Constitution which represents the will of the people can never be static ...." అందుచేత ఈ ఏమెండు మెంటును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

11.50 a.m శ్రీమతి జె, ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ఉపాధ్యక్షా, 44 వ రాజ్యాంగ సవరణ బిల్లు మన అసెంబ్లీ రాటిఫికేషనుకొరకు మన ముందు ఉన్నది. ఇంతకు ముందున్న 42, 43 సవరణ బిల్లులు తీసుకురాకుండానే ఈ 44 వ సవరణ బిల్లును కాంగ్రెసు తనకు వున్న మెజారిటీతో పాస్ చేస్తున్నారు, Because they have a brute majority, it was passed. ఆ నామినేటెడ్ మెంబరు చేసిన విషయలను దృష్టితో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

"Mr. C.K. Daphtary, a former Attorney General and a nominated member of the Rajya Sabha made a pertinent observation that certain provisions might be good now but prone other wise in future

With a considerable majority at the Cente it was easy for the ruling party to get the Bill passed to bring about changes in tune

with the demands of a changing society and the aspitation of the people". I may mention here in passing that it has been the endeavou of the framers of the Constitution, presided over by Baba sahib Dr. B.R. Ambedkar to provide for the solution of all problems of admnistation and governance of the country. Even those matters which are subject to conventions in other countries have been put down in black and white.

Let me state that it is not correct to say that the constitutional amendments were necessary for furthering socio-economic progress. Nothing prevented the Government to go ahead with its programmes. It was Dr. Ambedkar who had said while piloting the Constitution in the Constituent Assembly that "social and economic equality is a must, otherwise people suffering from social inequality and economic inequality will one day blow up this Constitution for which we laboured so hard"

It is said that enough opportunity was given to the people at large to discuss and debate over the present omnibus Constitution amendment. This is not correct so far as opposition parties are concerned. From what little we know and from the news appearing in the press, it was mostly one-way traffic. It is the Congress party as such, as well as the Community Party to din into the ears of the people, day in and day out about the desirability of amending the Constitution. It would have been more advisable for the ruling party to have given necessary opportunity to the Opposition to offer its views on such a vital and important issue. No democrat can tolerate one party rule, and presently we have in this country a monolithic party, i.e., Congress which has never allowed any alternate political party to spring up.

It is only by numerical strength you are able to get this omnibus Constitutional amendment passed through the Parliament and ratification resolutions from the Assemblies. Congressmen say that it is very necessary under the present circumstances to amend the Constitution to furter the socio-economic progress of the people and the country, but may I ask what is that in the Constitution that prevented you to further this socio-economic progress of the people from such a long time.

Let me also state that under the prevailing political situation in the country when only two parties the Congress and the C.P.I. --

are dominating the political scene in this country and taking into account the percentage of votes polled by these parties together for Parliment, they have no right to bring in sweeping amendments.

It is easy and has become a political weapon at the hands of the ruling party to label certain political parties as anti-national and anti-people, but it should be remembered that whenever there was a naked aggression against this country, all political parties stood like a rock. This was an acid test and everyone warned the aggressor countries, big or small and those powers behind them the great Indian people, irrespective of differences will not only tolerate any aggression but will resist and defeat aggression as one man. It is, therefore, evident that the ruling party of this country does not want any opposition. Let them say so and have a one party rule in the country, as in Russia.

Ours is a sovereign, secular, socialist, democratic republic. Then why does the Congress indirectly, encourage caste and communal parties and organisations, instead of banning them straightaway. This shows that the Congress wants to divide the people on caste and communal basis and rule. In short, the aim and policy of the Congress is to divide and rule.

In conclusion let me state that we are not against any amendments to the Constitution, nor do we say, that Parliment has no powers but we demand a National consensus and oneness. Under the prevailing political atmosphere rushing through such an omnibus amendment is uncalled for and hasty.

శ్రీ గామాగో (కోయిలకుంట్ల): గౌరవ ఉపాధ్యక్షా, 44వ రాజ్యాంగ సవరణ బిల్లును హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. మన జాతీయోద్యమమైన కాంగ్రెస్ పార్టీ పరమ లక్ష్యము సోషలిస్టు విధాన స్థాపన. ప్రతి సంవత్సరము జరుగుతున్న కాంగ్రెసు మహాసభల్లోను, ప్రతి ఎన్నికల ప్రణాళికల లోను ఈ దేశములో సోషలిజం స్థాపనే ప్రథమ లక్ష్యమని వల్లిస్తున్న సమయము లో, పండిత జవహర్ లాల్ నెహ్రూ కాలములో చేసిన తీర్మానాలు సైద్ధాంతికంగా, వట్టి ప్రకటనలుగానే వుండిపోయినవి. ఆచరణలో పెట్టడానికి అడుగడుగునా ప్రతిబంధకాలు ఏర్పడుతూ వస్తున్నవి. ఆ ప్రబంధకాలన్నిటిని తొలగించడం కోసం ఈ 44వ సంస్కరణ ద్వారా రాజ్యాంగ చట్టాన్ని సమూలంగా సంస్కరించడం జరుగుతున్నది. అట్టడుగున వున్న పేదల కొరకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు, తీసుకుంటున్న చర్యలకు కొన్ని కొన్ని చోట్ల కోర్టులు అడ్డం వస్తున్న సందర్భంలో, ఒక్కొక్క కోర్టు ఒక్కొక్క నిర్వచనం ఇస్తున్న సందర్భం

లో, ప్రజాస్వామ్యం అస్తవ్యస్తంగా వున్న అయోమయ స్థితిలో, అటువంటి అయోమయ స్థితికి ఆస్కారం లేకుండా, ఎవరూ అడ్డు చెప్పడానికి వీలు లేకుండా, నియంతృత్వం కాని పద్ధతిలో ప్రజల క్షేమం కోసం ఏర్పడిన రాజ్యాంగం కనుక దానిలో వున్న అడ్డంకులను తొలగించడానికి మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు చేసిన సంస్కరణ పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఎంతో ప్రశంసనీయమైనదని మనవి చేస్తున్నాను. ప్రియాంబుల్‌లోనే సావరిన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ అని వున్న దానిని సావరిన్ సోషలిస్టు సెక్యులర్ డెమోక్రటిక్ రిపబ్లిక్ అని మార్చి ఒక విస్తృత స్వరూపం కల్పించి ద్వంద్వార్థం లేకుండా మార్పు చేసి ఆదర్శ పద్ధతిలో ఆమె వ్యవహరించారని మనవి చేస్తున్నాను. In the objects and reasons' The, Constitution to the Living must be growing అని స్పష్టంగా వివరించారు. అది ప్రశంసనీయమైన విషయమని మనవి చేస్తున్నాను, ప్రాథమిక పౌరసత్వ హక్కుల విషయంలో కూడా ప్రతి పౌరునికి దేశభక్తి. క్రమశిక్షణ వుండాలనే లక్ష్యాన్ని కూడా సాధించటానికి ఆమె చేసిన ఈ కృషి మెచ్చుకోతగ్గదని మనవిచేస్తున్నాను. మన దురదృష్టవశాత్తు మన రాజ్యాంగాన్ని రచించిన పెద్దలు ఆ విషయాన్ని మర్చిపోయినప్పటికి ఇప్పుడు ఇందిరాగాంధీ గారు ఇప్పుడు దానిని సాధించగల్గారని మనవిచేస్తున్నాను. ఆమె చేసిన గొప్ప పనులలో ఒకటి ఎమర్జన్సీ ప్రవేశ పెట్టటం. ఆమె ఎమర్జన్సీ ప్రకటించిన తరువాత నేనొక వ్యాసం వ్రాసి పంపించాను. ఆ వ్యాసంలో నేను వివరించిన అంశాలు తమకు చదివి వినిపిస్తాను.

"Thank Heavens! the 'Direct action movement' contemplated to be launched by the reactionary opposition and the erstwhile Grand-Alliance associates, seditiously inciting the Military and the police to disobey the orders of the Government, inducing the students to boycot the universities and come into the streets indulge in destructive violent activities resulting in the loss of public properties, demanding the desolution of the Constitutionally elected State Assemblies proclaiming a war against corruption in collaboration with arch reactionaries noted for their indulgence in corruption while in office, against whom courts had passed strictures, resulted in the proclamation of ,Emergency, by the President which eventually provided to be a blessing in disguise. It is a stategic move engineered by the ingenious Prime Minister, characteristic of her incherent 'Dynamism'. The immediate announcment of the 20 point 'National Economic Programme' - the 'N.E.P.' by our Prime Minister Srimathi Indira Gandhi as was decreed by the great Lenin in Soviet Russia, immediately after the advent of the first socialist State in the world, that inrpired the, arthitect of Free India, the late Pandit Jawaharlal, is an admirably

commendable step, rather a Great Leap', that amply speaks of her great capacity for action even under the worst adverse circumstances.

20 Point Programme is indeed revolutionary and it must be implemented scrupulously taking advantage of the Emergency."

దేశ వ్యాప్తంగా ఆమెది నియంతృత్వ విధానం అని దుయ్యబట్టిన సందర్భంలో ఆమె చర్యను పూర్తిగా సమర్థిస్తూ నేను వ్రాశాను. అప్పుడు ప్రవేశ పెట్టిన ఎమర్జన్సీయే ఈ నాటి 44 వ సవరణకు ప్రాతిపదిక అయినది. సోవియట్ రష్యాలో విప్లవం వచ్చిన తరువాత లెనిన్ సంపూర్ణంగా సోషలిస్ట్ వ్యవస్థను శాస్త్రీయ పద్ధతిని అమలు చేయడం జరిగింది. దానితో ఆనాడు అనేక మంది జాతీయవాదులు ఉత్తేజం పొందారు. ప్రొలిటేరియన్ డిక్టేటర్ షిప్‌ను విడచి పీపుల్స్ డెమోక్రసీగా గుర్తించి సోవియట్ రష్యాలో కాని, కమ్యూనిస్ట్ చైనాలో కాని, యుగస్లోవియాలో కాని, ఇంకా పాశ్చాత్య దేశాలలో కాని తమ తమ సమస్యలను పరిష్కరించుకొంటున్నప్పుడు పీపుల్స్ డెమోక్రసీని గుర్తించి ఎమర్జన్సీ పేర సమస్యలను పరిష్కరించడానికి మన ఇందిరా గాంధి ఎందుకు ఇలాంటి సంస్కరణలను ప్రవేశ పెట్టకూడదు, ఇది నియంతృత్వం ఎలా అవుతుందని అడుగుతున్నాను. సుభాష్‌చంద్రబోస్ ఉగ్ర జాతీయవాది. ఆయన ఈ దేశాన్ని వదలి వెళ్లేటప్పుడు ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆర్థిక స్వాతంత్ర్యం ఎలాగో సంపాదించవచ్చు, కాని తరతరాలుగా పాతుకు పోయిన సాంఘిక దురాచారాలను సమూలంగా నాశనం చేయాలంటే స్వరాజ్యం వచ్చిన తరువాత ఇరవై సంవత్సరాలు ఈ దేశాన్ని బెనివలెంట్ డిక్టేటర్ పరిపాలించాలి అని ఆయన చెప్పారు. మనమందరం ఆయనను పొగిడాను, హర్షించాము. బెనివలెంట్ డిక్టేటర్ షిప్‌ను హర్షించిన సుభాష్‌చంద్రబోస్‌తో ఏకీభవించిన జయప్రకాశ్ లాంటి వామపక్షీయులు ఎమర్జన్సీ ప్రవేశ పెట్టిన ఇందిరాగాంధీని దుయ్యబట్టటం హాస్యాస్పదమని మనవి చేస్తున్నాను. నేను ముందు సోషలిస్టు పార్టీలో ఉన్నాను. అది విచ్ఛిన్నమైన తర్వాత సోషలిజంకు ఈ పార్టీ వాన్‌గార్డ్ కాదనే ఉద్దేశ్యంతో ఇందిరాగాంధి గారు ప్రధాన మంత్రిత్వం స్వీకరించిన తరువాత ఆమె నాయకత్వం క్రింద మంచి సంస్కరణలు జరుగుతున్నప్పుడు ఎందుకు చేరకూడదని ఈ పార్టీలో నేను ప్రవేశించాను. నిజంగా సోషలిస్టు లక్ష్యాన్ని సాధించటానికి ఎమర్జన్సీ, పిదప ఈ 44 వ సవరణ ఎంతో ఉపకరిస్తాయని మనవిచేస్తున్నాను. నిజంగా ఈనాడు ప్రజానీకానికి ప్రజాస్వామ్యమా, లేక నియంతృత్వమా అని ఆలోచించే యోగ్యతా శక్తిసామర్థ్యాలు లేవు. ఈనాడు వారికి కావలసింది తినటానికి తిండి, కట్టుకోటానికి బట్ట, వుండటానికి ఇల్లు, తమ పిల్లలకు చదువు. వీటినే ప్రజలు కోరుతారు. ఇపుడు దారుణమైన క్షామ పరిస్థితులు ఏర్పడిన యీ సమయంలో ప్రజాస్వామ్యమా, నియంతృత్వమా అది ఆలోచించే స్థితిలో ప్రజలు లేరు. లెనిన్ లాంటి వారికి, మావో లాంటి వారికి సుభాష్ చంద్రబోస్ లాంటి వాళ్లాగా ఆదర్శవంతంగా ఇందిరాగాంధిగారు ఇటువంటి రాజ్యాంగ సవరణ చట్టము

తీసుకు రావడం నియంతృత్వం కాదని, ఇట్టి వారు పీపుల్సు లిబరేటర్స్ అనీ, ప్రజా సంక్షేమం దృష్ట్యా వారు చేసే ప్రతిచర్య ఇది, ప్రజాస్వామ్యమని మనవి చేస్తూ యీ 44వ రాజ్యాంగ సవరణను సంపూర్ణంగా బలపరుస్తూ మిత్రులందరూ దీనిని బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— అధ్యక్షా, యీ రాజ్యాంగ సవరణ బ్రహ్మాండమైన మార్పు అని చెప్పడానికి సందేహము లేదు. ఇందులో చాలా సూత్రాలు ఇమిడి వున్నాయి. రాజ్యాంగం మారాలా. లేదా అంటే తప్పనిసరిగా మారాలి. మారకూడదు అని చెప్పేవాడు పిచ్చివాడు. వేదాలకే మార్పు వచ్చింది. వేదాలు దేవుడి హక్కు. వేదాలు అనంతమైనవి, వాటిని మార్చకూడదు అని అనేకమంది అన్నా ఎందరో మహానుభావులు వాటిని మార్చినారు. శంకరాచార్యులు, రామానుజాచార్యులు వీరు అందరూ కూడా మన జనరేషన్‌లో వారు కూడా మారుస్తూనే ఉన్నారు. మార్పు తీసుకురావడము సమంజసమే. ప్రతి జనరేషన్‌లో కూడా సైంటిఫిక్‌గా మార్పు జరుగుతూ ఉంటుంది. గ్రావిటేషన్ లా అనేది యిక్కడ ప్రధానమైన విషయము. దానిని అందరూ కూడా బలపరిచారు. ఇపుడు యీ గ్రావిటేషన్ లా కూడా మార్పు చెందింది. వారు నమ్మిన మార్క్సిజమ్ యీ నాడు తీసుకు వచ్చారు. మార్పు అనేది లేకపోతే ఒక్కొక్కసారి పని స్థంభించి పోతుంది. అప్పుడు తప్పనిసరిగా విప్లవము వచ్చి తీరుతుంది. రక్తపాతము వచ్చి తీరుతుంది. అందువల్ల మార్పు అనేది తప్పక వస్తుంది. ఎప్పుడు అయినా చైతన్యవంతమైన దానికి మార్పు అనేది అవసరమే. మిత్రులు, పెద్దలు అనేకమంది ఆలోచన చేసి ఎన్నో విధాల చర్చించి జుడిషియల్ ఇంటరప్షన్ ప్రకారం మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పులు కొన్ని చక్కగా ఉన్నాయి. డ్యూటీస్ ఆఫ్ సిటిజన్ అంది ఇపుడు డిఫైన్ కావాలి. ఇపుడు అనుకునేది మన ఫండమెంటల్ రయిట్సులో డ్యూటీస్ అనేది డిఫైన్ చేయలేదనే వాదము ఉన్నది. కాబట్టి అందరూ ఆలోచించి రాజ్యాంగ సవరణ తీసుకువచ్చారు. ఇంకా ఎడ్యుకేషన్ సబ్జక్టు కంకరెంటు లిస్టులో ఉండాలనేది, రిజర్వు ఫారెస్టుసు, ఫామ్లీ ప్లానింగ్ మొదలగు సబ్జక్ట్సు కంకరెంటు లిస్టులో ఉండాల ది సెంట్రల్ గవర్నమెంటు ఉద్దేశ్యము. ఇంకా రిజర్వు ఫారెస్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు మీద అదుపుకు హక్కు కలిగి ఉండాలనేది. అది లేక పోతే దేశములో ఇంటిగ్రిటీ పోయి నేషనల్‌గా డిసిప్లిన్ దెబ్బతినడానికి అవకాశము ఉంది. అందుచేత కేంద్రప్రభుత్వము దేశమును రక్షణ చేసేది కాబట్టి వీటిని అమలు చేయాలి. వాటితో పాటు మిత్రులు శ్రీ కృష్ణగారు చెప్పినట్టు కొన్ని హర్షించదగిన అంశాలు యిందులో లేవని చెబుతున్నాను. శ్రీమతి ఈశ్వరీబాయిగారు ఏమిచెప్పారో నాకు అర్థము కాలేదు. కాని నాకు తోచిన విషయాలు నేను చెబుతున్నాను. ఇపుడు ముఖ్యమయిన విషయము ఏమి టంటే ఎలక్షన్ అనేది. ఎలక్షన్ 5 సంవత్సరములనుండి 6 సంవత్సరములని ఒక 12-10 pm.

సంవత్సరము కాలము ఎలక్షన్ పొడిగిస్తూ సవరణ తీసుకువచ్చారు. మేము ఎలక్షన్స్‌కు భయపడేది లేదు, మాకు ఏవీ అడ్డురావు అంటున్నారు. మమ్ములను ఎవరు ఎదిరించేవారు లేరు అంటున్నారు. కాని ఎలక్షన్ అనేది ఫండమెంటల్ రైట్ ఆఫ్ ది సిటిజన్. రాజ్యాంగ నిర్మాతాలు బాగా ఆలోచించి యీ రైట్ యిచ్చారు. రాజ్యాంగములు వ్రాసిన, వ్రాయనటువంటి సిద్ధాంతము ముఖ్యముగా ఎలక్షన్ మాత్రమే. ఎలక్షన్ అనే సిద్ధాంతమునకు ఎదురులేదు. ఎలక్షన్ అనేది లేకపోతే, వెంగళరావుగారు, ఇందిరమ్మగారు మనకు ఎక్కడనుంచి వచ్చేవారు. We are not masters of ourselves. ఇండిపెండెంటు అధికారాలు మనకు లేవు. రాజ్యాంగములోనుండి వచ్చిన కారములు మనవి. ప్రజలు యిచ్చిన అధికారముతో 5 సంవత్సరములపాటు ఉంటున్నాము. 5 సంవత్సరములు అనేది ఫండమెంటల్ ఫీచర్. అది 5 సంవత్సరముల వరకే పరిమితము చేస్తున్నది. కాని యిపుడు ఒక సంవత్సరము ఎక్కువ చేశారు. మనము ఎలక్షన్ కొరకు ఊరూరు తిరుగవలసిన తరుణములో యిక్కడ మాటలు చెప్పుకునే అవకాశము యిచ్చారు. ఇది ఒక విధముగా సంతోషమే. కాని యిది మాత్రము చాలా ప్రమాదకరమయినటువంటిది. 5 సంవత్సరముల పరిమితిని 6 సంవత్సరములు చేశారు. కాని దీనిని 60 సంవత్సరములు, 100 సంవత్సరములు చేయమని నమ్మకము ఎక్కడ ఉన్నది. దానికి ఆటంకము ఏమి ఉన్నది. రాజ్యాంగము ప్రకారము యిపుడు ఏవిధముగా ఆటంకము ఉన్నది. మన పెద్దలు రాజ్యాంగ కర్తలు 5 సంవత్సరములు అని వ్రాసి ఉంచారు. కాని యీనాడు దానిని తీసివేసి 5 సంవత్సరములకు ఒకసారి ఎన్నికలు జరపడానికి గడువును పొడగించారు. ఇది వరకు రీకాల్ హక్కు వుండాలని కొందరు అన్నారు. రీకాల్ అనే ఈ హక్కు పెట్టాలని అన్నపుడు 5 సంవతరముల కాలములోను 6 సంవత్సరములు చేసే హక్కు కూడా ప్రజలకు ఉండాలి కదా ? అందువల్ల యీ ఎలక్షన్ అనేది పెద్దలంతా ఆలోచించి 5 సంవత్సరముల కాలం అని ప్రాక్టికల్ కన్సిడరేషన్ ప్రకారం ప్రజాప్రాతినిధ్యమును, మన ప్రతిష్టను యినుమడింపచేసే ఏర్పాటు చేసారు. ఈ ఎలక్షన్ 5 సంవత్సరములు, 60 సంవత్సరములు, 100 సంవత్సరములు కూడాచేయ

12-20 pm. వచ్చును. అలాగ అమెండుమెంటు చేసుకోవచ్చా? అందుచేత రాజ్యాంగ ప్రణాళికలో బేసిక్ ఫీచర్ లేదనేది పొరపాటు, అది జ్యుడిషియల్ యిమాజినేషను అనేది పొరపాటు అయిన మాట. ఈ రోజు ఫెడరిలిజం వుంది, సెంటరు, స్టేట్సు వున్నవి, యూనియన్ వుంది. ప్రెసిడెంటుకు ఎలక్షన్స్ ఎబాలిష్ చేసే అధికారముందా ? జ్యుడిషియరీని ఎబాలిష్ చేసేది వుందా? ఎక్సెక్యూట్ చేసేవాడు, శిక్షించేవాడు ఒక్కరే అని చెప్పేది వుందా ? మానవుడిగా లేదు, సమాజములో నైతిక నియమావళి ఏ విధంగా ఆలోచించినా, తరచి చూచినా ఏనాడు అటువంటి హక్కు లేదు, అట్లా శాసనం చేయలేదు, సుప్రీమసీ పార్లమెంటు అనేది ప్రమాదకరమైన

నటువంటిది. అన్ని డిపార్టుమెంటుల మీద కావచ్చు, కాని సావరినిటీ పీపుల్‌ది కద. మనము ఏజంట్లము అయి కుర్చున్నాం, ఎక్కడి నుండి అధికారము వచ్చింది? వీధుల్లో వుండే రామన్న, సోమన్న నాకంటే తక్కువ వారా ? నాకు ఎందుకు యీ హక్కు వుండాలి ? నేను ప్రజాప్రతినిధిని గాబట్టి—దానికి అర్థం వుంది, ప్రతినిధి అంటే వైస్‌రాయ్, హి యీజ్ ఏ డిప్యూటి, హి యీజ్ యాన్ ఏజంట్— రాజ్యాంగములోని మొదటి ఆర్టికల్‌లో అది చేర్చారు, యిప్పుడు సోషలిజం అనే మాట చేర్చడం మంచి పని చేశారు, సెక్యులరిజం అనే మాట చేర్చడం మంచి పనిచేశారు, ప్రియాంబుల్‌లో. ప్రజల యొక్క సావరనిటి అనేది ఎస్టాబ్లిష్ చేస్తూ వ్యవహారం చేయాలి, సుప్రీమసీ ఆఫ్ ది పార్లమెంటుకు కూడ లిమిటేషను వుంది, బేసిక్ ఫీచర్ మార్చడానికి లేదు, అది మార్చడానికి వుంటే ఎలక్షన్స్ ఎబాలిష్ చేయడమే, వంద సంవత్సరాలు సత్యనారాయణగారిని పరిపాలించడానికి నియమించామని చేయవచ్చు Therefore, there is a limitation to it. People are supreme; people are sovereign ; from them we derive power. We are not the power giving authority. The power is with them. ఎలక్షన్స్ 5 నుండి 6 కు మారుస్తున్నారు. ఎలక్షన్స్ వేగంగా పెట్టాలి, ఎలక్షన్స్ స్థంభించిపోయినవి, త్రుప్పు పట్టిపోయినవి, ప్రజలు త్రుప్పు పట్టిపోయారు, నిగ్రహం చేసే మహానుభావులున్నారు, కనీసం మున్సిపల్ ఎలక్షన్స్ లేవు, పంచాయితీ ఎలక్షన్స్ పెట్టలేదు, ఏమిటి లాభం? ఎందుకు త్రుప్పు పట్టిస్తున్నారు ? ఎలక్షన్ అనే ప్రాణవాయువు పీల్చడానికి వున్న అవకాశం 5 ఏండ్లే వుండాలని మనవి చేస్తున్నాను. మరొక విషయం వకీలుగా గాని, పౌరుడిగా గాని, చదువుకున్నవాడుగా గాని ఆలోచన చేస్తున్నప్పుడు, మనిషిగా డ్యూ ప్రాసెస్ ఆఫ్ ది లా అనేది కాన్షియస్‌గా ఫీల్ అవుతాడు,, దానికి భగ్నం వుండకూడదు, శ్రీ కృష్ణగారికి బుద్ధి పుట్టింది అంటే నన్ను హ్యాంగ్ చేయమని చెప్పే అధికారం ఎక్కడ నుండి వస్తుంది ? వెంగళరావుగారి పరిపాలన బాగుంది అంటున్నారు, మంచివారు అంటున్నారు, అయితే వెంగళరావుగారు గాని ఇందిరమ్మగారు అయినా సరే, వారు కూర్చుని, వారంతట వారే పరుశురామనాయుడిని హ్యాంగ్ చేయమని చెప్పే హక్కు వుందా ? There are certain fundamentals in our human nature, human conception, social conception, basic law. శాసనబద్ధమైనటువంటి పరిపాలన చేయడమనేది యీనాటిది కాదు. ఏనాటి నుండియో వస్తున్నది, శాసనం అనేది లేకపోతే నాగరికత లేదు. ఆపద్ధతి ప్రకారము పరిపాలన అనేది ప్రతి ఒక్కరికి కూడ ప్రముఖమైనటువంటిది, అటువంటి సందర్భంలో డ్యూ ప్రాసెస్ ఆఫ్ ది లా అనే దానికి దెబ్బ తగిలే పరిస్థితి వుంది, డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ను జస్టిఫయబుల్‌గా పెట్టారు, సుప్రమసి వుండాలి అంటే ఎంత వరకు ? ప్రాపర్టీరైటు గురించి ఒక మాట చెబుతాను, ప్రాపర్టీరైటుకు

లిమిటేషను పెట్టాలి అన్నప్పుడు ప్రాపర్టీ అనేది రెండు భాగాలు. ఒక భాగము బ్రతుకుకు అవసరమైనటువంటి ప్రాపర్టీ, రెండవ భాగం ఒకరికి ఉపయోగించేది, సమాజానికి అవసరాన్ని బట్టి తీసుకునే అధికారము ప్రజలను పార్లమెంటుకు వుండితీరాలి అనే విషయముతో ఏకీభవిస్తున్నాను. అయితే నేను స్వేచ్ఛగా బ్రతకడానికి, నాకు బుద్ధిపుట్టిన స్నేహితులతో కలవడానికి, నాకు నచ్చిన సంఘములో బ్రతకడానికి నాకు స్వేచ్ఛ ఆస్తిహక్కు వుండాలి. ఆ హక్కు తీసివేసినప్పుడు ప్రజాస్వామ్యం, ప్రజారాజ్యం రద్దు అవుతుంది. అందరు కూడా గవర్నమెంటు సర్వెంట్సు అవుతారు. ఆర్థికంగా ఎవరి మీద ఆధారపడవద్దు. ఆర్థిక స్వాతంత్ర్యము కావాలని మిత్రులు అంటారు. ఆర్థిక స్వాతంత్ర్యం అంటే మానవ స్వాతంత్ర్యం. యిండివిడ్యువల్ రైట్సు, సోషల్ రైట్సు అని అంటారు. యిది యిండివిడ్యువల్ రైటు కాదు, పౌరహక్కు. ఊపిరితీయడానికి హక్కు వుంది. తీయడానికి లేదు అని చెప్పే అధికారం ఎవరికి వుంది ? మూడు రోజులలో చచ్చిపోవాలి అని చెప్పే అధికారముందా ? డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌తో ఫండమెంటల్ రైట్సు ఎగరగొట్టాలన్నారు. సమాజాభివృద్ధి కొరకు డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు సుప్రమసీ యివ్వాలి ప్రాపర్టీరైటుకు రీజనబుల్ లిమిటేషనుతో తప్పనిసరిగా తగ్గించడానికి అవసరమైన సుప్రమసి యివ్వాలి. అంతేగాని ఆర్టికల్స్ 14, 19, కొట్టివేసి, డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌తో యీ శాసనం చేస్తున్నాము గాబట్టి యివి అన్నీ ఎగిరిపోతాయంటే రాజ్యాంగం ఏమిటి ? మానవసమాజం ఏమిటి ? యిప్పుడున్నది ఏమి అయిపోతుందనే దాని గురించి తర్కించాలి. నేను ఒక పక్షంగా మాట్లాడడం లేదు. ఒకరిని ఖండించడం గాదు. మానవుడు పొరపాట్లు చేస్తాడు. మహాత్మగాంది గారు చెప్పారు హిమాలయన్ బ్లండర్సు చేశానని. ఎలక్షన్ అన్నప్పుడు Elections are nothing. Elections are very unimportant. Elections are simply too little before economic gains. గాబట్టి ఎలక్షన్స్‌లేకుండా ఎకనామిక్ ప్రోగ్రెస్ చేస్తామంటే అవి ఎబాలిష్ చేయాలి. ఎకనామిక్ ప్రోగ్రెస్ కావాలి. ఎలక్షన్స్ చేస్తువుండాలి. రెండింటికి సమన్వయం చేసుకుంటే ప్రజా ప్రభుత్వం గాని. అది లేకుండా యిది యిది లేకుండా అది అంటే ఎలా వుంటుంది ? నాగరికత లేని మానవుడి క్రింద

12.30 p.m. వస్తుంది. కాబట్టి ఈ రెండింటిని సమన్వయం చేసుకుని త్వరలోనే ఎలక్షన్సు పెడితే బాగుంటుంది. సిద్ధాంతరీత్యా నాలుగు సంవత్సరాలకే ఎలక్షన్సు తగ్గించినా సంతోషించవలసినటువంటి సందర్భం ఉందని మనవిచేస్తున్నాను. కేశవానంద భారతి కేసు వుంది. జుడిషియరివారు ఈ సందర్భంలో ఏమి ఇంటర్‌ప్రిటేషన్ చేసారు. వారు శాసనాదికారులు కారు. ఇది కాదని చెబితే మళ్ళీ మనం శాసనం చేసుకొనడానికి అవకాశం ఉంది. కాని మనం చేసినటువంటి శాసనానికి అర్థం చెప్పడానికి ఎవరు? దానికి ఒక అర్గనైజుడు కానిస్టిట్యూషన్‌ను నియమించాము. నేను కొట్టాను అని చెప్పి ఒక వ్యక్తి కేసుపెడితే నన్ను శిక్షించడానికి విచారణ జరగాలి. దానికి సాక్ష్యాలు కావాలి, రికార్డు కావాలి. అవన్నీ చూసి జడ్జిమెంటు

చెప్పాలి. ఆ జడ్జి నీవు నియమించిన వాడే. రాజ్యాంగ అధికారం నీద్వారా వెళ్ళిన తర్వాత ఇండిపెండెంటుగా ఫంక్షను చేయాలని పెట్టుకున్నాము. బేసిక్ ఫీచర్సు ఆఫ్ ది కాన్‌స్టిట్యూషనును ఎవరూ ముట్టడానికి వీలులేదని కేశవానంద భారతి కేసులో తీర్పు చెప్పారు. ఎలక్షను లేదు, నేనే చిరకాల ప్రసిడెంటును, నేను పార్లమెంటును నడుపుతాను అనే విషయాలు చెప్పడానికి వీలులేదని వారు తీర్పు చెప్పారు. ఇప్పటికి అది ఉంది. దానిని మార్చండి. జడ్జీలను మార్చ వచ్చు కదా ? అనేక వింతయిన మాటలు వింటున్నాము. ఈ ఎమర్జన్సీలో సెన్సారుషిప్ ఉంది. ఎమర్జన్సీలో అరాచక పరిస్థితులు వస్తున్నాయనే కారణాన పెట్టారు. ఇప్పుడు కన్‌సాలిడేషన్ ఆఫ్ ది గెయిన్స్ అఫ్ ది ఎమర్జన్సీ అన్నారు. ఇచ్చట నేను రెండు లక్షల జనాభాకు ప్రతినిధిగా, ఎమ్.ఎల్.ఏగా ఉండి ఎన్నో విషయాలు మాట్లాడినా శ్రీ పరుశురామానాయుడుగారు మాట్లాడారని ఒకమాట పేపర్లలో వస్తుంది. తరువాత ఎలక్షన్సు వస్తున్నాయి. ప్రజలే మాకు తీర్పు ఇవ్వాలి కాదా. అటువంటప్పుడు ప్రజల కళ్ళకు కంతలు కట్టివేయడం మంచిది కాదని చెప్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. కోటయ్య (సంతనూతలపాడు):—అధ్యక్షా, సమసమాజం కోసం ప్రజాభ్యుదయ కార్యక్రమాలను చేబడుతున్న మన ప్రియతమ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీగారి నాయకత్వాన ప్రగతి పథంలో పయనిస్తున్న అభివృద్ధి ప్రజాశికలకు అడ్డుగోడలుగా నిలిచిన కొంతమంది అభివృద్ధి నిరోధకులు చీకటి తెరలను తొలగించి సకాలంలో సన్నకారు రైతాంగానికి, బలహీన వర్గాలవారికి, మారుతున్న సమాజానికి సరైన సమయంలో శ్రీరామరక్షగా తీసికొని వస్తున్నటువంటి ఈ 44వ రాజ్యాంగ సవరణను నేను హృదయపూర్వకముగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం):—అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణ, అనేది ప్రజలకు అవసరమైనప్పుడు చేయడం మంచిదే. కాని ఇప్పుడు రాజ్యాగం వ్రాసిన పెద్దలకు సరైన అర్హత లేదని, వారు నామినేటెడ్ పర్సన్సు అనీ, వారు బడాబడా పెట్టుబడిదార్ల తొత్తులని — కాబట్టి ఇప్పుడు ఈ రాజ్యాంగ సవరణ జరుగుతున్నదనే ధోరణిలో ఉంది. వారు స్వాతంత్ర్య సమరంలో త్యాగాలు చేసి జైళ్ళకు వెళ్ళినటువంటి మహా మేధావులు. అటువంటివారికి ఇటువంటి అపఖ్యాతి తప్పలేదు, ఎందుకంటే వారు నామినేట్ చేయబడ్డవారు కనుక. వారు ఎన్నుకొని ఉంటే వారికి అపఖ్యాతి వచ్చేది కాదు. మనకు అవసరమైనప్పుడు రాజ్యాంగాన్ని సవరించుకొంటున్నాము. ఇప్పుడు మనం ఏ సందర్భంలో సవరించుకొంటున్నాము? మన పార్లమెంటును మనం ఎక్స్టెండు చేసుకొని ఆ పీరియడులో రాజ్యాంగాన్ని సవరించుకొంటున్నాము. దీని ద్వారా రానున్న తరం వారికి విమర్శించడానికి మళ్ళీ అవకాశం కల్పిస్తున్నామని మనవి చేస్తున్నాను.. ఈనాడు రాజ్యాంగ సవరింపుకు సరైన సమయం కాదని మనవి చేస్తున్నాను. సిద్ధాంతం స్వతహాగా

ఏమీ లోపభూయిష్టం కాకుండా ఉండదని ఒక పెద్దమనిషి చెప్పారు. ప్రతి సిద్ధాంతంలో తరచి తరచి చూసినప్పుడు అందులో ఏదో ఒక లోపం తప్పకుండా కనిపిస్తూ ఉంటుంది. దానిని చిత్తశుద్ధితో ఆచరించి పాటించినప్పుడు, లోక కళ్యాణం కోసం దానిని ఉపయోగపెట్టినప్పుడు ఆ సిద్ధాంతానికి సరైన విలువ వస్తుంది లేకపోతే అది లోపభూయిష్టంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఇంత పెద్ద మార్పులు తేవడం, పార్లమెంటు సుప్రీం బాడీ అనడం, కోర్టులకు ఎలాంటి అధికారాలు లేవనడం జరుగుతున్నది. ఇలాగ ఎందుకు అంటున్నారో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడానికి అంటున్నారా లేక ప్రజాప్రభుత్వాన్ని అంతరింప చేయాలి —ఇదే ఆఖరి తరం వాళ్ళు కావాలనే ఉద్దేశంతో అంటున్నారో అర్థం కావడం లేదు. ఈ వేళ శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఆ పదవిలో వున్నారు. "ప్రజలను కన్న బిడ్డలలాగ చూసుకొంటున్నాను" అనే ధైర్యం వారికి ఉండవచ్చు కాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు పర్మనెంటు వారసులు కారు. రేపు ఎన్నికలు జరిగితే ఇందిరాగాంధీ గారు రాకపోవచ్చు. మన ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ వెంగళరావు గారు రాకపోవచ్చు. ప్రధానమంత్రిగారు ముఖ్యమంత్రిగారు ఈ విధంగా అధికారాన్ని కేంద్రీకృతం చేసుకున్న తరువాత రేపు ఏ రావణుడైనా అధికారంలోకి వస్తే అడిగేవారు ఎవరు? బ్రిటీషువారు ఏడిపించినట్లు మనకు అంతర్యుద్ధం రావలసిందేనా? అందుచేత అటువంటిది జరగకుండా ఉండడానికి అధికారాన్ని ఒకేచోట కేంద్రీకృతం చేయకుండా అధికార వికేంద్రీకరణ చేయాలి.

12.40 p.m. పరిపాలించేవారు వీరు. ఎవరైతే ప్రజానీకం ప్రతినిధులను పంపుతారో వాళ్ళదే అధికారంగా ఉంది. వాళ్ళు కొందరిని నియమించే అవకాశం ఉంది. వాళ్ళు జడ్జీలను నియమించారు. వాళ్ళు తప్పు అంటే తప్పే. అలాంటి సత్ సాంప్రదాయం ఉంటే, అది లేకుండా చేయడం అంటే దీని వెనుక పటిష్టమైన వ్యవహారం ఏదో ఉన్నదని అందరికి వస్తుంది. ఈ ఏంటీ నేషనల్ ఏక్టివిటీస్ అంటే ఏమిటో అర్థం తెలియడం లేదు. దానికి సరైన అర్థం చెబితే బాగుంటుంది. ఇవాళ పదవిలో ఉన్నటువంటి వారు చేసిన తప్పులు ఏమన్నా చెప్పినప్పుడు నేను ఏంటీ నేషనల్ అవుతున్నాము. అలాంటిది చెప్పే హక్కులు లేకుండా పోతున్నాయనే భయం కలుగుతోంది. ప్రభుత్వంవారు సరైన నిర్వచనం చేసి సరైన బాధ్యత తీసుకొన్ననాడే ప్రజలు క్షమిస్తారు. దీనిని సద్వినియోగం చేసినవారు కారని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికైనా తన సేనల్ని తరలించవచ్చు. ఇదిమన రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. ఈ విషయమై కేంద్రప్రభుత్వం మన రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించిందా? రాష్ట్రప్రభుత్వాలు దీనికి అంగీకరిస్తాయా? ఈ అధికారం వాళ్ళ చేతులలోనే ఉంటే రాబోయే విపరీత పరిణామాలకు రాష్ట్రాలు ఏమి కావాలి? కేంద్రంపై రాష్ట్రాలకు ఎటువంటి అభిప్రాయం ఉంటుంది. వాళ్ళు ఎందుకు ఈ మార్పు తెస్తున్నారు. దీని వెనుక ఏమన్నా చరిత్ర ఉన్నదా అన్న అనుమానం కలుగుతున్నది. కేంద్రానికి రాష్ట్రానికి ఉన్న

అవినాభావ సంబంధాన్ని అనుమానిస్తున్నారా అనిపిస్తున్నది. మన లెజిస్లేషన్ బజారు పాలైందేమో ఆలోచించండి. 5 సంవత్సరాలు పోయి 6 సంవత్సరాలు చేసుకున్నారు. ఇంకా ఎక్స్‌టెంషన్ చేసుకుంటున్నారు. ఇలా అధికారం ఇస్తే అధికారం వదిలేట్లు లేరనే అభిప్రాయం కలుగుతోంది. ఈ ప్రజాప్రతినిధులు సద్భావంతో లేరు. ఈ కుర్చీలకే అతికిపెట్టుకోవాలని చూస్తున్నారు, అనుకొంటున్నారు. ఎన్నికలు పెట్టాలి. కోపరేటివ్ బ్యాంకులకు నామినేషన్ చేస్తామంటే ఇంక ఎన్నికలు అధికార వికేంద్రీకరణ ఎక్కడ చేస్తున్నాము. ప్రతి అధికారం ముఖ్యమంత్రిగారికే ఉండాలంటే ఇది ప్రజాస్వామ్యం యొక్క ఉద్దేశ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు ఇచ్చిన వారే కనక ఉంటే ఇలాంటి దానికి కాదు ముందుగా మేము త్యాగాలు చేసింది అనేవారు. పాపభీతితో అయినా చేయాలి. ప్రజల యొక్క ఆమోదంతో నిర్ణయం తీసుకొంటాము అనుకోవాలి. అధికారాలు పెంచుకొని ఫండమెంటల్స్‌కు ప్రమాదం రాకూడదు. ప్రియంబుల్‌లో మార్పు చేయడంలో ఉద్దేశ్యం ఏమిటి? సోషలిస్టు పేట్రన్ సొసైటి అని ఉండాలి అంటున్నారు. ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లాము. ఇన్ని రోజులు మనం సోషలిజంకు ప్రయాణం చేయలేదా? ఇందులో వ్రాసుకున్నంత మాత్రాన జరుగుతుందా? మనం చిత్తశుద్ధితో వ్యవహరించినప్పుడు మాత్రమే జరుగుతుంది గాని కేవలం వేషాలు వేసినంత మాత్రాన జరగదు. హాజిమస్తాన్ ఎవరి అండలో పెరిగాడు. వాళ్లను మన చేతులలోనే పెంచి పెద్ద చేశాము, ఇప్పుడు వాళ్లు చిన్న పెట్టుబడిదారులుగా పెరుగుతున్నారు. ఇంకా ఏదో సోషలిజమ్ తెస్తాము అంటున్నారు. మీరు సోషలిజమ్‌లోకి అయినా ప్రయాణం చేయండి.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపురం) :—అధ్యక్షా, ప్రభుత్వ తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తాను. 1947లో స్వాతంత్ర్యం సంపాదించుకొన్నాము, వెంటనే రాజ్యాంగ పరిషత్తు ఏర్పరచుకొన్నాము. రాజ్యాంగం రచించుకొన్నాము. రాజ్యాంగాన్ని రచించినవారు, రూపొందించిన వారు బ్రిటీషు కెనడా, ఐరిష్ రాజ్యాంగాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ వ్యవస్థను తయారు చేయడం జరిగింది. అందువల్ల మన రాజ్యాంగ వ్యవస్థ బ్రిటిషు పద్ధతిపై ఆంగ్లోసాగ్జన్ పద్ధతిపై పూర్తిగా ఆధారపడింది. ఆనాటి లక్ష్యాలు వేరు. ఇప్పుడు రోజులు మారాయి. పరిస్థితులు మారి, ప్రజల కోరికలు ఆశయాలు పూర్తిగా మారాయి. "Old order changeth yielding place to new. Lest one good custom should currupt the whole world". reflects the truth, that a concept which was conceived as progressive, after lapse of time becomes a stumbling block for the progress of the people or Nation. Society is not static and has an orgonic growth and change in the perspective.

12-50 p.m. The Constitution itself provides for amendments, which is a provision made to meet the further contingencies, a provision of flexibility. Should any frame work or Constitutions be rigid, it arrests, a nation's need and growth. It would be but proper to recall, to our memory the words of Jefferson that "each generation as a distinct nation, by majority will, bind themselves, but none bind the succeeding generations more than the inhabitants of the other country." Even within a short span of one and half years, amendments to Constitution became necessary to over-ride the difficulties arising on account of the udgement in "Kameshwar Singh VS. State of Bihar". మనం ఇప్పటికి 43 సవరణలు చేసుకొన్నాము. ఇది 44వ సవరణ. బలహీన వర్గాల ఆర్థిక, సాంఘిక పరిస్థితులు మెరుగుపరచడానికి ఈ సవరణ అగత్యం ఏర్పడింది. సాంఘిక సంక్షేమం, సమసమాజ నిర్మాణమే మన ధ్యేయం. అందువల్లనే మన రాజ్యాంగం ప్రియాంబుల్‌కు సోషలిజం అనే పదం చేర్చబడింది. మనది సెక్యులర్ దేశం, అన్ని మతాలను సమానంగా ట్రీట్ చేస్తున్నాము, అందువల్ల సోషలిస్టు, సెక్యులర్ అనే పదములు ప్రియాంబుల్‌లో చేర్చడం జరిగింది. మనది ప్రజాస్వామిక దేశం. మనకు స్వేచ్ఛ యున్నది. స్వతంత్ర్యం యున్నది. స్వేచ్ఛ స్వాతంత్ర్యం యున్నదని ఎవరైనా ఎలాగైనా ప్రవర్తించాలి అని కాదు. మన ప్రజాస్వామికంలో కొన్ని హద్దులు, నియమాలు ఉన్నాయి. అవి దాటితే దేశానికి తీరని ప్రమాదం ఏర్పడుతుంది. కొందరు ఎల్లప్పుడు హక్కుల గురించి మాట్లాడుతారు. వారి బాధ్యతలు, విధులు మరచి పోయి ప్రవర్తిస్తారు, అందువల్ల మన రాజ్యాంగచట్టంలో హక్కులతో పాటు విధులు బాధ్యతలు కూడా చర్చించడం జరిగిందని మనవి చేస్తున్నాను.

Fundamental Rights and directive Principles which are incorporated in Constitution, in actual life, come in conflict whenever such a thing happend; the Directive Principles suffereed a defeat in the hands of fundamental rights, carried to corner. Thus the Directive Principles lose their significance in working. It is to secure the Directive Principles a proper place, the need for constitutional amendments has arisen. The best way to resolve the conflict without sacrifice of benefits of both, is to change Fundamental Rights into Fundamental Duties and retain Directive Principles as it is and work out, without stressing on wording, but rendering judgments in their spirit of securing benfits of both phases. ఈ ఎమెండుమెంటు చేర్చడం వల్ల ఫండమెంటల్ రైట్సుకు అధిక్యత వస్తుంది. The Writ, a powerful weapon in the hands of judiciary to check executive excesses, has been extensively misused by anti-social elements and by others even on flimsy grounds. The evils of excess of rights flowing from writs, needs the curtailment of those powers. Tribunals set up to resolve service matters will be an effective and efficicent remedy

in that regard. The amendments under contemplation are intended to secure optimum benefits to each and every one. The citizens with foresight should give unstincted support to it. ఈ 44వ రాజ్యాంగ సవరణ వల్ల మన దేశం పటిష్టం అవుతుంది, మన ప్రజాస్వామ్యం శక్తివంతం అవుతుంది, మన దేశ భద్రత, దేశ సమైక్యత పతిష్టత అవుతుందని మనవిచేస్తున్నాను, ఇటీవల కొంతమంది ఈ పార్లమెంటుకు సవరించే హక్కు లేదని అంటున్నారు, పార్లమెంట్ ఈజ్ సుప్రీమ్. 1971 పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ మానిఫెస్టోలోనే రాజ్యాంగం సవరించే హక్కు యివ్వడం జరిగింది. ఇదే పార్లమెంట్ ఈ సవరణ చేస్తూ యున్నది. అయితే పొడిగించిన పార్లమెంట్‌కు ఈ హక్కు లేద కొందరు అనకపోలేదు. రాజ్యాంగ చట్టంలో ప్రొవిజన్ యున్నది. ఆ ప్రొవిజన్ ప్రకారం పొడిగించారు, పొడిగించే హక్కు లేదని అనడం సబబు కాదని మనవి చేస్తున్నాను. కొంత మంది రెఫరెండం పెట్టాలి అంటారు. అది సులభమైన వాదం కాదు. రిఫరెండం అనేది మన రాజ్యాంగంలో లేదు. అది ఆచరణ యోగ్యం కాదు. అది చాల కష్టం. అందువల్ల రిఫరెండం పెట్టాని ప్రజాభిప్రాయం తీసుకోవాలి అని అనడంలో ఫోర్స్‌లేదు, సరైన కారణం లేదని మనవి చేస్తున్నాను, కొంతమంది హైకోర్ట్స్ అధికారాలు చాల పరిమితమై పోయినాయి అన్నారు. ఇప్పటికే కోర్టులలో చాల కేసులు పేరుకొని డిలే అవుతున్నది. ట్రిబ్యునల్స్ పెడుతున్నారు. ట్రిబ్యునల్స్ పెట్టినందువల్ల లాభమే గాని నష్టం లేదు. వారికి హైకోర్ట్ జడ్జెట్ క్వాలిఫికేషన్స్ ఉంటాయి. వారు కూడ వారి యొక్క డ్యూటీస్ సక్రమంగా నెరవేరుస్తారు. సర్వీస్ మాటర్స్ వగైరాలు ఈ ట్రిబ్యునల్స్‌లో పరిష్కారం కావడం సులభం అని మనవి చేస్తున్నాను. ఆల్ యిండియా జుడిషియరి సర్వీసెస్ పెట్టాలి. అది పెడితే దాని యొక్క యిమేజ్ పెరుగుతుంది. ప్రజలు అనుకొన్న కోరికలు వారి ఆశలు, వారియొక్క అభ్యుదయం, వారి యొక్క అసమానతలు తొలగిపోవడానికి ఈ రాజ్యాంగం వల్ల వీలు ఉన్నదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి (కమలాపూర్):—అధ్యక్ష మహాశయా, ఈ ఎమెండ్‌మెంట్ వల్ల అసలు రాజ్యాంగము లేకుండా పోతున్నదా అనే అనుమానం కలుగుతున్నది. దానికి ఎన్నో నిదర్శనాలు ఈ 44 వ ఎమెండ్‌మెంట్‌లో ఉన్నాయి. అయితే రాజ్యాంగమునకు యింత తొందరగా యింత హారీగా ఎందుకు ఎమెండ్‌మెంట్స్ పెట్టవలసి వచ్చినది, దానికి కారణాలు అడిగితే కాంగ్రెస్ పార్టీవారు, ముఖ్యంగా ఇందిరాగాంధీ, సోషలిజం, సమాజంలో అట్టడుగున ఉన్న బీదవాడు. అని ఈ రెండు సమాధానాలు చెప్పుకుంటూ వస్తున్నారు. ఇన్ని రోజులు సోషలిజం ఎటు పోయింది? సోషలిజాన్ని అమలు పరచడంలో ఏ శాసనసభ, ఏ పార్లమెంట్, ఏ కాన్‌స్టిట్యూషన్ అడ్డు వచ్చినదని అడుగుతున్నాను. కాన్‌స్టిట్యూషన్ అంటే విలువ అయిన గొప్ప విషయం. ధర్మో

**రక్షతి రక్షితః:** రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే ఆ రాజ్యాంగం మనలను రక్షిస్తుంది మనలను ఎమ్.పి. లను చేస్తుంది. ఎమ్.ఎల్.ఎ. లను చేస్తుంది. మినిష్టర్లను చేస్తుంది. ప్రైమ్ మినిష్టర్లను చేస్తుంది. దేశాన్ని సుభిక్షంగా నడుపుకోవచ్చు 10 ఏండ్ల నుంచి రాజ్యంలో ఉంది. వాళ్ల నాయన కాలంలో రాజ్యం ఉండె.. ఏమైనా గాని యివన్ని అలహాబాద్ హైకోర్ట్ తీర్పు అయిన తరువాత దిగివచ్చినవి. మేము తు.చ. తప్పకుండా అమలు పరచాలి అని మేము కూడ మీతో పాటు చేతులు ఎత్తాము. 20 పాయింట్ ఫార్ములా, సోషలిజం అంటే చాల సంతోషించాము. దీనిలో కొన్ని ఎమెండ్మెంట్స్ చూస్తే చాల విచారకరంగా యున్నది. కాన్స్టిట్యూషన్లో మౌలిక విలువలు లేవని క్రొత్త నినాదం తీస్తున్నారు. కాన్స్టిట్యుయంట్ అసెంబ్లి కూర్చున్నప్పుడు ఎంతో కష్టపడి కాన్స్టిట్యూషన్ ప్రిపేర్ చేశారు. 395 ఆర్టికల్స్తో మూడు సంవత్సరాలు, ఫ్రీడమ్ ఫైటర్స్, యింటలెక్చుయల్స్ కష్టపడి 7600 ఆమెండ్మెంట్స్ మూవ్ చేశారు. అంత విలువ అయిన కాన్స్టిట్యూషన్కు విలువలేదు అంటున్నారు. మాకు యిక్కడ ఒక గంట కూడ యివ్వలేదు. ఎక్కడకు పోతున్నాము, పాకిస్తాన్కు పోతున్నామా చైనాకు పోతున్నామా? ఇట్లా బలవంతంగా కూర్చో పెట్టి అమెండ్మెంట్స్ తీసుకుంటే ఏమి లాభం? క్షుణ్ణంగా చర్చించండి. మీ రాజ్యం మీకు ఉంటుంది మీ కుర్చీ మీకు ఉంటుంది, మాకు ఎట్లా వస్తుంది? మీ కొడుకులకు ఉంటుంది. అది కూడ మేము అగ్రీ అవుతాము. ప్రజా స్వామ్యం అని చెప్పుకు నేటప్పుడు దానికి తగ్గ పనులు కొన్ని చేయాలి కదా రాజ్యాంగానికి సవరణ చేస్తే అధికారం ఈ శాసనసభకు కాని ఇప్పటి పార్లమెంటుకు కాని ఉందా? a lready time-barred Parliament. You have no right. రాజ్యాంగ సవరణ అనేది ఇతర దేశాలలో ఏట్లా చేస్తారో కూడా చూడాలి కదా. కాన్స్టిట్యూయంట్ అసెంబ్లీని పిలిపించి ఫలానా మార్పులు కావాలి అని అడుగవచ్చు. ఫలానా మార్పులు అవసరం అని ప్రజలతో చర్చించవచ్చు. ఏవరైనా మీటింగు పెట్టుకాడానికి ఇప్పుడు అవకాశం ఉందా? ఇక్కడ కూర్చుని ఏదో మాట్లాడడం కాదు. ఏవరు మీటింగు పెట్టుకోవాలన్నా మీసా క్రింద తీసుకుపోతున్నారు కదా. సత్యం చెప్పుకోడానికే అవకాశం లేనప్పుడు రాజ్యాంగ సవరణపై చర్చఏమిటీ? మిగత దేశాలలో ఏట్లాజరుగుతున్నదో చూడండి. ఉదాహరణకు ఆస్ట్రేలియాను తీసుకోండి. ఉభయ సభలలోను రాజ్యాంగ సవరణను క్షుణ్ణంగా చర్చ జరిగిన తరువాత ఉభయ సభలు సవరణను పాస్ చేసిన తరువాత తిరిగి ప్రజలకు దానిని రిఫర్ చేయవలసి ఉంది. అప్పుడు కూడా మెజార్టీ వస్తేనే రాజ్యాంగ సవరణ పాసైనట్లు రాజ్యాంగ సవరణ పాసైనట్లు, ఇప్పటి మన పార్లమెంటు టైం బార్డ్ పార్లమెంటు ఐనప్పటికి మాకు అధికారం ఉంది అంటున్నారు. భూసంస్కరణలు తీసుకురావడానికి సోషలిజం తేవడానికి

ఈ సవరణలు కావాలి అంటున్నారు. ఆస్ట్రేలియాలో పరిస్థితి వేరు. ఆస్ట్రేలియాలో పార్లమెంటు ఉభయ సభలు సవరణలు పాస్ చేసి 32 సార్లు ప్రజలకు రిఫర్ చేసారు. పార్లమెంటు సుప్రీం అంటున్నారు ఇక్కడ. రైటే. గోఖలే 1-00 pm.
గారు ఇంకా ముందుకు వెళ్లి పార్లమెంటు సావరిన్ అంటున్నారు. Not only supreme, it is sovereign. ఇదెక్కడి అన్యాయం? సావరానిటీ అనేది ప్రజలలో ఉండేది. Sovereignty lies with the people. In the olden days it was with the king or queen. I dispute here. You can accept supremacy of Parliament but not sovereignty. Don't go to that extent. People are severign in this country. నరసారెడ్డి గారు సావరిన్ అంటే ఎట్లా పోషలిజం, సావరిన్ రెండు అవుతారా? Take the example of Australia. 32 సార్లు ఆస్ట్రేలియాలో పార్లమెంటు సవరణలు పాస్ చేసి ప్రజలకు పంపిన తరువాత వాటిలో 7 సార్లు మాత్రమే ప్రజలు పాస్ చేశారు. మిగతా 25 సార్లు పాస్ చేయలేదు. వారు సావరిన్ పీపుల్‌గా 25 సార్లు రిజెక్ట్ చేసారు. ఇక్కడ మనం సుప్రీం, సావరిన్ అనుకునే పార్లమెంటు ఆస్ట్రేలియాలో 32 సార్లు రాజ్యాంగ సవరణలు పాస్ చేసి ప్రజలకు పంపితే 2 సార్లు అక్కడ ప్రజలు 27 సార్లు రిజెక్ట్ చేశారు. ఏ విధంగా మనం సుప్రీం? మనం రాజ్యాంగ సవరణ పాస్ చేయడంతో అయేది కాదు. ఇట్లాగే చివరవరకు పోతుంది. చరిత్ర చెబుతున్న విషయం. ప్రజలకు రిఫరెండెం ఏమిటి అంటున్నారు? కేరళ అసెంబ్లీ తీసివేసినప్పుడు అప్పట్లో ప్రజలు అవసరమైనారు. గోవా విషయం తీసుకోండి. నేను చెప్పేది పార్లమెంటు సుప్రీం అనే విషయం కాదు—ఏదైనా ఫండమెంటల్ ఛేంజి చేయవలసినప్పుడు కాన్‌స్టిట్యుయంట్ అసెంబ్లీనైనా పెట్టుకోవాలి. ప్రజలకు రిఫర్ చేయాలి. గోవా మనతో 1963 లో కలిసిన తరువాత జరిగింది? ఏమిటి మేము ఎలక్షన్ మానిఫెస్టోలోనే రాజ్యాంగ సవరణలు విషయం చెప్పాం అంటున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ:- 1971 లోనే చేయవలసింది ఇంతవరకు ఆలస్యం చేసారు అని అడగండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—ఎందుకు ఆలస్యం చేసారు? ఆ చాప్టరు అంతా ఉంది. గోవా మనతో కలిసిన తరువాత గోమంతక్ మహారాష్ట్ర పార్టీ అధికారంలోనికి వచ్చింది. మేము గెలిచి పవర్‌లోనికి వస్తే మహారాష్ట్రలో కలుస్తాం అని వారు చెప్పారు. వారు గెలిచారు, అధికారంలోనికి వచ్చారు. తరువాత కాంగ్రెసు పార్టీ కాదన్నారు. Again in 1966 Parliament has decided to put it for referundum, మరల రిఫరెండంకు వచ్చింది. రిఫరెండంలో గోవా సపరేట్‌గా ఉండాలని వచ్చింది. దానితో గోవా మహారాష్ట్రతో కలుపకుండా సపరేట్‌గా ఉంచారు. మరల ఎన్నికలు వచ్చాయి. గోమంతక్ పార్టీ విజయం సాధించింది. మౌలికమైన విషయాలు వచ్చినప్పుడు కాంగ్రెసు పార్టీ ప్రచారానికి వాటికి

పొంతన వద్దని చెబుతున్నాను. అవి కలువని విషయాలు. మౌలికమైన మార్పులు తెచ్చేటప్పుడు ప్రజల కన్సెంట్ కావాలి. కాంగ్రెసు పార్టీకి కాని పార్లమెంటుకు కాని ఈ సవరణలు తెచ్చే అధికారం లేదు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉంటే ఎన్నికలంటే ఎందుకు భయపడాలి? Why do you prolong it for six years. why don't you go in for elections. There is no answer. ఈ విషయం శ్రీ కృష్ణ గారు కూడా చెప్పారు. Let me quote Dr. Ambedkar. 'The purpose of Constitution is not merely to create the organs of the State but to limit their authority, because if no limitation is imposed on the authority and the organs, there will be complete tyranny and complete oppression. That is what Dr. Ambedkar said ఫండమెంటల్ రైట్స్, డైరెక్టివ్ ప్రిన్సిపల్‌తో పాటు ఫండమెంటల్ డ్యూటీస్ అని ఒకటి చేర్చారు. డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఫండమెంటల్ రైట్స్‌ను ఓవర్‌రైడ్ చేస్తాయని ఒక సవరణ. ఫండమెంటల్ రైట్స్ ఛాప్టర్ 3 పూర్తిగా ఎగిరిపోయింది. డ్యూటీస్ మాత్రం చేస్తూ ఏ రైట్స్ లేని సిటిజన్ మిగిలాడు.

There are no fundamental rights.

శ్రీ పి. నరసారెడ్డి:—ఫండమెంటల్ రైట్సు అసలే లేవంటే ఎట్లా? ప్రాపర్టీ రైటు ఉంది కదా.

శ్రీ కె. రంగదాసు:—ఫండమెంటల్ రైట్సు అంటే ఒక్క ప్రాపర్టీ మాత్రమేనా?

శ్రీ పి. జనార్దనరెడ్డి:—9 వ షెడ్యూల్ అనేది ఒకటి ఉంది. అందులో చేర్చిన తరువాత ఏ రైట్సు మిగలవు. 9 వ షెడ్యూల్‌లో చేర్చి మీసా క్రింద అందరిని అరెస్టు చేసారు. భూసంస్కరణ చట్టాలన్నీ 9 వ షెడ్యూల్‌లో చేర్చారు. అది ప్రాపర్టీ రైటుకు సంబంధించినదే. 9 వ షెడ్యూలు ఉన్నంతవరకు రైటు టు ప్రాపర్టీ ఉంది అనుకోవడం వట్టి భ్రమ. There is no right to property in this Constitution when there is 9th schedule. You can leave property to any extent. నీకు రెండు లాల్చీలే ఉండాలి, అంతకు మించి ఉండకూడదంటే చట్టం చేసి 9 వ షెడ్యూలులో చేర్చవచ్చును. ప్రాపర్టీ రైటు అనేది ఎక్కడా మిగలదు. బిర్లాలు, టాటాలు ప్రాపర్టీ పెట్టుకోలేదా అంటే రాజ్యాంగంలోని ఫండమెంటల్ రైటు వల్ల కాదు, ఇందిరా గాంధీ చలువ వల్ల. There is no difference between property and power. మొత్తం రెండు గంటలైనా మాకు ఇవ్వకపోతే 59 సవరణలపై మాట్లాడాలి కదా.

1-10 pm. శ్రీ కె. రంగదాసు:—బి.ఏ.సి. లో ప్రతిపక్షంలోని వారికి ప్రతివారికి అర్ధ గంట తక్కువ కాకుండా ఇస్తామని వాగ్దానం చేసారు. క్లాజు 59 చాల ప్రమాదకరమైనది. ప్రెసిడెంటుకి పవర్స్ ఇచ్చినారు.

పార్లమెంటుకి అసెంబ్లీలకు ఇది సెల్ఫు ఇమ్మోలేషన్. మీకు సిరే ప్రమాదంలో పడుతున్నారని మనవి చేస్తున్నాను. ప్రెసిడెంటుకు అధికారాలు ఇచ్చిన తరువాత వారు ఇక మనలని అడగరు. క్లాజు 54లో మునుపు కేబినెటుకు ప్రెసిడెంటు గారికి ఏదైనా అడ్వయిజ్ చేయవచ్చు అని ఉంది. కాబినెటు ఎడ్వయిజ్ చేస్తేనే ప్రెసిడెంటు ఏక్టు చేయాలి. అక్కడ కాబినెటు ఇందిరాగాంధీ. ఇక్కడ కాబినెటు వెంగళరావు. అందుచేత వారు కాన్‌స్టిట్యూషన్‌ని ఏ విధంగా ఎమెండు చేసు కోదలచుకున్నా వారు పార్లమెంటును పిలవనక్కరలేదు. అసెంబ్లీని పిలవనక్కర లేదు. నేనే కానూన్ చేయాలి, నేనే ఎగ్జిక్యూటు చేయాలి, నేనే విచారణ చేయాలి అని అంటే ఇక దేశంలో జుడిషియరీ ఉన్నదా అని నేను అడుగుతున్నాను. చెక్స్ అండ్ కౌంటర్ చెక్స్ ఉండాలి. ఫిజిక్సు సైన్సులో every thing is relative How can Politics be absolute when things are changing? ఈ ఎమెండుమెంట్సు ఎవరికొరకు చేశారో తెలియను. కామన్‌మేన్ కొరకు చేశాము అని అంటారు. పేదవారికొరకు చేశాము అని అంటారు. అది ఎక్కడా కని పించదు. పేదలనాన్ని ఎవరు పోగొట్టవద్దన్నారు? శ్రీకృష్ణగారు బాగా చెప్పారు. వారిని అప్రిషియేటు చేయాలి. నర్సారెడ్డి గారు, వెంగళరావుగారు ఢిల్లీపోయి శ్రమపడి దీనిని తీసుకు వచ్చారు. పేదవాడు ఏమి బాగు పడుతున్నాడు. బస్సు క్రిందపడి ఇద్దరు చనిపోయారు. కట్టుకోవడానికి గుడ్డలు లేక వారు ఆకులు కప్పు కొని త్రోవలో పడుకొంటే అవి ఏవో చెత్త కుప్పని అనుకొని డ్రైవరు వారిమీద నుంచి బస్సునడిపాడు. వారు చనిపోయారు. చాల విచారకరం. ఇక ఇంజనీ రింగు డిప్లమా హోల్డరు హోటలులో విషం తీసుకొని చనిపోయాడు. మరి అతనికి పని చేసే హక్కు లేదా. సుబ్బారెడ్డిగారు Proleterien dictatership గురించిచెప్పారు. French కమ్యూనిస్టు పార్టీ ప్రొలటేరియన్ యిజం డిక్టేటర్ షిప్‌ను వదులుకున్నారు. చరిత్రేమారింది కనుక మాసిద్ధాంతాలు మార్చుకున్నాము అన్నారు.........

శ్రీ వి. శ్రీకృష్ణ:—ప్రొలటేరియట్ డెక్టేటర్‌షిప్ అంటే డిమొక్రసీ అండర్ ది లీడర్‌షిప్ ఆఫ్ ది వర్కింగ్ క్లాసెస్. దాని సెన్స్ ఏమి మారదు.

శ్రీ పి. జనార్దన రెడ్డి:—డిక్టేటర్‌షిప్ అంటే నియంతృత్వం. నియంతృ త్వానికి నేను వేరే భాష్యం చెబుతాను అంటే నేను ఒప్పుకోను. నియతృత్వం అంటే నియంతృత్వమే. నియతృత్వ దేశాలు అన్నీ ప్రజాస్వామ్యం ఎడాప్టుచేస్తూ ఉంటే మనకు ఏమి బుద్ధిపుట్టిందో మనం ఇలా చేస్తున్నాము.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురుజాల):—అధ్యక్షా, రాజ్యాంగానికి తలపెట్టిన నూతన సవరణలను మేము అంగీకరిస్తూ ఇంకాకొన్ని ఇందులోచేర్చవలసిన సవరణలు రాలేదని ముందుగా మా పార్టీ తరఫున మాట్లాడిన శ్రీకృష్ణగారు చెప్పారు. తరు వాత మాట్లాడిన జనార్దనరెడ్డిగారు మొదలైన కొంతమంది ప్రజాస్వామ్యానికి ఏదో

ముప్పువస్తోంది అన్నట్లుగా చెబుతున్నారు. గత 2, 3 సంవత్సరాలుగా దేశంలో జరుగుతున్న ఆందోళన దేశంలో ప్రజాతంత్ర శక్తులు, వామ పక్షాలు చేస్తూ ఉన్న ఆందోళన మన అందరకు తెలుసు. ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇవ్వ వలెనా, డైరెక్టు ప్రిన్సిపుల్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెనా అనే దానిమీద జరిగిన తీవ్రవాదోపవాదములు ప్రమాదమైన భాగములు. దేశంలో ఉండేటటు వంటి మితవాద శక్తులు అన్నీకూడా డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కి వ్యతిరేకంగా ఆందో ళన సాగిస్తూ వచ్చాయి. ఇదివరకు వున్న రాజ్యాంగమును మేధావులే తయారుచేసి వుండవచ్చు. కాని ప్రపంచములో వస్తున్న, దేశములో వస్తున్న రాజకీయ పరిణామాలను చూసినపుడు ఆ రాజ్యాంగ చట్టము శిలావిగ్రహ మువలె కదిలించడానికి వీలులేదని, మార్పు చేయడానికి వీలులేదని చెప్పడము చాల హాస్యాస్పదమైన విషయము. జనార్థన రెడ్డిగారి తండ్రి వీరిమాదిరి క్రాఫింగ్ పెట్టుకొన్నారా? కళ్లజోడు పెట్టుకున్నారా? కనుక దేశములో వస్తున్న మార్పులకు అనుగుణముగా కొన్ని మార్పులు తప్పనిసరిగా వస్తాయి. దానికనుగుణముగా రాజ్యాంగము సవరించబడాలి. ఆదేశిక సూత్రాలకు ప్రాధా న్యత కల్పించబడాలి. ప్రపంచ గమనము ఆగడానికి వీలులేదు. ముందుకు పోవాలి. 3, 4 సంవత్సరములు భూసంస్కరణల బిల్లులు తీసుకువస్తూవుంటే హైకోర్టు, సుప్రీమ్ కోర్టువరకు పోతూ వున్నారు. బొగ్గు గనులను జాతీయము చేయాలంటే కోర్టులకు పోతారు. కనీస విప్లవాత్మక మార్పులు తీసుకువద్దామన్నప్పటికి ఫండ్ మెంటల్ రైట్స్ అనే పేరుతో కోర్టులలో సవాలు చేయడం జరుగుతున్నది. కోర్టులలో పెట్టుబడిదారీ వర్గానికి, ఫ్యూడల్ ఎలిమెంట్స్‌కి ఎక్కువ ప్రాముఖ్యత వుంది. కాబట్టి ఆ జడ్జీలు యిచ్చే తీర్పులు కూడ ప్రాథమిక హక్కులకు భిన్నమనే పేరుతో చేసిన సంస్కరణలకు దెబ్బ కొడుతూ వస్తున్నవి. పార్లమెంటు కాని శాసన సభలు కాని ఏ అభివృద్ధి కార్యక్రమము చేయాలన్నా ప్రాథమిక హక్కులనే పేరుతో అడ్డు తగలడం జరుగుతున్నది. గోలక్‌నాథ్ కేసు తీర్పు గాని, తరువాత వచ్చిన తీర్పులవల్ల కూని ప్రతి చట్టము కొన్ని సంవత్సరాలు అడుగున పడివు న్నాయి. ఫండమెంటల్ రైట్స్‌కి ప్రభుత్వము దెబ్బ కొట్టినదని మిత్రులు జనా ర్దనరెడ్డిగారు అంటున్నారు. ఆస్తి హక్కు లేదని చెబుతున్నారు. ఈ బిల్లులో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కి ప్రాధాన్యత యిస్తూ తీసుకువచ్చారు. కాని అంతకంటె ఏమీ లేదు. Article 31-C as presently worded saves only laws giving effect to the directive principles specified in clause (b) and clause (c) of article 39 from attack on the ground of infring- ment of fundamental rights contained in Article 14, 19 and 31. The amendment seeks to widen the scope of Article so as to cover all the directive principles enumerated in Part IV. అందువల్ల అస్తి హక్కు పైన

1-20 p.m. ఏమీ చేయలేదు. దోచుకోవడానికి ఇంకా రాజ్యాంగరీత్యా అవకాశము వుంది.

ఆస్థి హక్కును తొలస్తు సవరణలు తీసుకురావాలని మేమి చెబుతున్నాము. ఫండు మెంటల్ రైట్స్‌కి గ్యారంటీ ఈ రాజ్యాంగము ఇస్తోంది. దానిని కూడా తీసి వేయ డానికి సవరణలు తీసుకురావాలి. ప్రజలకు అవసరమయిన ఏమంచి కార్యక్రమము చేయాలన్నిప్పటికి ఫండ్‌మెంటల్ రైట్స్ అనే పేరుతో వ్యతిరేకత వస్తున్నది కాబట్టి డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కి ప్రాధ్యానత యివ్వాలనే దీనిని తీసుకు వచ్చారు. దీనివల్ల పూర్తిగా డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ అమలు జరగడానికి అవకాశము ఉందని భావించడం లేదు. దీనిని యింకా వైడెన్ చేయాలి. ఆస్థి హక్కు పోయిందని చెప్పడం శుద్ధ పొరపాటు. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కి ప్రాధాన్యత యిస్తూ తీసుకు వచ్చిన ఈ బిల్లు ఆమోదయోగ్యమైనది. అందరూ అంగీకరించవలసినది. ప్రభు త్వానికి ఇంకా ధైర్యము వుంటే, వీలుంటె డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ అమలు జరగ డానికి ఈ క్లాజు ఆ స్కోప్‌ని వైడెన్ చేస్తు సవరణలు తీసుకువస్తే చాల సంతోష ముగా వుంటుంది. సవర లు చేసే అధికారము ఈ పార్లమెంటుకు లేదు. కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లి కాన్‌స్టిట్యూట్ కావాలని అంటున్నారు. దానిలో ఎన్నుకొనబడినవారు ఎంతమంది వున్నారు? రాజ్యాంగమును తయారుచేసినపుడు ఓటింగు హక్కు ఎంతమందికి ఉండేది? ఏదో కొద్దిమంది చదువుకొన్నవారికి భూమి వున్నవారికో ఓటింగు హక్కు వుండేది. కాని ఈనాడు 21 సం.లు నిండిన ప్రతి వారికి ఓటు హక్కు యివ్వబడింది. 60 కోట్ల ప్రజానీకము చేత ఎన్నుకొనబడిన పార్లమెంటుకు అధికారము లేదని ఏ కొద్ది మంది చేతనో ఎన్నుకొనబడిన కాన్‌స్టి ట్యుయెంట్ అసెంబ్లీకి అధికారము వుందనో చెప్పడం సమంజసం కాదు. టైమ్ చార్టు పార్లమెంటు అంటే ఎన్నికలు జరగాలని చెప్పడం వేరు విషయము. ఎన్ని కలు క వాలని మేము కూడ చెబుతున్నాము. కాని ఈ పార్లమెంటుకు అధి కారము లేదనేది వాస్తవ విషయము కాదు. 1971 ఎన్నికల టైములో కాంగ్రెస్ పార్టీ చెప్పిన వాగ్దానాలు 1972 లో రాజ్యాంగ సవరణల ద్వారా తీసుకురాకుండా ఇప్పుడు తీసుకురావడము ప్రభుత్వము చేసిన తప్పు అని చెప్పక తప్పదు. ఇంకా ఆలస్యము చేయాలని చెప్పడం సరికాదు. హైకోర్టుకు సుప్రీమ్ కోర్టుకు అధికారాలను తగ్గిస్తున్నారంటున్నారు. ముల్కి అనేది ఎవరు అనే సమస్య ఇక్కడ వచ్చినపుడు కోర్టుకు వెడితే తెలంగాణా లోని వారు ముల్కి అని ఒక జడ్జి తీర్పు ఇచ్చారు. ఒక జడ్జి కాదని అన్నారు. తెలంగాణాలో పుట్టినవారు ముల్కి కాదు, ఆంధ్రనుంచి ఇక్కడకు వచ్చి ఇక్కడ స్థిరపడినవారు ముల్కి అని ఫైనల్ తీర్పు యిచ్చారు. జడ్జిలు గాడ్ మేకింగ్ పెర్సన్స్. వారు యిచ్చిన తీర్పు కరెక్ట్ అనుకొనేది పోయింది. ఒక జడ్జి ఒక రకమైన తీర్పు యిస్తే ఇంకొక జడ్జి మరొక రకమైన తీర్పు ఇస్తారు. ఫ్యూడల్ ఎలిమెంట్స్, కాపిటలిస్టు ఎలి మెంట్స్‌కే జడ్జిలుగా రాగలిగిన అవకాశము వుంది. వారిచ్చిన తీర్పు 60 కోట్ల ప్రజానీకము యిచ్చిన తీర్పు కంటె కరెక్ట్ అని చెప్పడము కరెక్ట్ కాదు. ప్రతి

విషయములోను కోర్టులు ఇంటర్‌ఫియర్ అవుతున్న విషయాలను చూస్తున్నాము. కోర్టుకు అధికారాలను తగ్గించి పార్లమెంటుకు ఎక్కువ చేస్తున్నారనేది సరియైనది కాదు. నేషనల్ ఇంటిగ్రేషన్ దీనిలో పెట్టారు. టెరిటోరియల్ అనే పేరుతో జై తెలంగాణా, జై ఆంధ్ర ఉద్యమాలు ఎన్నుదేరి, ఎంతో అరాచకాన్ని రెయిజ్ చేసినవి. దేశము విచ్ఛిన్నము కాకుండాను, రాష్ట్ర సమగ్రత దెబ్బ తినకుండా వుండే విషయాలలో సరియైనది అయినప్పటికి సేవింగు క్లాజు తో క్లారిఫికేషన్ లేకుండా చేసినది వాస్తవము. ప్రజా ఉద్యమాల మీద ఉపయోగించే విషయము " 31 (b) (iii): which is intended, or which is part of a scheme which is intended, to over throw by force the Government as by law established." అనేదానిని కార్మికుల పట్ల, కష్టజీవుల పట్ల ఉపయో
1-30 p.m. గించటానికి కొన్ని చోట్ల ప్రయత్నాలు జరిగాయి. వాటిని అరికట్టవలసివుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి ఎమెండ్‌మెంట్స్ పూర్తిగా అమలు జరుగుతాయని నమ్మకం నాకు లేదు. కనీసం ఈ ఎమెండ్‌మెంట్స్ తీసుకురావడం ప్రాథమికముగా వుండే సూత్రాలకు ప్రాధాన్యం ఇవ్వడం కొరకు, కోర్టులు అనవసరంగా జోక్యం చేసుకొనే అధికారాన్ని తొలగించటానికి దీనిని తీసుకు వచ్చినందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:—Now the House is adjourned till 4-00 p.m. to-day.

(The House then adjourned to meet again at 4--00 p.m.)

The House re-assembled at 4 P.M with Hon'ble the Speaker in the Chair.

Sri A. Sriramulu (Eluru):—Mr. Speaker Sir, At the time when all the civil liberties have been curtailed, when fundamental freedoms have been suspended and even the Parliamentary privilege in regard to the publications of the speeches made in this country has been prevented, we are to-day asked to ratify the Constitutional Amendments We are told that a full-fledged national debate has taken place in this country in regard to the changes in the Constitution. I very much wonder what a purposeful and meaningful debate could take place when the freedom of the Press has also been curtailed and whe then freedom of the press has also been curtailed ? Perhaps, engineered and manufactured conferences were held here and there in this country whereaf particular ready-made opinion was sought to be expressed. I am of the firm view that a Constitution which was drafted over a period of three years cannot be subjected to such drastic changes particularly in the present context when an atmosphere of fear psychosis prevails in this country in the wake of emergency.

We read in the Press that Mr. Swaran Singh, the Chairman of Committee met 4,000 persons. If this is the wide enough debate for constitutional changes, I may submit, with due regard to the Chairman of the Committee and the Members of the Parliament, we are certainly going in a very wrong direction. Does not matter. Even if a national debate has not taken place, the Ruling Party is telling us that it has obtained the mandate of the people for changing the Constitution. I have looked into the Manifesto of this Party of 1971 where a passing reference has been made to the Bank Nationalisation case and the privy purses case and if these two things are coming in the way of the socio- economic progress and became bottlenecks for bringing in economic progress and became bottlenecks for bringing in economic revolution, the people absolutely have no objection for bringing in a particular change, a change which is needed to overcome this particular difficulty. People were not told that this Government would be bringing special changes resulting in drastic legislative privileges and curtailment of freedoms. Yet, with that particular mandate this party has been in power for five years from 1971 to 1976. Why did not this party under take the e Constitutional Amendments during this period? Why did it wait and why did it postpone? After postponing for a period of five years and when the term was about to expire it has got the term extended by one year. During the extended term of the Parliament, such a noble, important and fundamental change in the Constitutional set up and constitutional structure has been brought about. I say this Parliament, during its extended term of office, has absolutely no power to think of such radical changes.

You may say supremacy of the Parliament. It is a very sound principle. But people who support the supremacy of the Parliament I am also one who will support it- hould not be forgotten. We should not forget the sovereignty of the people. Supremacy is subordinate to the sovereignty of the people. That is what the Preamble says, If we ignore that particular aspect, it means you are becoming the tyrannical bosses. It is a Parliamentary tyranny. That is why the sovereignty of the people will have to be respected before we talk of the supremacy of the Parliament.

Let us look to the main objectives of these Constitutional changes. I read one sentence in the Statement of objects: "The question of amending the Constitution for removing the difficulties which have arisen in achieving the objective of socio-economic revolution . . . It is really amazing.

when I read this particular phrase ' socio-ecnomic revolution., What type revolution these amendments are likely to bring, I cannot understand, Erosion of powers of the Judiciary certainly is not going to bring; curtailment of freedoms to the citizens. What exactly is the essence of the Constitutional changes? The essence is erosion of the powers of Judiciary, curtailment of fundamental rights and acquisition of extraordinary, unbriddled and capricious power. This is the essence of the Constitutional amendments. I very much wonder how these changes will bring in socio-ecoomic revolution.

Let us go a little deeper because every time a Constitutional amendment is proposed, this Ruling Party, this Government has got the habit of telling the people that this is intended to end poverty meant for bringing in socio-ecnomic revolution. This was done at the time of the 26th Constitution Amendment. you may look into the debate where the Government amended the particular Article and acquired the power not to give compensation for acquisition of property' That has become law. That has become part of the Constitution· Under the existing provision, the Government can acquire any property without paying compensation. Along with that there is the extraordinary power that has been conferred upon the Governor under 25th Constitutional Amendment about punishing the blackmarketer. Does the Government utilise that power Government is no utilising that power because it is reluctant because it is practically in the hands or under the influence of those tycoons in this country. Otherwise how to explain. In recent times a Bill was introduced in the Parliment in regard to the take over of Burmah Shell. This Nation is paying through its nose a sum of Rs. 220 crores despite this 25th Constitutional amendment. What is the change you could have in your proclamations and protestations? What is the meaning of the particular words' socio-ecanomic revolution. 'Why make a mockery of revolution I am asking. the Government, why this power of 25th Constitutional amendment was not utilised in regard to Burmah Shell.

Let us go a little more into the present Bill-the-Preamble. The Preamble is a highly inspiring piece of litrature. The words and phrases that are put into our Preamble are par excellence and we are adding two more excellent words to the Preamble, i.e. ' secular and socialist.' I am wondering Sir, whether anybody has seriously given thought to this particular word· secular,? Do we believe in secularism? I am putting this question. Let us not give up sympathy and let us not try to mislead people. It has got some international

connection. Is this country secular? Is the Government run on secular lines? I find all State functions start with Hindu religious rites, Even after adopting this particular amendment and the incorporation of those words, we find religion so much springing up under the patronage of such personalities in this country. When that is so, what is the use of your amendments? We are not going to be serious. Similarly, look at the personal law of the country. Even Hindus do not have common law-Mayukha law, Mitakshara law and Daya Bhaga Law. These are all known to be personal laws, not to think of Muslims, Christians and all others. According to the Directive Principles Art. 44 of our Constitution, we have laid down a policy that there should be one uniform Civil Code for all citizens. Otherwise the Nation cannot develop; otherwise they may not be a feeling of oneness in this country. What is it we have done? Precious little. We are encouraging classes, organising communal organisations and yet we are using this word 'secular, only to distort, only to mislead people and this is going to become the dead letter in the Preamble of our Constitution.

Next Sir, Socialist. I am wondering what exactly is the word Socialist. Nobody has given us any idea of the type of Socialism. India is trying to bring. Even we-do not know. Government should tell us what exactly is the trademark or the brand mark of this particular Socialism we are going to bring in India. Look at the economic picture. Only 200 top houses in India own nearly 62% to 65% of the total nation's wealth—these industrial tycoons and this business Magnates have got all the concessions in the past 1 1/2 years. The worker has been deprived of his bonus, wages have been pegged up and collective bargaining has come to a hault and unemployment has rapidly grown. In the rural areas, the peasant has become the agricultural labourer and agricultural labourer is running to the urban areas. This is the economic situation. If this is socialism, I would humbly to submit the Government, let us not use the word 'Socialist, because we had already socialism in India. We have come to a saturation point as far as Indian socialism is concerned and no more usage of the word 'socialist, is necessary. Yet we have used the words. For whose sake we have used it? To mislead the people because this is the dirty tactic that these people have been adopting for the past 20 years just to borrow words which belong to a particular force and try to defeat that particular force. That is how the word 'Socialist, has came into the picture otherwise nobody can explain.

We are told by the top personalities of this country that we have our own model of socialism. It is something like telling a man showing the bullockcart. Suppose we say this is the automobile. A man who has seen the automobile is bound to remark that this is not an automobile but it is a bullockcart. But the explanation given by these people is that this is the Indian model of automobile. If we are to believe that the bullockcart is the Indian model of automobile and we have to believe the widening disparities in income, the poverty that is growing, the impoverishment of the rural masses—if this is socialism we have to accept as the Indian model or the Indian pattern of socialism. That is why I find that these two words are absolutely out of context. By putting these two phrases, retaining the right to property in the fundamental rights. socialism cannot be established. This is simply trying to mislead the country and the people. This word socialist bound to remain a dead letter in the Preamble of our Constitution.

4-10 p.m. Next precedence of Directive principles. So much is being made about this that the Directive principles are getting primacy, they are getting priority, they are getting supremacy over the fundamental rights. What are these wonderful Directive Principles? They are based on a class distinction. Some persons are in control of material resources. On the Directive Principles, we are only trying to provide a sort of living wage, employment, according to your economic development and this is, I think, a shame for a socialist structure. Even if all those Directive Principles are literally and faithfully implemented, socialism cannot be established. These Directive Principles, were conceived in 1949 at a time when freedom alone was the goal and the Zamindars and big Rajahs were the members of the Constituent Assembly. These Directive Principles were conceived as a big progressive force they wanted to build up a Welfare State and they never thought of socialism. In including the word 'socialist' in the Preamble we say that the Directive principles must take priority. Even if they get priority, nothing is going to happen and nothing has happened till now. So, the Directive Principles will have to undergo a redical change. So long as the right to property continues in the fundmental rights any talk of socialism and any propoganda becomes a hypocrcy, a misleading statement and futile exercise in trying to fool the people for all the time and so right to property will have to go out the first objective of bringing about socio-economic revolution. That is the prime objecttive in bringing forward this Constitution amendment. That can be

served with a small limited amendment. All these amendments' all this labour, this waste of energy, this expenditure of meeting of this Assembly, and the Parliament, could have been avoided if only a small amendment to that right to property is brought—only a particular type of properties. small properties would have protection and other properties would not have it. If this has been done, all this could have been served. But in the cover of bringing about socio-economic revolution we are trying to abridge, supress, strangulate and stifle the fundmental freedoms of the common masses. That seems to be the mischievous strategy behind these particular amendments.

Look at the Directive principles. I have given a study during the past three or four days as to what exactly the Directive Principles are. Art 39: Class with ownership and control of material resources; 39 (2) : class in control of the operation of economic situation; 39 (c) is worker. We are adding a grand new clause to the Directive Principles workers participation in the Management. For what purpose? To increase productivity and to increase the profits of the industrialists. Is the worker having a share in the additional profits of the factory? as a result of his labour, the product of his labour? Absolutely not. Workers participation has been a slogan for the past 2 decades, right from the days of Gulzarilal Nanda. We heard this wonderful slogan of workers participation in the Management and now it is added to the so called Directive Principles to enable the workers to participate, to increase the productivity and to increase the profits of the employer. There is nowhere stated that the workers would have a share in the additional profit that he is producing.

What these Directive Principles to say about the rural house-holds? Has any protection been given to agricultural labourers who are nearly 24% of the house-holds. Small and cottage industry, that is nearly 16%. That is 40% of rural house-holds have absolutely no happiness and absolutely on salvation, as far as Directive Principles are concerned. Did anybody devote attention as to what exactly is the content and substance of the Directive Principles while saying Directive Principles are going to get precedence over the fundmental rights. Mr. Gokhale says that the Directive Principles have been released from the prison. I do not know whom he has released. He has released this class distinction, monarchic, semi-fedual structure covered by the Directive Principles. He has not released the socialist energy, socialist forces. He has only released monarchic semi-feudal factors which have gone into the Directive Principles.

As if all this is not sufficient we have included another clause 'anti-national activity.' I do not know what exactly is the object. I just looked into the Indian Penal Code. Indian Penal Code provides right from Section 121 to Section 160 all offences that can be visualised a human being can possibly visualise a possible offence that a person can commit against a State. All these things have been defined in section 121 to 160 of the I.P.C. It may be, sedition, waging a war, raising a private army, building up armies, sabotage, distrub ng and so on and so forth. I need not define what exactly is continued in Sections 121 to 160 of the Indian Penal Code. It is more than sufficient, if only the Government has got the courage to deal with anti national activity in an effective manner, that is lack of courage, lack of political will and on account of patronage and that is on account of the influence that these sections weild at the Government, that is on account of their own work, that these people have their existence. That is how these provisions of the Indian Penal Code have not been utilised and anti-national forces have developed. But why this supplimentary provision as if Indian Penal Code was not sufficient. There is the prevention of unlawful Acts of 1967. Kindly look into that Act. What has been said in this is also there. Under this Act——Prevention of unlawful Activities Act—there is a provision of reference to Tribunal. When an organisation is declared unlawful or when a person is suspected of conducting unlawful act, that person is referred to the Tribunal. Tribunal gives six weeks notice and then the Tribunals proceedings are binding. Here there is absolutely no judicial review. Anything can be anti-national activity. I am sure, sitting in the Assembly also may become anti-national activity because that is the definition we find in this anti national activity. Let me read because it is very amazing language. That is what Mr. Palkiwala said 'I shall challange every one of these clauses and get the struck down by the Supreme Court because the language applied is so loose, it is not precise it is something like small text book and not the language of the 'Constitution.' I read this: "......which is intended or which is part of a scheme, which intended to create internal distureance in public service. Suppose the workers of a factory hold a meeting and say this particular management has been fabricating accounts and balance sheet does not show the realities and profits are not shown and they demmonstrate that becomes an internal distrubance and the entire Union and the Members of the Union can be immediately prosecuted for anti-national activity. I think, this particular provision is intended to almost punish the working class. The Government is already punishing the working class,

who has stood solidly behind the Government; it is this working class that has voted the party with 2/3 majority in the Parliament; it is the working class that is standing behind the Government in defending the emergency. But it is the tirade against the working class; it is the tirade against the Trade Unions; it is the tirade against the democratic forces and it is the tirade againt the democratic associations. I do not know how exactly the Hon'ble Members, the learned Members of this Parliament have allowed this particular clause to get into the Constitution as if the entire Nation is on flames. There is practically nothing in this country. We are simply imagining. We are simply making mountains out of the mole hills. We are trying to create a big Frankeatein, a big host and try to somehow extend the life of the Parliament. This is the clever devise to extend the life of the Parliament. Perhaps a law may come making the present Parliament a sort of a permanent body. That also may come and nobody can question. This is the meaning of Art. 368. I come to it later.

This is absolutly unvaranted. If this particular clause is not removed, the working class of India will have to undergo trouble despite all the law, despite all the punitative measures that the Government may undertake and the unbriddled, capricious power the Government got. The working class will have to wage a struggle against this trade of antilabour, anti working class. These are patriots first. Anti-national activities are carried on in the air condtioned rooms. They are the bosses of our Government who are controlling political phylosophy of our country.But the man who works, who produces, who is interested the future of the country, who is a patriot, that worker is going to come within the purview and he is going to become the victim of this capricious obnoxious, unwarranted and ambiguous phrases which are unfortunately drawn into our Constitution.

Now, about Fundamental Duties. It is really amusing. Why 4-20 p.m these fundamental duties are not defined? Everybody knows his fundamental duties. It means the Government has no belief in its own citizens, its own voters. You are dis-believing your own people who elected you. You want to prescribe duties for the people who are standing with you. There is a very curious phrase in the fundemental duties. It is this "to renounce practices derogatory to the dignity of women". What are the practices derogatory to the dignity of women? Any how are you going to condemn them? Are you going to conduct the meetings? We must be told about it. What exactly should we do in regard to this particular phrase?

Secondly, there is another peculiar duty--"to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;" All these things seems to have been conceived on subjective considerations. Thinking that certain individuals are permanent and certain people are going to permanently rule this country, these things have been done. If that myth is exploded and those people do not rule and somebody rule this country, all these oppressive provisions are going to be used against these people who made them. They are bound to be the victims. That is why, the Constitution is not a single journey ticket where you purchase a ticket, start at Hyderabad and get down at Vijayawada or so. It is a durable Document and it should reflect the hopes, urges and aspirations of the people.

Tree planting has become a big hobby now-a-days just to side-track the misery of the people . Just to give new orientation, still to make the people forget about their miseries, they are being diverted. Now tree planting is one of the major programmes. Some of the Chief Ministers of the States are obliged to give explanations because they did not effectively implement this particular item of tree-planting. I have only quoted one or two illustrative examples of the fundamental rights which were so curiously drafted.

Then, in regard to Constituencies, up to the year of 2000 A. D., the present Constituencies will continue. No change, no delimitation whatever would be the population, would be there till 2000 A.D. Whatever is there represent, status quo will be maintained. This is the amendment for stagnation. Up to the year 2000 A.D. there would be no change. The term of Lok Sabha has been extended by an year according to the Resolution of the Parliament.

In regard to decisions on the questions as to disqualifications of Members, previously, the President's order was final; but he was bound to consult the Election Commission. Now, he is not bound to consult the Election Commission. President is supreme. If some Member can be disqualified for mal--practices, the President may exonerate him and restore him a seat. If such a power is given to the President, what will happen to democracy and elections?

The most dangerous amendment is the amendment to Article 226 of the Constitution. Under Art. 226 of the Constitution, the High Courts have been given the power to issue writs of Mandamus and so many other Writs for violation or infringement of fundamental rights. That particular Article said that not only for issue of writs

but for other reasons also an ordinary citizen has got an extraordinary right to rush to the High Court speeking redressal. That has been removed. There is also a new Clause and it is not defined. I am sure they will not define unless our Lawyers again agitate and create litigation. Unless some clarification comes, they are not going to define. It was said- - "for the redress of any injury of a substantial nature". I have read the Constituent Assembly Debates Mr. Jawaharlal Nehru said "mis-carriage of justice". He used the words "mis-carriage of justice." Atleast those. words should have been used. Those words are most moderate They did not want those words. Everybody refers. Mr. Nehru, Nehru's ideals and Nehru Philosophy. They want to trade in his name. What is the meaning of these words - - "for the redress of any injury of a substantial nature"? What is "injury" and what is "substantial"? these are the two words even the Oxford Dictionary may not be able to give sufficient meaning and a big case law has to be developed. By this process, the Government has deliberately, in a calculated manner reduced, abridged, abrogated the extraordinary right of a citizen to go to High Court to get redressal. To this extent, it is undemocratic and on the border of semi-facist lines.

We have another new cluase 257 A. By this clause the Government of India has got power to deploy Central Reserve Police Force and Armed Forces to any State. It is going contrary to the concept of Federalism. The States must have autonomy.

అనేటటువంటిది 1, 2, 3, 4, 5 అని స్పష్టముగా క్లియర్‌గా నిర్వచించడము జరిగింది. అంతే కాకుండా యిపుడు ఏదో యాంటీ నేషనల్ యాక్టివిటీస్ పేరుతో ఏదో జైలులో వేసేదానికి అధికారాన్ని తీసుకుంటున్నారు అని అనుకుంటున్నారు. కాని వాస్తవము అదికాదు. అది ఊహా మాత్రమే. యాంటీ నేషనల్ యాక్టివిటీస్‌కు పాల్పడేవారు ప్రొహిబిట్ చేయడానికి వారిమీద చర్య తీసుకోవడానికి ఏ శాసనసభ కాని, పార్లమెంటు కాని శాసనం చేస్తే అలాంటి చట్టాన్ని, యిది ఆర్టికల్ 14, 19, 31 రాజ్యాంగ సూత్రములకు విరుద్ధమని కోర్టులో ప్రశ్నించడానికి వీలులేదు అనేటటువంటిది మాత్రమే ఉంది. అంటే మీరు ఏ చట్టము పాస్ చేసినా పార్లమెంటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయినటువంటి శాసన సభ గాని దేశమునకు యాంటీ నేషనల్ ప్రమాదము తెచ్చేటటువంటి యాక్టివిటీ అని దానిని ప్రొహిబిట్ చెయ్యాలని శాసనాన్ని పాస్ చేసినప్పుడు ఆ శాసనం చెల్లదు అని కోర్టులో పోయి ఎవరు అయినా విమర్శ చేసినప్పుడు ఆర్టికల్ 14, 19, 31 లు ఉపయోగించడానికి వీలులేదు అని మాత్రమే ఇందులో ఉంది. దానిని ఆధారము చేసుకొని యాంటీ నేషనల్ యాక్టివిటీస్ పేరుతో రేపు ఏదో జరుగబోతోంది అనుకుంటున్నారు. రేపు ఏదో జరిగినా అదికూడా శాసనము ద్వారానే జరుగుతుంది కాని ఎడ్మినిస్ట్రేషన్‌తో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ద్వారా చేయడానికి వీలు లేదు. ఒక శాసనాన్ని మాత్రమే యీ పరిస్థితులలో క్వశ్చన్ చేయడానికి వీలు లేదు అని 31-డి లో ఉంది. దానిలో ఏమి తప్పు వుంది. రేపు ఎవరు ఎన్నికయినా యీ శాసనసభలో ప్రజాస్వామికంగా ఎన్నికయిన యాంటీ నేషనల్ యాక్టివిటీస్‌ను ప్రొహిబిట్ చేయడానికి అధికారము లేకపోతే ఏ శాసన సభ కాని ఏ దేశము కాని ముందుకు పోవడానికి వీలు వుండదు, ఇది ప్రతియొక్క దేశములో ప్రతియొక్క రాష్ట్రములో కూడా వుంది. 1951లో మొట్టమొదటి రాజ్యాంగ సవరణను ప్రవేశ పెట్టినప్పుడు దానిలో వున్నటువంటి ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్ చదివితే తెలుస్తుంది దానిలో ఒకమాట వుంది. ఆర్టికల్ 14 ను ఉపయోగించుకొని మన కోర్టులు ఎంతవరకు పోయాయంటే-ఎవరైనా మర్డరు అండ్ వయలెన్సు ప్రొపగేట్ చేస్తే ఆర్టికల్ 14 లో వున్నటు వంటి అధికారం, హక్కు భంగకరం అవుతుంది. ఫ్రీడం ఆఫ్ స్పీచ్‌కు భంగకరం అవుతుంది. కనుక అలాంటి యాక్టివిటీస్‌ను ప్రొహిబిట్ చేయడానికి వీలు లేదని, ఆర్టికల్స్ 14, 19 ను విమర్శ చేయడానికి పోయినవి, అందువల్ల యీ విధంగా సవరించవలసిన పని వుంది. ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సు-1951 ఫస్ట్ అమెండుమెంటులోనే వుంది. యీ క్లాజులో వున్నటువంటి ఏ క్లాజు అయినా సామాన్యుడికి ఏ విధంగా వ్యతిరేకమో ఎవరు చెప్పలేదు. కోర్టుల అధికారాలు పోయినవి అంటున్నారు, ఎక్కడ పోయినవి, ఏ మాత్రం పోలేదు. ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయడంతో కోర్టుల అధికారాలు పోయాయంటున్నారు, ట్రిబ్యునల్స్ ఇప్పుడు పెట్టుకోలేదా? ఇన్కంటాక్స్ ట్రిబ్యునల్, యిండస్ట్రియల్ ట్రిబ్యునల్ 5 40. p m.

లాండు రెవిన్యూ ట్రిబ్యునల్, సేల్స్‌టాక్స్ ట్రిబ్యునల్ యిప్పుడున్నవి. కాగా పోగా యీ యాక్టులో పెట్టింది ఏమంటే-యిప్పుడున్న పద్ధతి 226,227 ను వుపయోగించుకొని హైకోర్టులో ట్రిబ్యునల్ యొక్క తీర్పును పరిశీలనకు తీసుకు వచ్చి వీరు వుత్తర్వులను నిలుపుదల చేయడం అనేది వుంది-యిప్పుడు ప్రొవైడ చేసిందేమంటే, శాసనసభ గాని పార్లమెంటు గాని ఏదైనా శాసనం చేసినప్పుడు, ట్రిబ్యునల్ యొక్క తీర్పును పరిశీలించే అధికారం హైకోర్టుకు లేకుండా చేసేదానికి వీలుంటుందని ఎనేబులింగ్ ప్రొవిజను మాత్రం పెట్టారు, కాని ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టు పరిశీలించడ నికి లేదని చెప్పలేదు, అలాంటి శాసనం చేయడానికి శాసనసభకు గాని పార్లమెంటుకు గాని హక్కు వుండాలని పెట్టడం జరిగింది. It just enables the Assembly and the Parliament to prevent the decisions of the Tribunal being examined under Arts. 226 and 227 but only by the High Court. కాని సుప్రీం కోర్టు జ్యూరిస్డిక్షన్ మాత్రం ఏ మాత్రం తీసి వేయలేదు, ట్రిబ్యునల్ రావడం వల్ల ప్రజల హక్కులు రద్దు అయిపోయయనేది ఏమీ లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—యాంటి నేషనల్ యాక్టివిటీస్ డిఫైన్ చేస్తూ కొన్ని చెప్పారు. వర్కింగు క్లాస్‌కు ఫండమెంటల్ రైట్స్, కలక్టివ్ బార్గెయినింగు, రైటు టుస్ట్రయిక్ వుంది, ఎప్పుడైనా డి. ఎ., కమన్సరేట్ టు ది కాస్ట్ ఆఫ్ లివింగ్ యివ్వ లేదని అంటే జనరల్ స్ట్రయిక్‌కు కాల్ యివ్వవచ్చు. దానిని ఏ అసెంబ్లీయో పార్లమెంటో ప్రొహిబిట్ చేస్తూ యాంటి నేషనల్ అంటే ప్రొటెక్షన్, ఏమిటి?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—శ్రీ కృష్ణ గారి ప్రశ్న చాలా ఆశ్చర్యంగా వుంది. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు ప్రధమైన స్థానం యిచ్చి చేయడం అయింది. క్లాజు 39-ఎ చూడండి. వర్కర్సుకు మేనేజ్‌మెంటులో భాగస్వామ్యం కల్గించడానికి వుంది. డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో వున్నటువంటి ప్రతి ఒక్కటికూడా వర్కరుకు పేదవాడికి, దళిత వర్గాలకనుగుణంగా ఎలివేషను యిచ్చి తగిన శాసనం చేయాలన్నప్పుడు. ప్రత్యేకంగా వర్కర్సుకు మేనేజ్‌మెంటులో యాజమాన్యం కల్పించాలని చేస్తున్నప్పుడు వారు అడిగే ప్రశ్న వుదయించదు.

శ్రీ జె. వెంగళరావు:—శ్రీకృష్ణగారికి తెలుసు, వర్కర్సుకు ఏమి యిబ్బంది లేదు. వారిని తప్పు దారి పట్టించే లీడర్సుకు కాస్త యిబ్బంది వుంటుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ:—భారతదేశ గర్భ కోశం విదేశీ సామ్రాజ్యవాదులకు కవాటాలు తెరుచుకున్నాయి. సుబ్రమణ్యం గారి ఆర్గ్యుమెంటు వుంది, వర్కర్సు లీడర్సు దేశానికి ప్రమాదం అని, దేశము తల తాకట్టు పెడుతున్నారు సరే, అదివేరే విషయం. పోతే వర్కర్సు పార్టిసిపేషను అంటే మనం చూస్తున్నాము, 20 పాయింట్సు ప్రోగ్రాం వచ్చినప్పటి నుండి, ఫండమెంటల్‌గా మొనాపలి

ఫ్యామిలీస్‌ను క్రంగ జేస్తే దేశము బాగుపడుతుంది, అది జరగదు. వర్కర్సు బేసిక్ రైటు దెబ్బ తింటే కనీసం పెరిగే ధరలకు అనుగుణంగా కరువు భత్యం యివ్వనప్పుడు జనరల్ స్ట్రయిక్‌కు కాల్ యిస్తే యాంటి నేషనల్ యాక్టివిటి అంటే దానికి ప్రొటెక్షన్ ఏమిటి?

Sri A. Sriramulu:—Sir, my friend Mr. Ayyapu Reddy is a seasoned Advocate. He can argue on either side. I want to know whether the Directive Principles are enforecable?

Sri E. Ayyapu Reddy:—The very purpose of amendments 24 and 25 and also the insertion of this Article is that they are eonforceable. They have been made enforceable.

Sri A, Sriramulu:—Through what means? In the context of the legislative tyranny are they enforceable?

Sri E. Ayyapu Reddy —The doubt which are being entertained by the Opposition are absolutely ba e less, if the Bill, as a whole, is taken into consideration. ఇప్పుడు శ్రీకృష్ణగారు చెప్పినట్లు స్ట్రయిక్ ఎడ్వొకేట్ చేస్తే యాంటి నేషనల్ యాక్టివిటి అవుతుందనే వుద్దేశం ఎక్కడా లేదు. కాని వర్కర్సు యొక్క ధ్యేయాన్ని, క్షేమాన్ని కోరకుండా దేశాన్ని దెబ్బ కొట్టాలనే ప్రధాన వుద్దేశంతో స్ట్రయిక్‌ను రెచ్చగొడితే అది బహుశ: యాంటి నేషనల్ యాక్టివిటి కావచ్చు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—నేను క్లియర్‌గా చెప్పాను. డి. ఎ. కమన్సురేట్ విత్ ప్రైసెస్ గురించి చేసినప్పుడు అని.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—అది యాంటినేషనల్ యాక్టివిటి గాదు, అలాంటి చట్టాన్ని చేసిన తరువాత దానిని ప్రశ్నించడానికి వీలు లేదనేటటువంటిది వుంది. ఆర్టికల్స్ 14, 19, 31 లను వుపయోగించుకొని చట్టాన్ని దెబ్బ కొట్టడానికి వీలు లేదనేది వుంది, అది యాంటి నేషనల్ యాక్టివిటి కాదని కోర్టులో రుజువు చేసుకుంటే సరైన రక్షణ వస్తుంది.

శ్రీ యం నాగిరెడ్డి:—వర్కర్సు పార్టిసిపేషన్ అంటే మేనేజ్‌మెంటులో, ఫ్లోర్‌లో....

శ్రీ జె. వెంగళరావు:— ఫ్లోర్ షాప్ అండ్ ఆల్ అదర్ లెవల్స్.

శ్రీ యం. నాగిరెడ్డి:—ఫ్లోర్ అండ్ షాప్ అంటే పని చేయకుండా డబ్బులు పైవారు కాజేస్తున్నారు. మేనేజిమెంటులో భాగస్వాములను చేస్తామంటే బోర్డు ఆఫ్ డైరక్టర్స్‌లో వర్కర్స్ పార్టిసిపేషను యిస్తారా?

5-50 p.m. శ్రీ జె. వెంగళరావు:- ఇస్తున్నాం, కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ బోర్డు ఆఫ్ డైరెక్టర్సులో వర్కర్సుకు యిచ్చాం. అనవసరంగా అనుమానాలు ఎందుకు వస్తున్నాయి? వారి రైట్సు పాడు చేయకండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— శ్రామికవర్గానికి ప్రాతినిధ్యం కమ్యూనిస్టుపార్టీ వారు ఒక్కరే అన్న భావం అవసరం లేదు. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో సామాన్యునికి వుపయోగపడని ఎన్నో అంశాలు వున్నవి. ఈ చట్టములో లీగల్ ఏడ్‌ను చేర్చారు. బోర్డు ఆఫ్ మేనేజిమెంటు గురించి చెప్పడం అయింది, యువకులు, బాలబాలికలు ఎక్స్‌ప్లాయిట్ కాకుండా వుండాలని ఆదేశ సూత్రాలలో చేర్చారు. మిగతాది ఆదేశ సూత్రాలకు సంబంధించి చట్టం చేసినప్పుడు ప్రశ్నించరాదని పెట్టారు. ఎంతో కాలమునుండి మనము అది కోరుకుంటున్నాం. యిది ఎవల్యూషనుకు దారి తీస్తుంది. అపోహాలు తప్ప సామాన్యుడికి వ్యతిరేకమైనది ఏ క్లాజు లేదు, దీనిని ఏకగ్రీవంగా ఆమోదించడం చాలా అవసరం. దీనిపైన అనవసరమైన అపోహాలకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేసున్నాను. రాజ్యాంగ సవరణ తెచ్చినంత మాత్రాన సరిపోదు. ఫాలో అన్ యాక్షన్ కావాలని ప్రధాని చెప్పారు. గోఖలేగారు కూడా చెప్పారు. ఫాలో అప్ యాక్షన్‌లో మన రాష్ట్రం మిగతా అన్ని రాష్ట్రాల కంటే ముందు వుంటుందనే దానిలో ఏ మాత్రం సందేహం లేదు. దీనిని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు:—అధ్యక్షా, ఇ తకు ముందు మాట్లాడిన గౌరవసభ్యులు శ్రీ అయ్యపురెడ్డిగారు అన్ని ఆర్టికల్సును క్లాజెస్‌ను అర్థం చేసుకున్నట్లు ఉంది. అన్నీ అందులోనే ఉన్నాయన్నారు నిజమే. నాబోటి లా చదవని వారికి అర్థం కానప్పుడు దేశంలో వున్న కోట్లాది ప్రజలకు ఎట్లాగ అర్థం అయిందో అర్థం కావడం లేదు. అటువంటివారు బాగా స్టడీ చేసి బాగుంది, సెభాష్ మార్పు చేయవచ్చు అని ఎట్లాగ చెప్పగలిగారు? ప్రజలు ఎట్లాగ ఆలోచించారో నాకు అర్థం కావడం లేదు. స్వర్ణసింగ్ కమిటీ వారు నాలుగువేల మందితో విచారణ చేసి తరువాత ఈ అమెండుమెంట్సును రూపొందించారని శ్రీ గోఖలేగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. ఆ నాలుగు వేల మందిలో ఎ ఒక్కరు పార్లమెంటు లేదా అసెంబ్లీల కాల పరిమితి 5 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండాలని చెప్పిన వారు లేరు. కాంగ్రెసు పార్టీ మీటింగులోకి వచ్చిన తరువాత కొందరు 5 సంవత్సరాలు ఉండాలని కొందరు 10 సంవత్సరాలు ఉండాలని సలహా ఇచ్చారు. కాని తరువాత 5 సంవత్సరాలకు తీసుకొని వచ్చారు. నాలుగు వేల మందితో ఈ విషయం విచారించిన తరువాత ఈ అమెండుమెంట్సు తీసుకొని రాబడినాయని అంటే 60 కోట్ల ప్రజలకు బదులు ఈ 4 వేలమంది సాక్ష్యాలు సరిపోతాయా అని ప్రశ్నిస్తున్నాను. ఈ నాలుగు వేలమందే కాకుండా ఇంకా 10 వేలమందితో విచారించినా ప్రజలయొక్క అభిప్రాయం తీసుకోవాలి, ప్రజా ప్రతినిధులను పార్లమెంటు

మెంబర్సుకు వీటిని మార్చడానికి అన్నివిధాలా అధికారం వుందంటే కొంత సబబేమో కాని 4 వేలమందితో విచారణ చేసిన తరువాత ఈ సవరణలు తెస్తున్నామంటే ఏ మాత్రమూ సంతోషించవలసిన పనిలేదు. స్వర్ణసింగ్ కమిటీ వారు వివిధ రంగాలకు సంబంధించిన 4 వేలమంది కార్యకర్తలతో చర్చించిన అనంతరం ఈ సవరణలను రూపొందించడం జరిగిందని శ్రీ గోఖలే గారు చెప్పారు. ఇప్పట్లో ఎన్నికలు నిర్వహిస్తే దేశంలోని ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు, విచ్ఛిన్నకర శక్తులు విస్తరించి అరాచక పరిస్థితులు సృష్టించే పరిస్థితి ఉందని న్యాయశాఖామాత్యులు శ్రీ గోఖలేగారు వివరించారు. లోక్‌సభ గడువును మరో ఏడాది పొడిగించడానికి పై హెచ్చరిక చేశారు. అత్యవసర పరిస్థితి అనంతరం వారి అరాచకాలను అరికట్టడం జరిగిందని, అయితే ఈ శక్తులు గుప్త సంస్థలతో కుమ్మక్కయి వ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్నాయని శ్రీ గోఖలేగారు అన్నారు. మేము గత మాసములో జాయింటు సెలక్టు కమిటీ మీటింగుకు రైలులో ప్రయాణిస్తున్నప్పుడు పత్రికలలో ఒక వార్త చూశాము. ఎలక్షన్లు త్వరలో పెట్టబోతున్నాము సరైన సమయంలో వెల్లడిస్తాము అని శ్రీ గోఖలేగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అప్పుడు అది చూసి కమిటీలోని మెంబర్సు చాలామంది ఎలక్షన్లు జరుగుతాయని అన్నారు. నేను జరగవని చెప్పాను. బెట్ కూడా వేయడం జరిగింది. నేను గెలవడం జరిగింది. ఒక రోజున ఇచ్చిన స్టేటుమెంటుకు మరో రోజున ఇచ్చే స్టేటుమెంటుకు ఎంతో తేడా కనిపిస్తున్నది. ఎలక్షన్సుకు తొందర ఏమి ఉందని మాత్రమే పత్రికలకు చెప్పాను అని మరునాడు స్టేటుమెంటు వచ్చింది. ఇప్పుడు రాజ్యాంగాన్ని సవరించి ఉద్ధరిస్తామని చెబుతున్న పెద్ద మనుష్యులు ఉదయం చెప్పింది సాయంత్రానికి మారుస్తూ ఉంటే ఇంకా ఎమనుకోవాలి? శ్రీ రామచంద్రా రెడ్డిగారు మాట్లాడుతూ ఇది నా పార్టీ చేసిందని అన్నారు. ఇది పార్టీ గవర్నమెంటు కాదు. భారత దేశానికి బాధ్యత వహించిన గవర్నమెంటు అనుకొంటున్నాము. 60 కోట్ల ప్రజలయొక్క సాధక బాధకాలను, మంచిచెడ్డలను ఆలోచించవలసి ఉంది. అలాంటి ప్రధానమైన మార్పులు తెచ్చేప్పుడు 70, 80 మంది పార్లమెంటు మెంబర్సును జైళ్ళలో పెట్టి ఉంచారు. సంప్రదింపులకు పిలిచినప్పుడు ప్రతిపక్షాల వారు రాలేదని రాళ్ళు వేస్తున్నారు. ఇటువంటి మార్పులు తెచ్చేప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఆ పార్లమెంటు మెంబర్సును జైళ్ళనుంచి పార్లమెంటుకు తీసుకొని వచ్చి ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో ఎమర్జన్సీ ఉండవలసిన అవసరం లేదు. అరాచక శక్తులు దాక్కొని ఉన్నాయి, అవి విజృంభించవచ్చు అంటే మీరు తీసుకున్న చర్యలు ఎమిటి? గ్రామ పంచాయతీ ఎలక్షన్సు కాని, మున్సిపల్ ఎలక్షన్సు కాని త్వరలో జరుపుతామని మన రాష్ట్ర మంత్రులు చెబుతూ ఉంటారు. మున్సిపల్ ఎలక్షన్సు జరిగి 8 సం.లు, పంచాయతీ ఎలక్షన్సు జరిగి 7 సం.లు అయింది. ఇప్పుడు ఈ అమెండుమెంట్సు ద్వారా మనకు 6 సంవత్సరములు, పార్లమెంటుకు

6+1=7 సంవత్సరముల గడువు వచ్చింది. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చును. మనం ఇక్కడ సుస్థిరంగా 10 సంవత్సరములు ఉండవచ్చు. ఇప్పుడిప్పుడే మనకు ఎలక్షన్సు రావు. ఈ 10 సంవత్సరాలు మనం శాసన సభ్యులుగా ఉండవచ్చు. చీఫ్ మినిష్టరుగారుదయతలచి అసెంబ్లీ లోని సీట్లుకూడా చక్కగా వేయించారు. కాని ప్రజలుఎలక్టుచేసిరాజుల మాదిరిగా ఇక్కడ కూర్చోమనిపంపించలేదు. 6 సంవత్సరాలు అయిన తరువాత బుద్ధిమంతులుగ వెనుకకు వస్తారు. మంచివాళ్ళను ఉంచు కుంటాము లేకపోతే తరువాత తొలగించుకోవచ్చు అని ఇక్కడకు పంపించారు. ఇక్కడకు వచ్చిన తరువాత బయటకు పోతే ఖచ్చితంగా మళ్ళీ వస్తామని లేదుకనుక ఆ టైమును ఎక్స్టెండు చేసుకొంటున్నాము. నాకు ఒక సామెత గుర్తుకు వస్తున్నది. ఒక అధికారికి ప్రక్కనున్న వాళ్ళమీద కరుణ వచ్చి మీకు భయం అయితే నా వెంట పడుకోమని అన్నారట. అట్లాగ మేము తప్పకుండా గెలుస్తాము, మెజారిటీ వస్తుంది, దేశాన్ని పాలిస్తాము అంటున్నారు. 4 రాష్ట్రాలలో ఎలాగ పాలించిందీ మేము చూసాము. అచ్చట ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చాయి.

6-00 p.m. మీకు వాటిని పడగొట్టే శక్తి ఉంది కనుక మీరు పడగొట్టారు. కాబట్టి నిజాయితీగా ఎన్నికలలో మీరు నెగ్గి ఆ విధంగా ప్రతిపక్షాలను రాకుండా చేసినట్లయితే అది మీ క్రెడిట్, గాని ప్రతిపక్షాలు వచ్చాక మాయోపాయాలు పన్ని మీ బలం అంతా ఉపయోగించి ఏవిధంగా వాటిని నాశనం చేయాలో అవిధంగా వాటిని నాశనంచేసిన తర్వాత అవి అసమర్థమైన ప్రభుత్వాలు. మేమే సమర్థమైన ప్రభుత్వాలు అనడంలో అర్థం లేదు. ప్రతిపక్షాలనుంచి ఎవరైతే మంత్రులుగా ఉన్నారో వాళ్ళను ఈరోజున రచ్చకీడ్చి విచారణ చేస్తున్నారు. కాంగ్రెసు మంత్రులు అంత కంటే హెచ్చు దోషాలు చేసిన వారిని రచ్చకీడ్చి విచారణ చేశారా? ఈ ఎమెండ్మెంట్సు ద్వారా ప్రజలను నోరు ఎత్తకుండా చేసే ప్రయత్నం చేస్తూ మీరు ఎన్ని అన్యాయాలు చేసినా, ఎన్ని దుర్మార్గాలు చేసినా నోరు ఎత్తకుండా చేయడానికి ఈ సవరణ చేస్తున్నారు. అయ్యపురెడ్డి గారు ఆ విషయంలో ఏమీ భయపడవలసిన పనిలేదు అంటున్నారు. ఒకప్పుడు భూసంస్కరణల జాయింటు సెలక్టు కమిటీ వచ్చినప్పుడు వారు అట్లాగే అన్నారు. ఇప్పుడు దాని విషయంలో ఎన్ని భయాలు వచ్చినాయో వారికి తెలుసు. కాబట్టి లాయర్సు ఎట్లాగైనా చెప్ప గలుగుతారు. గోఖలేగారు పార్లమెంటులో సంఘర్షణకు దిగడానికే సుప్రీంకోర్టు నిశ్చయించుకుంటే ఆరోజు న్యాయ వ్యవస్థకు ఈ దేశంలో నిజంగా దుర్దినం కాగలదు. కబర్దారు అంటున్నారు. కూకటివేళ్ళతో పీకివేస్తాము అంటున్నారు సుప్రీంకోర్టు బిల్డింగును క్లబ్ గా చేస్తాము అంటున్నారు. ఇంతకంటే భయపెట్ట వలసింది ఇంకేముంది. ఏ న్యాయాధికారి అయినా సరే ఈ ఉద్యోగం వద్దురా బాబూ అని రాజీనామా ఇచ్చే పరిస్థితి వచ్చేటటువంటి ఉపన్యాసాలు ఇచ్చారు పార్లమెంటులో. ఇలాంటి ఉపన్యాసాలు ఇచ్చిన ఈ పెద్దమనుషులు ఈనాడు

ఏమంటారంటే ఇటు పార్లమెంటు, అటు న్యాయ వ్యవస్థ రెండూ కలిసిమెలిసి పోవాలి అంటారు. అందుకే ఈ ట్రిబ్యునల్సు అంటారు. ఈ భూసంస్కరణల ట్రిబ్యునల్సు చేసినట్లు న్యాయం చేయడానికి. ఒక్కొక్క ట్రిబ్యునల్ అధికారి రెండు లక్షలకు తక్కువ సంపాదించిన వారు లేరు. మన రాష్ట్రంలో ఇటువంటి ట్రిబ్యునల్సు ద్వారా లక్షలకు లక్షలు ప్రజల్ని దోచుకోవడానికి ప్రయత్నం చేస్తూవుంటే ఇంకా ఎన్ని ట్రిబ్యునల్సు పెట్టి ఉన్న గోచీ కాస్తా ఊడబెరుకుతారు. అందువల్ల ఈ ట్రిబ్యునల్సు ఎట్లా పెట్టినా అవి న్యాయ స్థానంలో అన్యాయ స్థానాలో గాని మనం చేస్తున్నది మాత్రం సరైంది కాదని నేను భావిస్తున్నాను. రాబోయే ఉదయభానులు చక్కని సందేశం కూడా ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ స్థిరపడేవరకు ఎన్నికలు వాయిదా వేయాలి అన్నారు సంజయ్‌గాంధి. మన ఆర్థిక వ్యవస్థ చక్కబడేది ఎప్పుడు? మనం ఎన్నికలు జరిపేది ఎప్పుడు? ఏమైనా అర్థం ఉందా?

శ్రీ జె. వెంగళరావు:—రాజ్యాంగం సవరణ బిల్లు విషయంలో సంజయ్ గాంధి విషయం ఎందుకువచ్చిందండి?

శ్రీ కె. రంగదాసు:—అప్పుడు ఆయనే ప్రధానమంత్రి కాబోతున్నారు.

శ్రీ జె. వెంగళరావు: ఎవరు చెప్పారు మీకు?

శ్రీ కె. రంగదాసు:—అప్పుడు రాజ్యాంగం సవరణగురించి వచ్చిన దానిని బట్టే వారు చెప్పిన తర్వాతనే ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రకు వచ్చారు. ఆయన 5 సూత్రాలు ఇస్తే అవి మీరు, మేముకూడా నెత్తిన పెట్టుకుంటున్నాము.

శ్రీ జె. వెంగళరావు:—మేము పెట్టుకొంటున్నాము. మీకు ఏమీ ఖర్మ వచ్చింది?

శ్రీ కె. రంగదాసు:—మేము పెటుకుంటున్నాము. లేకపోతే మేము చెప్పిన పనులు మీరు చెయ్యరయ్యె. ఏ ఒక ఎన్నిక ఆధారంగా భారత్ పై తీర్పును భావి తరాలవారు ఇవ్వలేరు. వారికి బలమైన ఆర్థిక వ్యవస్థ అవసరం. ఇంకా ఉన్నతమైన విషయాలు ఆధారంగా దేశ పరిస్థితులపై తీర్పు ఇవ్వడం జరుగుతుంది. అయ్యా, మీరు ఎన్నికలలో పోటీ చేస్తారా అని అడిగితే ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు జరిగిప్పుడు ఆలోచిస్తాముఅన్నారు మన ప్రధాన మంత్రిగారి కుమారుడు యువజన కాంగ్రెసు నాయకుడు. అసలు దాంట్లో వీరు ప్రవేశించిన తర్వాతనే దీనికి ఒక రూపం రావడం జరిగింది. దీని నాయకత్వం క్రింద రాష్ట్ర రాష్ట్రాల వెలుగొందుతుందో చూస్తున్నారు. తర్వాత ఇందిరా గాంధిగారు ఒక్క విషయం అన్నారు. ఈ సవరణ ద్వారా ప్రజల సార్వభౌమాధి కారాన్ని తిరిగి చాటుతూ రాజ్యాంగం ప్రజలకోసమే అన్నారు. ప్రజల సార్వభౌమాధికారం ఎక్కడ గాలికి పోయిందో. ప్రజల అన్ని అధికారాలు

తీసుకొని పని చేస్తున్నది. ఆర్టికల్ 31 డి లో ది ప్రివెన్షన్ ఆఫ్ యాంటి నేషనల్ ఏక్టివిటీస్ అన్నారు. ఇప్పుడు నేను ఇక్కడ అన్న మాటలు రైటనే అంటే నేను దీని క్రిందికి వస్తాను. సందేహం లేదు. ఏమీ భయం లేదు.

శ్రీ జె. వెంగళరావు:- మీకు ఆ భయం లేదు. ఇక్కడైనా మేము చేయదలచుకుంటే అడ్డు లేదు అట్లా చేయదలచుకోలేదు.

శ్రీ కె. రంగదాసు :-ఎక్కడ మాకు మాట్లాడే అధికారం ఉంది. బయట సంగతి చెభుతున్నాను. ధైర్యంగా మాట్లాడుతాము. పిరికిపందలం కాదు. ధైర్యంగా అంటాము అనవలసినమాట. అవసరమైతే జైళ్ళకు వెళతాము. ఇది వరకు వెళ్ళాము. ఇప్పుడు వెళతాము, ఏమీ భయం లేదు. ఈ విషయంలో ఒక సందర్భంలో ప్రధానమంత్రిగారు అన్నారు దీని గురించి జవాబు చెప్పడంచాలా కష్టము. దీని గురించి జవాబు చెప్పడం కష్టంగా వుంటే లాయర్స్‌కు ఎందుకు వది లేసారు యిది. వదిలివేసితే ఎప్పుడైనా సమయం వచ్చినప్పుడు కోర్టులలో మీరే ఒకరు యస్ అని ఒకరు నో అని వాళ్ళను గోడౌన్ చేయడానికి. ఇటువంటి ప్రధానమైన ఎమెండుమెంటు తీసుకు వచ్చినప్పుడు దీని క్రిందికిఇవి వస్తున్నాయి ఈ పద్ధతులలో మీరు అనుసరించినట్లయితే వస్తున్నాయి. ఇంతవరకు కేంద్రంలో ప్రభుత్వం నిలవడానికి బాగా తోడ్పడినటువంటి కొన్ని రాష్ట్రిలలో మీ మీ ప్రభుత్వం నిలవడానికి తోడ్పడినటువంటి కమ్యూనిస్టు పార్టీ సెక్రటరిగారు అన్నారు ఈ ఎమెండుమెంట్స్ తప్పకుండా బలపరుస్తున్నాము కాని 5 సంవత్సరాలు 6సంవత్సరాలకు పెట్టి ఎన్నికలు లేకుండా చేసితే నేనూ నా పార్టీ తప్పకుండా ప్రతిఘుస్తాం అవసరమైతేఉద్యమాన్ని లేవదీస్తాం అన్నారు దీని క్రిందకు రాదాఅది.మీఉనికి కారకులైనటువంటి వాళ్ళను కూడా రేపు దీని క్రిందికి తీసుకునే అవకాశాలున్నాయి మీకు. ప్రధానమైనటువంటి ఎమెండుమెంట్స్ తీసుకు వచ్చినప్పుడు స్పెసిఫిక్‌గా ఉండాలి. మీ ఇష్టం వచ్చినట్లు మీకు అవసరం వచ్చినప్పుడు దీన్ని తీసుకు వస్తే దేశానికే చాలా ద్రోహం చేసిన వారు అవుతారు. అని నేను ఘంటాపథంగా చెపుతున్నాను. మీసా క్రింద ఎలాంటి వారిని అరెస్టు చేసారు. మన రాష్ట్రింలో ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలు తెలిసి. పరిస్థితులు అవగతం చేసుకున్నందువల్ల మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నందువల్ల పరిస్థితులను అర్థం చేసుకుని చాలా తక్కువ చేసి వుండవచ్చు. కొన్ని వేలు మాత్రం చేసి ఉండవచ్చు.

శ్రీ జె. వెంగళరావు:-మేము మిమ్మల్ని ఎవరినయిన ముట్టుకున్నామా అండి?

6-10 pm. శ్రీ కె. రంగదాసు :-మమ్మల్నే కాదు, ఇతరులను చేసినా కొంత ఇది వుంది. మిగతా రాష్ట్రిలలో చూస్తున్నాము. జైళ్ళలో వేలకు వేలు నిండిపోయారు. కాబట్టిఅటువంటి అవస్థ లేకుండా చేయవలసిన బాధ్యత ఉన్నది.

పాపం,మన అధ్యక్షుడిని హైదరాబాదునుంచి మహబూబ్‌నగర్ తీసుకు వెళ్ళాలంటే హెలికాప్టర్‌లోనే తీసుకుపోవాలి. రోడ్డుమీద వెడితే వారి శరీరం నొప్పుతుందని వారి ఆరోగ్యం చెడుతుందని ..

(శ్రీ) జె. వెంగళరావు:—కానిస్టిట్యూషన్ అమెండ్‌మెంటుకి, దీనికి సంబంధంలేదు.

(శ్రీ) కె. రంగదాసు:—నేను అదే చెబుతున్నాను. ఇంత కుషామత్ చేసుకుంటూ, ఈ ఎమెండ్‌మెంట్ ద్వారా కబర్దార్, సంతకం పెట్టు అనే పరిస్థితి తీసుకువచ్చారు. ఈ రకంగా ప్రెసిడెంటును బొమ్మగా చేసి ప్రధానమంత్రి చెప్పిన దానికి రబ్బరు స్టాంప్ వేసే పరిస్థితిలో ప్రెసిడెంటుగారిని పెట్టారని అంటే చాలా అసంగతమని చెబుతున్నారు.

(శ్రీ) జె. వెంగళరావు:—ఇందాక రామచంద్రా రెడ్డి గారు ఆ పాయింట్ మీద క్లియర్‌గా చెప్పారు. ఇప్పుడు కూడా ప్రైమినిస్టరు అడ్వైజు ప్రకారం నడవాలి.

(శ్రీ) కె. రంగదాసు:—ఇంతకు ముందు కానిస్టిట్యూషన్‌లో వున్నది వేరు ఇప్పుడున్నది వేరు. ఇంతకుముందు వున్న దానిలో వారు సలహా యివ్వవచ్చు. ఇప్పుడు చేసిన దానిలో వారు ఇచ్చిన ప్రకారం చేయాలి. ఇంత తేడా పెట్టుకొని చీఫ్ మినిష్టరు గారు మమ్ములను గారడి చేస్తే మేమేం చేయాలి.

(శ్రీ) జె. వెంగళరావు:—స్టేట్‌లో కూడా అన్ ది అడ్వైస్ ఆఫ్ ది క్యాబినెట్ అండ్ చీఫ్ మినిష్టర్, గవర్నరు వుండాలనేది యిదివరకు వున్నది, ఇప్పుడు వున్నది.

Sri K. Rangadas:—"There shall be a Council of Ministers with the Prime Minister at the head to aid and advise the President in the exercise of his functions." అని ఇంతకు ముందు వున్నది. ఇప్పుడు.........

"There shall be a Council of Ministers with the Prime Minister at the head, to aid and advise the President, who shall in the exercise of his functions act in accordance with such advise." దానికి, దీనికి తేడా లేదంటే ఎట్లా?

(శ్రీ) జె. వెంగళరావు:—ఇదివరకు వున్నదానిని క్లియర్‌గా చెప్పారు.

(శ్రీ) కె. రంగదాసు:—మొత్తంమీద వారు ఏమి చెబితే అది చేయమని చెప్పారు. ప్రెసిడెంటును తీసివేసి ప్రైమినిష్టరు, ప్రెసిడెంటు వారే అయిపోతే వంచాయితి పోయింది కదా. ఎందుకవన్నీ పెట్టడం. వీరు చెప్పడం, వారి ద్వారా చేయించడం. ఆ శ్లోకాలు, ఆ మంత్రాలు మీకే వచ్చు. అయ్యవారిని

కూర్చోపెట్టి, మీకు వచ్చి ఆ శ్లోకాలు, మంత్రాలూ ప్రక్కనుంచి చెబుతూవుంటే ఆయన శ్లోకాలు చదవడం ఎందుకు? మీరే చదవండి. తప్పేమున్నది? ఈ రకంగా చేసి, ఏ అధ్యక్షుడికి అధికారాలు లేకుండా చేయడం దురదృష్టకరమైన విషయమని మనవి చేస్తున్నాను. డ్యూరేషన్ ఆఫ్ హౌస్—పార్లమెంటుకు మన స్టేటుకు ఎక్కువ చేసారు—దానిని గురించి ఇంతకు మునుపే మాట్లాడుకున్నాం. ఓటర్సుకంతా దోకా చేసి గుత్తాధిపత్యం తీసుకున్నాము. 10 ఏళ్ళ వరకు చలనం లేదు. అంతలో ఎప్పుడైనా మంత్రివర్గంలో మార్పు వస్తే రావచ్చు. ఈ మధ్యలో మెంబర్లు చస్తే చావచ్చు.

శ్రీ కె. వెంకటరావు :—6 సంవత్సరాలే వుండేది. 10 ఏళ్ళు ఎట్లావుంటారు?

శ్రీ కె. రంగదాసు :— ఎప్పుడు జరుగుతుందో సంజయ్ గాంధీకే తెలియక పోతే మనకెట్లా తెలుస్తాయి? ఆర్టికల్ 100లో మన కోరంగురించి చర్చించారు. ఇంతకువరకు 1/10th కోరమ్ అని పెట్టారు ఇన్ని మార్పులూ చేసి ప్రజాస్వామికంలో, పార్లమెంటులో కోరమ్ అవసరంలేకుండా చేసేది పెట్టారు. అది రూల్స్‌లో పెడతారట. నా ప్రభుత్వం చేసింది. నా ప్రభుత్వం చేసింది అని రొమ్ము కొట్టుకొని చెప్పే సభ్యులు సిగ్గులేకుండా 1/10thకోరమ్ కూడా వుండడానికి వీలులేకుండా తీసివేస్తున్నారు అంటే ఇంతకంటే ఘోరమైన విషయం ఏమిటి? 1/10th కోరమ్ కూడా పెట్టక పోయినట్లయితే 600 మంది సభ్యులున్న పార్లమెంటులో 1/10th అక్కడ కూర్చోలేరా? మూడువందలమంది వున్న చోట 30 మంది కూర్చోలేరా 30 మంది మంత్రులే వున్నారు ఆ 30 మంది కూర్చున్నా కోరమ్ అవుతుంది.

శ్రీ జి. అయ్యపురెడ్డి :— కోరమ్ నిర్ణయించుకొనే అధికారాలు పార్లమెంటుకు ఇవ్వబడింది. ఈ శాసనసభలో ఒక బిజినెస్ ట్రాన్సాక్షన్ చేయాలంటే మనం రూల్స్‌లో ప్రొవైడ్ చేసుకోవచ్చు.

Freedom was given to the Parliament and Legislatures in regard to fixing of quorum. కోరమ్ రిటైన్ చేసుకొనడానికి అధికారం వుంది.

శ్రీ కె. రంగదాసు :— వోటింగ్ తీసుకునేటప్పుడు 1/10th ఆఫ్ ది హౌస్ స్ట్రెంత్ లేకపోయినట్లయితే, 10 మంది మెంబర్సు అయినా వుంటే వోటింగ్ తీసుకొనే అవకాశం వున్నది. అది కూడా రూల్స్‌లో పెడతారట. స్పెసిఫిక్‌గా వున్నది తీసివేసి వాళ్ళ యిష్టం వచ్చినట్లు రూల్స్‌లో చేసుకోవడానికి ఈ ఆర్టికల్స్ చేంజ్ చేయడం భావ్యంకాదని అంటున్నాను. న్యూ ఆర్టికల్ 257ఎ అని పెట్టారు ఈ విషయంలో చాల జాలిగా వున్నది. స్టేట్స్ యొక్క అధికారం పూర్తిగా లేకుండా చేసారు. ఎక్కడైనా చిన్న మిల్లులో చిన్న తగాదా వచ్చిందంటే మరేదైన చిన్న వ్యవహారం వచ్చిందంటే ముఖ్యమంత్రిగారు కోరకుండానే ఆంధ్రప్రదేశ్‌లో

ప్రళయం వచ్చిందని ముఖ్యమంత్రిగారిని విచారించకుండానే మిలటరీని పంపించే అధికారం తీసుకుంటున్నారు. ఇది చాలా అన్యాయమైన విషయం. ఏ స్టేట్‌లో అయినా అక్కడా పోలీసు కంట్రోలు చేయలేని పరిస్థితిలో స్టేట్ గవర్నమెంటు కోరితే మిలటరీని పంపించి, ఎన్ని కోట్ల రూపాయలు మా నెత్తిమీద విధించినా యిచ్చుకొనేటట్లు యింతకుముందు వుండేది. ఇప్పుడు అవంటిదేమీ అవసరం లేకుండానే నీకు ఆపద వచ్చింది పుత్రా, మిలటరీని పంపిస్తున్నామని, నీ రాష్ట్రాన్ని కాపాడుకోమని అక్కడనుంచి ఆర్మ్‌డ్ పోలీసును పంపించడం స్టేట్ యొక్క అధికారాలను లుప్తం చేసినట్లు అవుతుంది. ముఖ్యమంత్రిగారు దీనికి అంగీకరించాం పోవయ్యా అన్నారు. వారన్ని అంగీకరించారు, అన్నీ చేశారు. నిజాయితీగా సూత్రంగా చెప్పుకోవాలంటే మేమేదైనా అమెండ్‌మెంటు చెబితే అయ్యేదా, పొయ్యేదా. మాకున్న బాధలు. వారందరికీ వున్న బాధలు మాద్వారా మొర పెట్టుకోవడం అపోజీషన్ పార్టి వారిని, ట్రెజరీ బెంచెస్ వారిని అన్నీ కలపి మేము చెబుతున్నాము. ఇవన్నీ గుర్తించి భవిష్యత్తులో అయినా ఇటువంటివి తీసుకురాకుండా కేంద్రం జాగ్రత్త పడితే బాగా వుంటుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను,

శ్రీ కె. రామనాథం (ముదినెపల్లి):- అధ్యక్షా, చాలమంది పెద్దలు ఎంతో మంది ప్రముఖులు చెప్పిన వ్యాఖ్యలతో సహా న్యాయ సంబంధమైన విషయాలగురించి మాట్లాడడం జరిగింది. దీనిపైన యింకా పెద్దగా చర్చ మనం చేయవలసిన అవసరం లేదు. ఈ రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం, సవరించేటువంటి అధి కారాన్ని గురించి ఒక సామాన్య మానవుడిగా మాట్లాడుదామని నా కోరిక. రాజ్యాంగం సర్వసామాన్యంగా ప్రజాభిష్టాన్ని వ్యక్తం చేసేటటువంటి డాక్యుమెంట్ గా ఉండాలి, ప్రత్యేకించి ప్రజాస్వామ్యంలో ప్రజల పరిపాలన కావాలనేది కోరుకొనేటటువంటిది ప్రజలలో మెజారిటి యొక్క అభిప్రయాన్ని వారి అభీష్టాన్ని వ్యక్తం చేస్తే రాజ్యాంగం ఏ దేశంలో అయినా ముఖ్యం. రాజ్యాంగం ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా గాని, ప్రజల యిష్టానికి ప్రతిబింబంగా లేకుండా ఉండేటట్లయితే దాని మనుగడచాల కష్టం అవుతుంది. లోగడ మన రాజ్యాంగం అనేక మేధావులతో. అనేక శాసనసభల నుంచి వంపిన ప్రజా ప్రతినిధులతో తయారు చేసుకోవడం జరిగింది మన రాజ్యాంగం పూర్తిగా విఫలం అయిందని చెప్పుకోవలసిన అవసరం లేదు. మన రాజ్యాంగం ఇన్ని సంవత్సరాల నుంచి చక్కగా నడిచిందని చెప్పాలి. వచ్చినటువంటి కొన్ని భేధాభిప్రాయాలు గాని ఉన్నటువంటి మూడు అంగాల మధ్య వచ్చిన ఘర్షణ గాని మనం సర్దుబాటు చేసుకోవలసిన అవసరం సమయానుకూలంగా ఏర్పడుతూ ఉంటుంది. సమయం మారుతుంది. కాలంతో పాటు విలువలు మారుతూ ఉంటాయి. ఈ విలువలతో పాటు రాజ్యాంగాన్ని మార్చుకోవాలి. రాజ్యాంగం అనేది కృష్ణ భగవానుడు చెప్పిన గీతగాను, మహమ్మదు యిచ్చిన ఖురాన్ గానో భావించి దీనిని మార్చే అధికారం ప్రజలకు ఎవరికి లేదని చెప్పుకొనడం నిజమైన విషయం కాదు.

దానిమీద యివ్వడు ఎవరికి భేదాభిప్రాయం ఉన్నదని అనుకోను. మన రాజ్యాంగంలో 368 ప్రకరణంలో రాజ్యాంగాన్ని మార్చుకొనె అధికారం పార్లమెంటుకు యివ్వడం ఆ విధంగా రాజ్యాంగాన్ని మార్చడానికి ఏ విధమైన అభ్యంతరం లేదని చెప్పడం కూడ జరిగింది. ఏ రాజ్యాంగం అయినా కూడ మా మార్పుకు అనుగుణంగా ఉంటుంది గాని మార్చడానికి వీలు లేనటువంటి రాజ్యాంగం ప్రపంచంలో ఎక్కడా లేదు. మార్చడానికి కష్టమైన ప్రొసీజర్ పెట్టేటటువంటిది రిజిడ్ కాన్‌స్టిట్యూషన్ అని, తేలికగా మార్చేటటువంటి దానిని ఫ్లెక్సిబుల్ కాన్‌స్టిట్యూషన్ అని అంటాము. మన రాజ్యాంగ అధినేతలు చాల దూరదృష్టితో అటు ఫ్లెక్సిబుల్ కాకుండా, రిజిడ్ కాకుండా అమెరికాలో ఉన్న పద్ధతిగా సభ్యులలో 2/3 వంతు మెజారిటి, స్టేట్స్‌లో 3/4 వంతుల మెజారిటి అని కాకుండా మన రాజ్యాంగంలో పెట్టుకొన్నది రాజ్యాంగ సవరణ కావాలి అనేటట్లైతే అసెంబ్లీ అయిన వారిలో 2/3 వంతు మెజారిటి అని, సేనేట్‌లో 50 పర్సెంట్ మెజారిటి కావాలనేటటువంటిది పెట్టాము

అమెరికన్ రాజ్యాంగంతో పోల్చినప్పుడు మన రాజ్యాంగం ఫ్లెక్సిబుల్ కాని బ్రిటిషు రాజ్యాంగంతో పోల్చినప్పుడు అక్కడ వ్రాసిన రాజ్యాంగం లేకపోయినప్పటికీ— 6-20 p. m. దానికంటె రిజిడ్‌గానే మన రాజ్యాంగం ఉంది. ఒక భావోద్రేకంతో ఆవేశంతో వచ్చిన ప్రతి మార్పునకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటుపోవాలనేపద్ధతి కాకుండా కొంత వరకు ఆలోచించి రాజ్యాంగ సవరణలు తీసుకురావాలనే ఉద్దేశంతో అటువంటి రిజిడిటిని పెట్టడం జరిగింది. రాజ్యాంగాన్ని మార్చే అధికారం

గురించి 43 సార్లు సవరణలు తెచ్చినప్పుడు లేని ప్రశ్న 44 వ సవరణ సందర్భములో లేవదీస్తున్నామంటె ఏదో కావాలని లేవాదీస్తున్నదితప్ప పార్లమెంటుకు ఉన్న సార్వభౌమఅధికారాన్ని ప్రశ్నించె విషయంకాదు ప్రతివిషయానికిరాజ్యాంగసభను ఏర్పాటు చెయాలంటె సాధ్యమయే విషయం కాదు. కొన్ని దేశాలకు సంబంధించిన రాజ్యాంగాలలో రాజ్యాంగ సవరణకు సంబంధించి రిఫెరెండం ప్రొవిజన్ ఉంది. మన రాజ్యాంగానికి సంబంధించినంతవరకు రాజ్యాంగాన్ని మార్చె పద్ధతిని పూర్తిగా రాజ్యాంగములోనే నిర్వచించటము జరిగింది. ఆ పద్ధతిని అనుసరించి మనం రాజ్యాంగాన్ని మార్చుకోవడం విడ్డురం కాని వింత కాని ఏమీ లేదు. దీనిని గురించి గోరంతలు కొండంతలు చేయవలసిన అవసరము లేదు. మన రాజ్యాంగము

ఇప్పుడు తలపెట్టిన మార్పులు చాలా అవసరం ఉన్న మార్పులు. వాటితోబాటు మరికొన్ని మార్పులు కూడా తెస్తున్నారు. ఇందులో పెద్దగా అలజడి చెందవలసిన మార్పులు లేవు. ఈశాసనసభలో కాని పార్లమెంటులో కానిమన ఆర్థికాభివృద్ధిని గురించి మాట్లాడేటప్పుడు సమాజంలోని బలహీన వర్గాల అభ్యుదయం గురించి మాటాడేటప్పుడు మన సమాజస్థాపన గురించి మాట్లాడేటప్పుడు వెంటనే మార్పులు చేయాలని కోరడంమనకు తెలుసు. కాని ఆచరణలో తీసుకువచ్చిన **చట్టాలను** కోర్టులు పదేపదే కొట్టివేయడం, ప్రాథమిక హక్కులకు భంగం**కలిగి**

స్తున్నాయనే కారణంతో కొట్టివేస్తున్నడం కూడా తెలిసిన విషయమే. ప్రాథమిక హక్కులనేవి అన్నింటికంటె ముఖ్యమైనవని వాటిని రాజ్యాంగ సవరణ జరిగితేనే కాని ముట్టుకోవడానికి లేదని కోర్టులు చెప్పడం వల్లనే ఈ సవరణ అవసరమైనది. ఈ దేశాన్ని వి... అ...లన్నీ చేయాలి, సమాజలో అట్టడుగున ఉన్న ప్రజానీకాన్ని ... పైకి తేవాలి, పేదరికాన్ని ఏ విధంగా నిర్మూలన చేయాలి వీటిపై ఆదేశిక సూత్రాలలో పొందుపరచడం జరిగింది. కాని అవి జస్టిషియబుల్ కావు కనుక వాటికంటె ప్రాథమిక హక్కులు ముఖ్యమైనవనే ధోరణిలో కోర్టులు తీర్పులు ఇవ్వడం జరిగింది. కోర్టులను గురించి తక్కువగా మాట్లాడడం, కించపరచడం నా ఉద్దేశం కాదు. చట్టాన్ని దేనినైనా రాజ్యాంగానికి అన్వయించడానికి ప్రయత్నం చేయాలి. చట్టంలో కొంత లోపం ఉందని కోర్టు చెప్పినప్పుడు దానిని సరి చేసుకొని ప్రగతికి అడ్డం వచ్చిన ప్రతి విషయం సరిచేసుకో వలసి ఉంది. ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని కాని మనం ఆశించే సంస్కరణలు తీసుకురావడానికి ఆటంకంగా ఉన్నా యని కాని భావించినప్పుడు వాటిని సవరించ వలసిన అవసరం ఎంతైన ఉంది. అందుకు ఏమేమి ... ఏమేమి కు రాజ్యాంగ సవరణలు తలపెట్టడం జరిగింది ఆదేశిక సూత్రాలను ప్రాథమిక హక్కులకంటె పైన పెట్టడం జరిగింది. ఆదేశిక సూత్రాలు జస్టిషియబుల్ కాక పోవచ్చును, ఎన్‌ఫోర్సియబుల్ కాకపోవచ్చును. కాని వాటికి ... ఏదైనా చట్టం తెచ్చినప్పుడు ఆ చట్టం ప్రాథమిక హక్కులకు విరుద్ధమనే కారణంగా చట్టం కొట్టి వేయడానికి వీలులేదని చెప్పడానికి రాజ్యాంగ సవరణను ఇప్పుడు తీసుకు రావడం జరిగింది. ఆ రూపంగా ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రాథమిక హక్కులను కుదించడం జరిగింది ప్రాథమిక హక్కులు అన్నింటి కంటె మిన్న అని ఆదేశిక సూత్రాలకు విలువ ఉండకూడదని కోర్టులు చెప్ప డానికి లేకుండా సమాజ పునర్నిర్మాణానికి ఇది అవసర మనే దృష్టితో రాజ్యాంగ సంస్కరణను తలపెట్టడం జరిగింది. ఉన్న వాటిని దేనిని తీసివేయడం లేదు. ప్రాథమిక హక్కులపై రిస్ట్రిక్షన్స్ ఇది వరకే పెట్టడం జరిగింది. ఆర్టికల్ 39 లో ఉన్న 1—2 సబ్ సెక్షన్స్‌కు మాత్రమే కాక మొత్తం పార్టును అంతా ప్రాథమిక హక్కులకంటె ముఖ్యమైనవని ఆ పార్టును ఎన్ ఫోర్స్ చేయడానికి ఎప్పుడు ఏ చట్టం చేసినా ఆ చట్టం ప్రాథమిక హక్కుల ప్రచురణకు వ్యతిరేకమైనప్పటికి ప్రశ్నించ డానికి అవకాశం లేదని చెప్పడం జరిగింది ఆదేశిక సూత్రాలకు ఆ విధంగా ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కోర్టుల అధి కారాల గురించి గోరంతలు కొండంతలు చేస్తున్నారు. ట్రిబ్యునల్స్ పద్ధతి ఫ్రాన్సులో ఉంది ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌ను వేయడానికి అవకాశం అక్కడ ఉంది. అధికారులకు సంబంధించిన ప్రమోషన్లు గురించి ట్రాన్స్‌ఫర్స్ గురించి కోర్టులలో ఎన్నో రిట్సు వేయడం, వారు ఇచ్చిన స్టే ఉత్తరువుల వల్ల తీర్పుల వల్ల అనేక మందికి అంత కంటె ఉన్నతమైన పదవిలో ఉండ వలసిన తరుణంలో

అన్యాయం జరుగుతున్న విషయం మనం చూస్తున్నాం. వీటిని తొలగించాలంటే ట్రిబ్యునల్స్‌ను ఎక్కువగా ఏర్పాటు చేసి అంత కంటె ఉన్నతమైన విషయాలపై నిర్ణయం చేయడానికి వీలుగా కోర్టులను ఫ్రీ గా ఉంచాలనే ఉద్దేశంతో ట్రిబ్యునల్స్‌కు సంబంధించిన ప్రొవిజన్ ఇందులో చేయబడింది. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ ద్వారా ఇటువంటివి త్వరితంగా పూర్తిచేయ వచ్చును. అదే విధంగా సెంట్రల్ లాస్ కు సంబంధించి వేర్వేరు రాష్ట్రాల హైకోర్టులు వేర్వేరు విధాలుగా తీర్పులు ఇవ్వడం జరుగుతోంది. అటువంటి కన్‌ఫ్యూజన్ తొలగించడానికి వీలుగా రెండు కోర్టులు భిన్న మైన తీర్పులు ఒకే చట్టంపై చెప్పినప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్ల వలసి ఉంది. అందువల్ల పార్లమెంటు చేసిన చట్టాలను ప్రశ్నించడం అనేది ఒక సుప్రీం కోర్టులోనే జరగాలి కాని మిగతా హైకోర్టులకు ఉండకూడదని భావించడం జరిగింది. అటు వంటి సవరణ కూడా ఇందులో తీసుకురావడం జరిగింది కోర్టుకు ఉన్న అధికారాలు పరిమితం చేయాలని కాని కించపరచాలని కాని ఎవరికి ఉద్దేశం లేదని అందరికి తెలిసిన విషయమే. ప్రజలకుగల సార్వభౌమాధికారం గురించి చెప్పేటప్పుడు ప్రజల చే ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులతో కూడిన పార్లమెంటు. శాసన సభలు అనేది అందరికి తెలుసు. ప్రజల సార్వభౌమాధికారాన్ని గురించిగట్టిగా చెబుతున్నామంటే పార్లమెంటు సార్వభౌమాధికారాన్ని గురించి చెబుతున్నామని గమనించాలని కోరుతున్నాను. పార్లమెంటు కాలాన్ని ఒక సంవత్సరం పొడిగించడం, తగ్గించడం అనేది ప్రధాన మైన విషయం కాదు. రాజ్యాంగ సవరణ అక్కర లేకుండానే పార్లమెంటు కాల పరిమితిని పెంచే అధికారం పార్లమెంటుకు ఉంది, రాష్ట్ర శాసన సభల కాల పరిమితిని అధికారం కూడా పార్లమెంటుకు ఉంది. ఈ సవరణ రాకముందే పార్లమెంటు కాలాన్ని ఒక సంవత్సరం పెంచడం జరిగింది. ఐదు సంవత్సరాలుగా ఉన్న దానిని ఆరు సంవత్సరాలు చేయడంవల్ల ఏదో తప్పు జరిగినట్లు చెప్పడం సరైనది కాదు. రాజ్య సభ, కౌన్సిలు పరిమితి ఆరు సంవత్సరాలు ఉండగా అదే విధంగా ప్రత్యక్ష ఎన్నిక ద్వారా వచ్చిన పార్లమెంటుకు శాసన సభలకు ఉండడం సమంజసంగా ఉంటుందని ఆ విధంగా చేయడం జరిగింది. ఇవన్నీ రాజ్యాంగ సవరణలతో తెచ్చిన చిన్న విషయాలే కాని అంతకంటె ఏమి లేదు. ఇందులో ముఖ్యమైనది ప్రాథమిక హక్కుల కంటె ఆదేశిక సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం. అట్లా చేయక పోతే అవసరమైన సంస్కరణలు తీసుకురాలేనప్పుడు రాజ్యాంగాన్ని అంతం చేసేవారికి విప్లవాత్మకమైన మార్పు కావాలనే వారికి అవకాశం లభిస్తుందని అట్లా కాకుండా క్రమేణా మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో న్యాయ సమ్మతంగా మార్పులు తేవాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని మార్పు చేయడం జరిగింది. What cannot be mended shall have to be ended. నూటికి 85 మందిగా ఉన్న పేద ప్రజానీకానికి అవసరమైన చట్టాలు తీసుకురాకపోతే అవసరమైన సంస్కరణలు, మార్పులు తీసుకురాకపోతే, ఆస్తి హక్కు మాత్రమే ప్రధానమైనది

అనుకుంటే తప్పకుండా ఈ దేశంలో విప్లవం, హింస చెలరేగుతాయి. వాటిని నిరోధించడానికి కావలసిన మార్పులు ప్రశాంతంగా తేవడానికి ఈ సవరణలు తెస్తున్నాం. మనమందరం సంతోషించ వలసిన విషయం. ఏకాభిప్రాయంతో సమర్థించవలసిన విషయం. అందరూ సమర్థించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, మా పార్టీ పాయింటు ఆఫ్ వ్యూ కామ్రేడ్ శ్రీ కృష్ణగారు చెప్పిన తరువాత కొంత మంది మిత్రులు అపోజిషన్ పేరుతో కొన్ని కామెంట్స్ చేశారు. మాకు సంబంధించినంత మట్టుకు ఈ ఎమెండ్ మెంట్స్‌ని కొన్ని కండిషన్స్ తోటి కొన్ని సవరణల తోటి ఆహ్వానించాము, బలపరిచాము. ఇంకా రేడికల్‌గా తీసుకు రావలసి ఉంటుందని కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే ఈ ఎమెండ్ మెంట్స్‌ని అపోజ్ చేసేవారు ఈ దేశంలో ఉన్నటువంటి మోనాపలిస్టులకు, ఈ దేశంలో ఉన్న లాండు లార్డ్స్‌ని, ఈ దేశంలో ఉన్న బ్లాక్ మార్కెట్స్‌ని, ఈ దేశంలో ఉన్న పావర్టీని చూపించి, ఇవి అన్ని ఇలా ఉన్నాయి కనుక, మీకు ఇవి అన్నీ బాగు చేయడం కోసం పవర్ అంతా మీ చేతిలో ఉంది కనుక, మీకు ఇవి అన్నీ బాగు చేయడానికి ఎవరు అడ్డువచ్చారో—అటువంటప్పుడు మీరు ఏమి చేయలేరు కనుక ఈ ఎమెండుమెంట్స్ అనవసరం, దీనివల్ల కూడా ఏమి ప్రయోజనం లేదు అనే ఆర్గ్యుమెంటు ఒకటి చేస్తున్నారు. సరిగా. ఈ మధ్య మొత్తం మన అందరి యొక్క జీవితంలో రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత, పీపుల్ మేండేట్ నిచ్చిన తరువాత, గోలక్‌నాథ్ కేసు సంధర్భంలో స్పష్టంగా. ప్రోగ్రెసివ్ స్టెప్ ఏది తీసుకోబడినప్పటికి కూడ కోర్టులు అడ్డు పడేట్టుగా తీర్పు చేసిన తరువాత, అలాగ బేంకు నేషనలైజ్ చేసినప్పుడు కాంపెన్ సేషన్ అత్యధికంగా ఇప్పించిన తరువాత, ప్రిన్సెస్ ప్రివీ పర్స్‌ని ఎబాలిష్ చేసినప్పుడు వాటికి కూడా కాంపెన్‌సేషన్ అధికంగా ఇప్పించిన తరువాత, ఈ కోర్టులు ఏ ఒక్క ప్రోగ్రెసివ్ స్టెప్ తీసుకోబడినప్పటికి, ఫండమెంటల్ రైట్స్ అనే పేరు తోటి ఇంత పేద దేశంలో కోటాను కోట్ల రూపాయలు ప్రజలయొక్క ధనాన్ని కోటీశ్వరులకు అంటకట్టేటటువంటి ఒక విధానం లేక ఇంటర్ ప్రిటేషన్ చేసే అవకాశం ఈ ఫండమెంటల్ రైట్స్‌ని ఆధారము చేసుకొని చెప్పే కోర్టులు తయారయిన తరువాత ఇక మనం డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ప్రకారం డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ప్రకారమే మనం ఏక్టు చేయాలి అనే సిట్యుయేషన్ ఎరైజు అయిన సందర్భంలో ఈ రాజ్యాంగ మార్పులు చేయవలసి వచ్చిందని మనవి చేస్తున్నాను. ఇది మనం ఇంపార్షియల్‌గా చూసినప్పుడు, ఈ రోజున నైన్త్ షెడ్యూల్ లాండు రిఫారమ్స్ ఏక్టు పెట్టిన తరువాత మన హైకోర్టు జడ్జిమెంటు మన లెజిస్లేషన్ యొక్క ఉద్దేశానికి భిన్నంగా తీర్పు చెప్పిన సంగతి మనందరకు తెలుసు. సొసైటీ అడ్వాన్స్ అవడం కోసం ప్రోగ్రెసివ్ స్టెప్ తీసుకుంటున్నప్పుడు ఫండమెంటల్ రైట్స్ పేరుతో, ప్రయివేటు ప్రాపర్టీ రైట్స్ పేరుతో కోర్టులు పూసల్లో 6.30 p.m

దానిలాగా అర్థమవుతున్న సంగతి [illegible] ఏమెండుమెంట్సును క్రిటిసైజు చేస్తున్న పెద్దలు [illegible] కాదు [illegible] అని నేను అభిప్రాయపడుతున్నాను. [illegible] దురభిప్రాయం లేదు. కోర్టులు కొన్ని సందర్భాలలో ఎగ్జిక్యూటివ్ పవర్సుని వినియోగించినపుడు అక్కడక్కడ [illegible] అయి న్యాయం చేసిన మాట వాస్తవమే. కాని సమాజ అభివృద్ధికోసం చేసే ప్రతి చర్య విషయంలో ఈ దేశంలో ఉన్నటువంటి ఎక్స్‌ప్లాయిటర్సుకి అనుకూలంగా, భూస్వాములకు అనుకూల్యంగా లాండులార్డ్సుకి అనుకూల్యంగా, [illegible] లకు అను[illegible] ప్రతి సందర్భంలోనూ కూడా కోర్టులు తీర్పు చెప్పినవా లేదా అనేదే ప్రశ్న. పైగా ఒక సందర్భంలో బేసిక్ ఫీచర్సు మార్పు చేయకూడదు అనే పేరుతో, సోషల్ ప్రోగ్రెస్‌కి అడ్డు వచ్చే తీర్పులు కూడా ఈ పార్లమెంటుకు అధికారం లేదు అనేది ఇండైరెక్టుగా చెప్పినవా లేదా? ఇటువంటి సందర్భంలో మనం ఈ రాజ్యాంగ ఎమెండుమెంట్సు చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ సందర్భంలో పార్లమెంటుకి ప్రత్యేక అధికారం ఉన్నదీ అంటే పార్లమెంటుకి ప్రజలకు పోటీ పెట్టే ఆర్గ్యుమెంటు జనార్ధనరెడ్డి గారు చెప్పారు. పీపుల్ ఆర్ సుప్రీమ్ అన్నారు. అవును. పీపుల్ ఆర్ సుప్రీమ్. ఆ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఈ రాజ్యాంగాన్ని మార్పు చేయడం దేశాన్ని ముందుకు తీసుకు పోవడానికి ప్రయత్నం అని అర్థము చేసుకోవాలి తప్పితే పార్లమెంటు పవర్‌కి పీపుల్ యొక్క పవర్‌కి వైరుధ్యం ఉన్నట్లుగా కోట్ చేయడం అనేది సరి అయిన అండర్‌స్టాండింగ్ కాదు. ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీని కూడా విమర్శించడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ మీదకి ప్రమాదం వస్తుంది అన్నారు. దేశంలో ఇటువంటి మార్పు చేయని యెడల మా మీదకే కాదు ప్రధాన ప్రమాదం ఏమిటంటే కనీస ప్రజాస్వామిక హక్కులు పోయి రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాలు పోయి వాటి స్థానంలో మిలిటరీ డిక్టేటర్‌షిప్ లాంటి ప్రభుత్వాలు వచ్చే సందర్భాలలో లేక ఫేసిస్టు ప్రభుత్వాలను తీసుకువచ్చే సందర్భంలోనే లేక ఈ ఏమర్జన్సీ గాని, ఈ ఏమెండుమెంట్సు గాని వచ్చినట్లు మాత్రం సోదరులు ఒక సారి గుర్తు చేసుకోవాలి. ఇపుడు క్రిటిసైజు చేసిన వారిని ఒక ప్రశ్న వేస్తాను. రాజ్యాంగ బద్ధంగా డిమోక్రటిక్ ప్రాసెస్‌లో ఎన్నుకోబడిన రాష్ట్రాలను బలవంతంగా రాజీనామా చేయాలి అని డిమాండు చేయడమే కాకుండా, ఎం.ఎల్.ఏ లను మంత్రులను కూడా చంపే స్థితి వచ్చినపుడు ఎందుకు ఖండించలేదు? ఇది డిమోక్రటిక్ ప్రోసెసా? అలాగనే ప్రజాస్వామ్యం పేరుతో పీపుల్స్‌విల్ అనే పేరుతో డిమోక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నిటినీ [illegible] నాశనం చేయడం కోసం—బీహారులో గాని, గుజరాత్‌లో గాని ఈ ప్రో[illegible] బయలు దేరి డెమోక్రసీ మూల సూత్రాన్ని నాశనం చేయడం కోసం ముందుకు వచ్చినపుడు రాజ్యాంగాన్ని మార్పు చేసేస్తున్నారు అని కాకి గోల చేసిన పెద్దలు అందరూ కూడా దానిని బలపరచలేదా అని ప్రశ్నిస్తున్నాను. అందుచేత ఏ గాలి

వస్తే ఆ గాలిలో ఈ దేశ అలవాటుకంటే పేదప్రజలను సాధ్యమైనంతమట్టుకు సత్వరంగా ఈపీడనుండి. దోపిడినుండి రక్షించడంకోసం వారి ఆర్థిక స్థోమతుని పెంచడంకోసం వారి వైజ్ఞానికస్థోమతను పెంచడంకోసం చేసే ప్రయత్నాలే ఈ రాజ్యాంగ మార్పులు అని అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. మనం ఏ ప్రోగ్రెసివ్ స్టెప్స్ తీసుకోవాలి అన్నా ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్ అడ్డము వస్తున్నాయి. అందుచేత రాజ్యాంగ సవరణలు చేయవలసి వచ్చిందని మనవి చేస్తున్నాను. ఈ నాడు కోటానుకోట్ల రూపాయలు బ్యాంక్స్ ఇవ్వడం జరిగింది. అది ఎవరి డబ్బు. అవె ప్రజల డబ్బు. పేద ప్రజలయొక్క డబ్బు. ఆ డబ్బుని కాంపెన్సెషన్ అనే పేరుతో కోటీశ్వరులకు కోట్లు కోట్లు ఖర్చు పెట్టే ఓకే ఫండమెంటల్ సూత్రం ఈ రాజ్యాంగంలో ఉన్నది. దానిని ఏమెండు చేయడంలో మీరు ఎవరి తరపున ఆర్గ్యు చేస్తున్నారు? బ్యాంకుల తరపున అర్గ్యు చేస్తున్నారా. ప్రిన్సెస్ తరపున ఆర్గ్యు చేస్తున్నారా. దేశం తరపున ఆర్గ్యు చేస్తున్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను. సోషలిస్టిక్ అనే పదం పెట్టడం ద్వారా సోషలిజం కాదు. వాస్తవమే. అయితే ఈ దేశ ప్రజానీకానికి ఈ దేశంలో సోషలిజం స్థాపించుకోవడం కోసం రాజ్యాంగ బద్ధమైన గ్యారంటీ ఈ నాడు మనకు వచ్చిందా లేదా?

పార్లమెంటు, అసెంబ్లీల కాల పరిమితి 6 సం.లు చేశారు. ఇట్లా చేసినపుడు ప్రజలమీద నమ్మకము వుందని చెబుతున్న మనలను ఏమ్నుకొంటారా అనేది గమనించాలి ఈ నాడు 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను అమలుచేస్తున్నారు. ఈ సందర్భంలో ఎన్నికలను మరొక సం.రం. వాయిదా వేయడం సరియైన పద్ధతి కాదు. ప్రజల మనస్సులలో వేవ్స్ వస్తూ వుంటాయి. గత ఎన్నికలలో ఇందిరాగాంధిగారు ఎవరిని నిలబెట్టినా గెలిచారు. ప్రజాభిప్రాయానికి భిన్నముగా చేస్తే ఆ అవకాశమును రియాక్షనరీ ఫోర్సెస్ వాడుకొంటారు. తరువాత యాంటీ నేషనల్ అనేది కూడా డిఫైన్ చేయాలి. 6-40 p.m.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, రాజ్యాంగ సవరణ బిల్లుపైన చాల మంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. కొంతమంది ప్రజాస్వామ్యానికి తామే గార్డియన్స్‌లా మాట్లాడారు. ఇద్దరు, ముగ్గురు దానిని పరిరక్షించడానికి వున్నట్లుగా మాట్లాడినారు. ప్రజాస్వామ్యము మీద విశ్వాసము వుందని మాట్లాడిన మంత్రుల కంటే మాకు కూడా ఎక్కువ విశ్వాసమే వుంది. ప్రధానమంత్రి గారికి ఎక్కువ విశ్వాసమే వుంది. దానిని పరిరక్షించడానికే ఈ రాజ్యాంగపు సవరణలు అవసరమైనవని మనవిచేస్తున్నాను. రాజ్యాంగ చట్టము నందు అనుభవము వున్న మిత్రులు దీనిపైన మాట్లాడినారు. ప్రజలకు మేము చేసిన వాగ్దానములను గత 28 సం.లుగా అమలుచేయక పోవడానికి గల అనుభవమును దృష్టిలో పెట్టుకొనడమువల్ల ఈ సవరణ అవసరమైనది. పార్లమెంటు సుప్రీమా లేక ఎవరు సుప్రీమ్ అనే వాదన వుంది. పార్లమెంటుకు సర్వాధికారము వుంది. ఎప్పుడు అవసరమయితే ఎప్పుడు రాజ్యాంగమును మార్చడానికి

అవకాశము వుంది కనుకనే ఇప్పుడు మార్పులు తీసుకురావడము జరిగింది. ఈ రాజ్యాంగము భగవద్గీత, బైబల్, ఖురాన్ లాంటిది కాదు. ప్రజావసరాలకు అనుగుణముగా మార్చుకోనవలసిన అవసరము వుంది. అవసరమైతే ఇంకా మార్చవలసిన అవసరం వుంటుంది. ఏమార్పు వచ్చినా దానిని వ్యతిరేకించేవారు వుంటారు. చరిత్రను వెనుకకు తిరగవేసి చూస్తే మనకు తెలుస్తుంది. రాజారామ మోహన్ రాయ్ సతీసహగమనమును ఆపడానికి ప్రయత్నము చేస్తే దానిని వ్యతిరేకించినవారు వున్నారు. వారిని తిట్టినవారు వున్నారు. అట్లాగే కందుకూరి వీరేశలింగం పంతులుగారు విధవా వివాహములను ప్రోత్సహిస్తే వారిని తిట్టినవారున్నారు. మహాత్మాగాంధి హరిజనుల దేవాలయ ప్రవేశమును ప్రోత్సహిస్తే వారిని తిట్టినవారున్నారు. అందువల్ల ఏమార్పు తీసుకువచ్చినా వ్యతిరేకించేవారు వుంటారు. ప్రజాస్వామ్యమంతా భగ్నమై పోయింది. డిక్టేటర్ షిప్ వైపుకు పోతున్నది అనుకొంటే ఎప్పుడో డిక్టేటర్ అయిపోయి వుండేవారు. మహాత్మా గాంధి డిక్టేటర్ అయి వుంటే వారిని ఎవరు కాదనేవారు? ఎవరు కాదనగలరు? కాంగ్రెసు నాయకులకు ప్రజాస్వామ్యము మీద విశ్వాసం వుండుటవల్లనే ప్రయోజన కటింగ్ కి అవకాశము యిచ్చి, 4,5 సార్లు ఎన్నికలను ఫేస్ చేసి ప్రజావిశ్వాసమును పొందడం జరిగింది. ఇవాళ ఎన్నికలు పెడితే మెజారిటి మాకు వచ్చే అవకాశము వుంది. ఎన్నికలను వాయిదా వేశాము అంటే ప్రతిపక్షాలవారికే లాభము కాని మాకు కాదని మనవిచేస్తున్నాను. 6 సం. కాల పరిమితిచేశామంటే కౌన్సిల్ సభ్యుని రాజ్యసభ సభ్యుని కాలపరిమితి 6 సం.లు లేదా? అట్లాగ మన సభ్యత్వముకూడ 6 సం.లు వుంటే ఏమిప్రమాదము వస్తుంది? ఇదివారికే లాగ మని చెబుతున్నాను. రంగదాసుగారు, శ్రీరాములుగారు, శ్రీకృష్ణగారు, వంకా సత్యనారాయణగారు ఒక పాయింట్ మీద ఏకమయినారు. యాంటీ నేషనల్ అంటే ఏమిటి అన్నారు? దేశానికి యిబ్బంది కల్గించి, ప్రభుత్వమును కూల గొట్టడానికి ప్రయత్నము చేసేవారు యాంటీ నేషనల్. వర్కర్స్ కి రావలసిన సౌకర్యాల విషయములో న్యాయముతో పోరాడితే ఏమి యిబ్బంది వుంటుంది? జాతీయ ప్రభుత్వాన్ని కూలదోయడానకి, రైల్వేలను స్తంభింపచేయడానికి ప్రయత్నముచేసిన జార్జిఫెర్నాండెస్ ని ఏమి అనాలో చెప్పండి. అటువంటి పని చేసిన వారు ఎవరైనాసరే ఆ కేటగిరిలోనికే వస్తారు. ఎమర్జెన్సీ రావడమువల్ల మన రాష్ట్రములో ఎంతమందికి ఇబ్బంది కల్గింది? జనార్ధనరెడ్డిగారు కావాలని జైలుకు పోయాడు? వారిని మేము అరెస్టు చేశామా? ఏమర్జెన్సీని తీసివేసినా మేము ఈ రాష్ట్రమును నడపగలుగుతాము. భయపడవలసిన పని మాకు లేదు. జడ్జీల ప్రవర్తనవల్లనే ప్రధానమంత్రి ఈ రకమైన నిర్ణయాలను తీసుకొనే అవసరము వచ్చింది. పార్లమెంట్ అధికారముమీదకు, ఎగ్జిక్యూటివ్ అధికారముమీదకు జుడీషియరీ ఎన్ క్రోచ్ చేయడమువల్లనే ఈసవరణల అవసరము వచ్చింది. ఒక ఫోలీస్ సబ్ ఇనస్పెక్టరును ట్రాన్సఫర్ చేస్తే కోర్టు స్టే యిస్తుంది: కో ఆపరేటివ్

సంస్థలఎన్నికల విషయములో స్టేట్ పంచాయతీ ఎన్నికల విషయములో స్టే. రామచంద్రారెడ్డి గారు కొన్ని ఉదాహరణలు యిచ్చారు కదా. షుగర్ ఫ్యాక్టరీ లైసెన్సులు కోర్టులు యిచ్చే పరిస్థితి వస్తుంది. అందువల్ల జుడీషియరీని కొన్ని లిమిట్స్‌లో పెట్టవలసిన అవసరము వచ్చింది. ఇప్పటికే చాల ఆలస్యము జరిగింది. ఆర్టికల్ 311 అమెండ్ అయితే గవర్నమెంట్ సర్వెంట్స్‌కి ప్రొటెక్షన్ పోతుందని శ్రీ శ్రీరాములు చెప్పారు ఏమీ ఫరవా లేదనే ధైర్యము వుండడమువల్లనే గవర్నమెంట్ సరువెంట్స్ సరిగా పని చేయడము లేదు. 30 సం. లు సర్వీస్ పూర్తి అయ్యేవరకు ప్రభుత్వము నన్ను ఏమీ చేయ లేదు అనే ధైర్యము వుండుటవల్లనే వారు సరిగా పని చేయుట లేదు. అందువల్ల వారిని అదుపులో పెట్టడానికి ఈ ప్రొటెక్షన్‌ని తీసివేయడం జరిగింది. అమెరికా లో ప్రభుత్వోద్యోగులు ఎంతకాలము బాగా పని చేస్తే అంతకాలము వారి సర్వీసు లు ప్రభుత్వము ఉపయోగించుకుంటుంది. కంట్రాక్ట్ బేసిస్ మీద కొనసాగుతారు మన దగ్గర ఎంత మొద్దు అయినాసరే 30 సం. ల సర్వీస్ అయ్యేవరకు ముట్టుకొన డానికి అవకాశము లేదు. అనుభవమువున్న చాల మందితో చర్చ చేసినతరువాత నే ఈపని చేశాము తప్ప తొందరపడి చేసినదికాదు. రంగదాసుగారు సంజయ గాంధిగారి గురించి చెప్పారు. రంగదాసుగారికి మాట్లాడడానికి ఎలాంటి హక్కు వున్నదో సంజయ్‌గాంధిగారికి అలాంటి హక్కు వుంది. ప్రధానమంత్రి కొడుకు అయినంత మాత్రాన ఎందుకు నోరు మూసుకొని ఊరుకోవాలి? రంగదాసుగారు ఒక మాట చెబుతారు. వారి పార్టీ మనిషి జనార్దనరెడ్డిగారు ఒక మాట చెబు తారు. అది వారి వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారనుకోండి. అట్లాగే వారు కూడమాట్లాడే హక్కు వుందని మనవిచేస్తున్నాను. ప్రధానమంత్రి 1971 ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు యిచ్చిన వాగ్దానములను అమలుచేయడానికి చేస్తున్న రాజ్యాంగ సవరణలు తప్ప మరొకటి ఏమీ కాదు. ఏవరూ భయపడవలసిన అవసరము లేదు. ఏమీ ప్రమాదము రాదు. అందరూ దీనిని ఏకగ్రీవముగా ఒప్పుకోవాలని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను.

Mr. Speaker.—The question is:

"That this House ratifies the Amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of Article 368 thereof, proposed to be made by the Constitution (Forty-fourth Amendment) Bill, 1976, as passed by the two Houses of Parliament and the short title of which has been changed into "The Constitution (Forty-Second Amendment) Act, 1976" 6-50 p. m.

The motion was adopted.

Mr. Speaker:—The House now stands adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a.m. on 17th November, 1976.)